ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
నిజామాబాద్
: fb.com/vaartha Digital

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

Published from Nizamabad, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
10-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 309 పేజీలు: 10+4 వెల: 6.50

## 5.75 లక్షల కోట్లు దాటిన పెట్టుబడులు

రెండో రోజునా రంగంలోకి భారీ ప్రాజెక్టులు

ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఫార్మా సెక్టార్లలో అధికం

**ఫ్యూచర్ సిటీలో 13 లక్షల ఉద్యోగాలు**

**రూ. 10 వేల కోట్లతో సల్మాన్ ఫిల్మ్‌స్టూడియో**

**రూ. 1700 కోట్ల అపోలో పెట్టుబడులు**

వివరాలు లోపలి పేజీల్లో..






విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరిస్తున్న సిఎం రేవంత్, డి.సిఎం భట్టి, చిరంజీవి తదితరులు

## 10 కీలక వ్యూహాలతో
# గేమ్ ఛేంజర్

**తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్కరించిన సిఎం రేవంత్**

**కోర్.. ప్యూర్.. రేర్.. జోన్లతో రోడ్ మ్యాప్.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల వృద్ధి లక్ష్యం**

**భావి తరాల కోసం రూపొందించిన దార్శనిక పత్రం.. యువత, మహిళలు, రైతులకు ప్రాధాన్యం**

**తెలంగాణ మీన్స్ బిజినెస్ పేరుతో విజన్ డాక్యుమెంట్ .. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో విడుదల**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్9:** రాబోయే రెండు దశాబ్దాల్లో రాష్ట్రాన్ని సమగ్రంగా, సమ్మి ళితంగా సుస్థిరంగా అభివృద్ధి చేసే దిశగా భవిష్యత్తు కు బాటలు వేసే దార్శనిక >>2

## సమ్మిట్‌లో గిన్నెస్
# డ్రోన్ షో

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్9:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్2025లో భారీ డ్రోన్ షో గిన్నిస్ రికార్డును సొంతం చేసుకుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మ కంగా నిర్వహించిన ఈ సదస్సు ముగింపు వేడు కలో ఏర్పాటు చేసిన డ్రోన్ షో చూపరు లందరినీ విశేషంగా ఆకట్టుకుంది. >>2




# ఇంటింటికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్



న్యూఢిల్లీలో ప్రధాని మోడీనిని సత్కరిస్తున్న ఎన్డీయే కూటమి ఎంపీలు

**ప్రజాసమస్యలపై చర్చలో ఎంపీలంతా పాల్గొనాలి**

**ఎన్డీయే కూటమి ఎంపీల సమావేశంలో ప్రధాని మోడీ**

**నిబంధనలు జనజీవితాలకు భారం కాకూడదన్న పిఎం**

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** దేశం ఇప్పుడు పూర్తి స్థాయి 'సంస్కరణ ఎక్స్‌ప్రెస్' దశలో ఉందని, ఇక్కడ సంస్కరణలు వేగంగా, స్పష్ట మైన ఉద్దేశ్యంతో జరుగుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పష్టం చేశారు. మంగళవారం పార్లమెంట్ సెంట్రల్ హాలులో నిర్వహించిన ఎన్‌డిఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, క్లోజ్డ్ రోడ్ సమావేశానికి ఎన్‌డిఏ ఎంపీలందరూ పాల్గొన్నారు. ఎంపిలనుద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడుతూ, ప్రభుత్వ సంస్కరణలు పూర్తిగా పౌర కేంద్రీకృతమైన వని, ఆర్థికంగాలేదా ఆదాయంపై దృష్టి సారించినవని >>2



## మార్చి 14 నుంచి
# టెన్త్ పరీక్షలు

**మధ్య మధ్య సెలవులతో 34 రోజులు కొనసాగింపు**

**హైదరాబాద్, ప్రభాతవార్త, డిసెంబరు 9:** తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 14 నుంచి >>2

## అన్ని కలెక్టరేట్లలో
# 'తెలంగాణ తల్లి' ఆవిష్కరణ

**విగ్రహాల కోసం జిల్లాలకు రూ. 5.80 కోట్లు మంజూరు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్9:** తెలంగాణలోని ప్రతిజిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని సిఎం రేవంత్ ఆవిష్కరించారు.సచివాలయంలో ఏర్పాటు చేసిన తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఈవిగ్రహాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ వేదికగా ఈ విగ్రహాలను రేవంత్ వర్చువల్‌గా ఆవిష్కరించారు. ఇందుకోసం ప్రభుత్వం మొత్తం రూ.5.80 కోట్లు మంజూరు చేసింది. సిఎం రేవంత్ సూచనల మేరకు తెలంగాణ తల్లి విగ్రహాన్ని సంప్రదాయ పల్లెటూరి మహిళా రైతు రూపంలో తీర్చిదిద్దారు. పసుపుపచ్చ అంచుతో కూడిన ఆకుపచ్చచీర, నుదుటన ఎర్రనిబొట్టు, కాళ్లకు కడియాలు, ముక్కు పుడక, మట్టి గాజులు, గుండు పూసల హారంతో అలంకరించారు. ఎడమ చేతిలో మొక్కజొన్న, గోధుమ, సజ్జ కంకులు పట్టుకుని చిరునవ్వుతో కనిపించేలా విగ్రహాన్ని రూపొందించారు. భూమి నుంచి మొత్తం 18 అడుగుల ఎత్తులో (12 అడుగుల విగ్రహం, 6 అడుగుల దిమ్మె) ఈ విగ్రహం ఉండనుంది. డిసెంబర్ 9వ తేదీని "తెలంగాణ తల్లి దినోత్సవం"గా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే 9వ తేదీన విగ్రహాలను ఆవిష్కరించారు.







నమ్మకం
- ధృవీకరించబడిన కారు చరిత్ర
- 3 ఉచిత సేవలు** పొందండి @ 5000++ మారుతి సుజుకీ సర్వీస్ స్టేషన్స్

నాణ్యత
- 376 నాణ్యతాపరమైన తనిఖీ పాయింట్స్
- 1 సంవత్సరం వరకు వారంటీ**

True Value యాప్‌ను ఇక్కడ డౌన్‌లోడ్ చేసుకోండి
TRUE VALUE CERTIFIED

విచారణ కోసం కాల్ చేయండి 1800 102 1800 | సందర్శించండి www.marutisuzukitruevalue.com

**Karimnagar: Adarsha Autoworld**: 7337442380 | **Varun Motors**: 9640248417 | **Adarsha Automotives**: 7799784428 **Warangal: Adarsha Automotives, Hanamkonda** : 8886236633 | **Win Motors**: 8688827044 | **Adarsha Auto World**: 9133382182 | **Nalgonda: Pavan Motor**: 8790902165 | **Nizamabad: Varun Motor**: 9052901777 | **Mahabubnagar: Sri Jayarama Motors**: 9642826963.

*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరణాత్మక నిబంధనల కోసం దయచేసి సమీపంలోని డీలర్‌షిప్‌ను సందర్శించండి. **ధృవీకరించబడిన కారు చరిత్ర & వారంటీ True Value ధృవీకరించబడిన కార్లపై వర్తిస్తుంది. ఉచిత సర్వీస్ లేబర్ ఛార్జీలపై మాత్రమే వర్తిస్తుంది. ఉపయోగించిన చిత్రాలు దృష్టాంత ప్రయోజనాల కోసం మాత్రమే.



న్యూఢిల్లీలోని సుందర్ నర్సరీలో మంగళవారం జరిగిన సరస్ ఫుడ్ ఫెస్టివల్‌లో కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, పెమ్మసాని

# మార్చి 14 నుంచి టెన్త్ పరీక్షలు

>> ప్రారంభం కానున్నాయి. సుమారు 34 రోజులపాటు సాగుతూ ఏప్రిల్ 16తో పరీక్షలు ముగియనున్నాయి. పరీక్ష, పరీక్షకు 3 నుంచి 5 రోజులపాటు సెలవులు రానున్నాయి. ఇన్నీ ఎక్కువ సెలవులతో ఎస్ఎస్‌సి పరీక్షలు పరీక్షలు జరగడం ఇదే మొదటిసారి. తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్ మంగళవారం విడుదలైంది. వచ్చే ఏడాది మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 తేదీ వరకు పరీక్షలను నిర్వహించనున్నట్టు ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ పివి శ్రీహరి ప్రకటనలో తెలిపారు. పరీక్షలు ఉదయం 9:30 గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 12:30 గంటల వరకు కొనసాగుతాయి. సైన్స్ పరీక్షను ఫిజిక్స్, బయాలజీగా వేర్వేరుగా నిర్వహిస్తారు. బయాలజీ పరీక్ష ముగిసిన తరువాత 5 రోజులు సెలవుల అనంతరం సోషల్ స్టడీస్ పరీక్ష జరగనుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఈ) విధానంలో ఈసారి పరీక్షల మధ్య ఎక్కువ వ్యవధి ఇచ్చారు. సాధారణంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ముగిసిన రోజు నుంచి ఎస్ఎస్‌సి పరీక్షలను ప్రారంభిస్తారు. ఇప్పటి వరకు ఇదే విధంగా ఇంటర్, టెన్త్ పరీక్షల షెడ్యూల్ జారీ అవుతూ వస్తున్నాయి. అయితే ఈ ఏడాది మాత్రం ఇంటర్ పరీక్షలు ముగియకముందే టెన్త్ పరీక్షలను ప్రారంభించనున్నారు. తెలంగాణలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు కొనసాగనున్నాయి. సాధారణంగా మార్చి 18న ఇంటర్ పరీక్షలు ముగియనుండగా.. అదే రోజు నుంచి టెన్త్ పరీక్షలను ప్రారంభించే వారు. కానీ ఈ ఏడాది ఇంటర్ పరీక్షలు ముగియకముందే టెన్త్ పరీక్షలను ప్రారంభించారు. 10వ తరగతికి సంబంధించిన 7 పరీక్షలు ఒకేషనల్ పరీక్షలు రెండు కలిపి మొత్తం 9 పరీక్షలు 34 రోజులపాటు జరగనున్నాయి. రాష్ట్రంలో సుమారు 5 లక్షల మంది విద్యార్థులు ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరయ్యే అవకాశం ఉంది.

**పదో తరగతి పరీక్షల షెడ్యూల్**

- మార్చి 14(శనివారం) మొదటి భాషా పరీక్ష,
- మార్చి 18(బుధవారం) సెకండ్ లాంగ్వేజ్ పరీక్షమార్చి 23(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్
- మార్చి 28(శనివారం) మ్యాథమాటిక్స్
- ఏప్రిల్ 2(గురువారం) సైన్సు పార్ట్–1 ఫిజిక్స్ (ఉదయం9.30 గంటల నుంచి 11 గంటల వరకు)
- ఏప్రిల్ 7(మంగళవారం) సైన్స్ పార్ట్–2 బయలాజికల్ సైన్స్ (ఉదయం9.30 గంటల నుంచి 11 గంటల వరకు)
- ఏప్రిల్ 13(సోమవారం) సోషల్ స్టడీస్ఏప్రిల్ 15(బుధవారం) ఒకేషనల్ కోర్సు థియరీ పరీక్ష, ఓఎస్ఎస్‌సి పేపర్–1 ఏప్రిల్ 16(గురువారం) ఓఎస్ఎస్‌సి పేపర్–2

# సంస్కరణల ఎక్స్‌ప్రెస్

>> పేర్కొన్నారు. సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలపై చర్చలో ఎంపీలు చురుకుగా పాలుపంచుకోవాలని, తద్వారా సంస్కరణ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఇంటికి చేరుకోగలదన్నారు. అలాగే 30–40 పేజీల దరఖాస్తులు, అనవసరమైన కాగితపు పనిని పూర్తిగా తొలగించాలని తాను కోరుకుంటున్నానని, పౌరుల తలుపుల వద్ద సేవలను అందించాలని, అలాగే పదేపదే డేటా సమర్పణలను తొలగించాలని ప్రధాని మోడీ సూచించారు. చట్టాలు, నియమ నిబంధనలు అనేవి జన జీవితాలను సులభతరం చేసేలా ఉండేలా తప్ప, వారిపైభారంగా మారకూడదని మంత్రులకు ప్రధాని హితవు పలికారు.

**ఇండిగో సంక్షోభంపైనా....**

కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా చూడాలని ఎంపీలు, మంత్రులకు ప్రధాని సూచించారు. మంచి నియమ నిబంధనలు అనేవి వ్యవస్థలను మెరుగుపర్చేలా ఉండాలే తప్ప, ప్రజలను వేధించేలా ఉండకూడదని ఎన్‌డీఏ కూటమి ఎంపిల సమావేశంలో ప్రధానమంత్రి మోడీ ఈమేరకు సందేశాన్ని ఇచ్చారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అనవసరంగా సాధారణ పౌరులకు ఇబ్బందిని, అసౌకర్యాన్ని కలిగించే చట్టాలు కానీ, నియమ నిబంధనలు కానీ లేకుండా చూడాలని కేంద్ర మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. ప్రభుత్వ రూల్స్ వల్ల ప్రజలకు సౌకర్యం కలగాలని ప్రధాని మోడీ పేర్కొన్నట్లు కిరణ్ రిజిజు తెలిపారు.

**ప్రధాని మోడీకి ఘనసన్మానం**

ఇటీవల బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఏ భారీ విజయం సాధించిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఎన్‌డిఏ ఎంపీల సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, ఎన్‌డిఏ మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణ వైపు చూసేలా నా వంతు కృషి చేస్తా: సమ్మిట్‌లో చిరంజీవి



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబర్9:** వినోద రంగం విషయంలో ప్రపంచ దేశాలు తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా తన వంతు కృషి చేస్తానని ప్రముఖ సినీ నటుడు చిరంజీవి అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్2025 ముగింపు వేడుకలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సినీ రంగం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నగరాన్ని గ్లోబల్ ఫిల్మ్ హబ్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు సంవత్సరాల క్రితమే చెప్పారని, ప్రస్తుతం ఈ సదస్సును చూసిన తర్వాత ఆయన అనుకున్నది సాధిస్తారనే నమ్మకం కలిగిందని చిరంజీవి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని చిత్ర పరిశ్రమలు హైదరాబాద్‌కు వచ్చేలా కృషి చేస్తామని ఆయన తనతో గతంలోనే చెప్పారని గుర్తుచేశారు. చెప్పిన కొద్ది రోజులకే ఎంతోమంది ప్రముఖులను హైదరాబాద్‌కు తీసుకువచ్చారని ఆయన ముఖ్యమంత్రిని ప్రశంసించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు తనను ఆహ్వానించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి... ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబులను తన వద్దకు పంపించారని ఆయన వెల్లడించారు. అయితే, వారు తనను ఆహ్వానించడానికి అన్నపూర్ణ స్టూడియోకి వచ్చిన సమయంలో తాను ఒక అమ్మాయితో డ్యాన్స్ చేస్తున్నానని, ఆ సమయంలో తనకు కొంచెం ఇబ్బందిగా అనిపించిందని ఆయన అన్నారు.

# రాష్ట్రంలో రూ.10 వేల కోట్లతో సల్మాన్ ఫిల్మ్ స్టూడియో

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రూ.10,000 కోట్లతో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ మరియు ఫిల్మ్ స్టూడియోను అభివృద్ధి చేయనున్నట్లు బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ కు చెందిన సల్మాన్ ఖాన్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రకటించింది. మంగళవారం విడుదల చేసిన అధికారిక పత్రికా ప్రకటన ప్రకారం, ఈ టౌన్‌షిప్‌లో ఛాంపియన్‌షిప్ గోల్ఫ్ కోర్సు, హైఎండ్ విశ్రాంతి సౌకర్యాలు, రేస్ కోర్సు, క్యూరేటెడ్ నేచర్ ట్రైల్స్ మరియు ప్రీమియం రెసిడెన్షియల్ స్థలాలు ఉంటాయి. పెద్ద ఫార్మాట్ ప్రొడక్షన్‌లు, వీగిగి కంటెంట్, పోస్ట్ ప్రొడక్షన్ సౌకర్యాలు మరియు టాలెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లకు మద్దతు ఇవ్వడానికి రూపొందించబడిన అత్యాధునిక ఫిల్మ్ స్టూడియో కాంప్లెక్స్ కూడా ఉంటుంది.

# అఖండ–2 12న రిలీజ్

**హైదరాబాద్, డిసెంబరు 9:** నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ–2 చిత్రం విడుదలకు మార్గం సులువయింది. కొత్త విడుదలతేదీని కూడా నిర్మాణసంస్థ 14



రీల్స్ ప్లస్‌ప్రకటించింది. ఈనెల 12వ తేదీ ఈ సినిమా విడుదలవుతుందని తెలిపింది. బాలకృష్ణ ప్రధానపాత్రలో బోయపాటిశ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఐదున విడుదలకావాల్సి ఉండగా చివరినిమిషంలో వాయిదా పడింది. మద్రాస్ హైకోర్టు స్టేవిధించడంతో నిర్మాతల సంఘం రంగప్రవేశం చేసి ఫైనాన్షియర్స్, నిర్మాతలమధ్య ఉన్న వివాదాన్ని పరిష్కరించడంతో హైకోర్టు స్టేను సడలించి సినిమా విడుదలకు అనుమతించింది. దీనితో 12వ తేదీ సినిమాను విడుదల చేస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రం నిర్మించారు. బాలయ చిన్నకుమార్తె తేజస్విని సహనిర్మాతగా వ్యవహరించారు.

## వారం – వర్జ్యం

10-12-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
షష్ఠి మ.1.52
మఖ, రా.2.47, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : ఉ.11.10-12.51
దు.ఉ.11.39-12.24
రాహుకాలం – మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** పండితులు, ప్రముఖులను కలుస్తారు. ఆర్థిక లావాదేవీలు అంతంత మాత్రంగా వుంటాయి. పాతమిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు.

**వృషభం:** చేపట్టి పనులు కొన్ని పూర్తి కాగలవు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. విజయ బాటలో పయనిస్తున్నట్టుగా పరిస్థితులు కనిపిస్తాయి.

**మిథునం:** సహోద్యోగులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. క్రయ విక్రయాలలో కొంత మెలకువ అవసరం. వస్త్ర లాభం.

**కర్కాటకం :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**సింహం:** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. మీ శక్తి సామర్థ్యాలు వెలుగులోనికి రాగలవు. స్థిరాస్తి విలువ పెరుగుతుంది

**కన్య:** కుటుంబ సమస్యలు పరిష్కారం కాగలవు. వృత్తి, ఉద్యోగాలలో సానుకూలమైన మార్పులు ఉంటాయి. గృహ నిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**తుల:** షేర్లు, భూములు క్రయ విక్రయాలలో ఆశించిన లాభాలు అందుతాయి. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ధనలాభం కలదు.

**వృశ్చికం:** రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి అనుకూలంగా వుంటుంది. స్థలాలు కొనుగోలు చేస్తారు. వాహనయోగం.

**ధనుస్సు:** సమాధానం లేని, పరిష్కారం కాని విషయాలలో నిబ్బరతతో వ్యవహరించి ప్రతిష్ఠను కాపాడుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** ముక్కుసూటితనం కన్నా లౌక్యంగా వ్యవహరించడం వలన గొప్ప కార్యక్రమాలను సులువుగా సాధిస్తారు. స్థిరాస్తి విలువ పెరుగుతుంది.

**కుంభం:** చాలామందికి మీ నుండి మౌనమే సమాధాన మౌతుంది. సోదరుల నుండి ధనలాభం. బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు.

**మీనం :** మంచితనంతో సమయస్ఫూర్తితో అభివృద్ధికి అవసరమైన వనరులు సమకూర్చుకుంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# 10 కీలక వ్యూహాలతో గేమ్ ఛేంజర్

>> పత్రం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్. రాబోయే రోజుల్లో ప్రపంచంతో పోటీ పడేలా తెలంగాణను ఆవిష్కరించే బృహత్తరమైన ప్రయత్నంలో భాగమే తెలంగాణ రైజింగ్2047 డాక్యుమెంట్ ఇది. రాష్ట్ర భవిష్యత్తును నిర్దేశించే రోడ్ మ్యాప్. తెలంగాణ రాష్ట్ర ఉజ్వల భవిత కోసం. . ప్రజల భవిష్యత్తు కోసం. . భావితరాల కోసం. ముందు చూపుతో తెలంగాణ రైజింగ్ 2047 డాక్యుమెంట్ రూపుదిద్దుకుంది. మంగళవారం సాయంత్రం గ్లోబల్ సమ్మిట్‌లో 83 పేజీల 'తెలంగాణ రైజింగ్ 2047' దార్శనిక పత్రం(డాక్యుమెంట్) ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌లో విజన్ డాక్యుమెంట్ రూపొందించారు. 2047నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం, తెలంగాణ మీన్స్ బిజినెస్ పేరుతో విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశారు. డాక్యుమెంట్‌లో యువత, మహిళలు, రైతులకు ప్రాధాన్యం ఇచ్చారు. 10 కీలక వ్యూహాలతో విజన్ డాక్యుమెంట్ రూపకల్పన చేశారు. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా తెలంగాణను విభజించారు డాక్యుమెంట్‌లో ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యం ఇచ్చారు. పెట్టుబడుల ఆకర్షణ, పాలనలో పారదర్శకత, గేమ్ ఛేంజర్ ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యం, ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవం, డ్రైపోర్ట్, గ్రీన్‌ఫీల్డ్ హైవే, ట్రిపుల్ ఆర్, రింగు రైలు, బుల్లెట్ రైలు, ప్రపంచ పెట్టుబడుల ఆకర్షణ, ప్రత్యేక నిధి ఏర్పాటు, వాతావరణ మార్పుల వల్ల నష్టాలను తగ్గించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వం ఈ డాక్యుమెంట్ తయారు చేసింది. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల అభిప్రాయాలు. . ఆకాంక్షలకు ఇందులో చోటు కల్పించింది. అన్ని శాఖల మంత్రులు, అన్ని విభాగాల అధికారులు, మేధావులు, అన్ని రంగాల నిపుణులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సలహాలకు ప్రాధాన్యమిచ్చింది. ఈ డాక్యుమెంట్ తయారీలో నీతి అయోగ్ కీలక భూమిక నిర్వహించింది. ఐఎస్‌బి (ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్) ప్రొఫెసర్లు డాక్యుమెంట్ తయారీలో పాలుపంచుకున్నారు. వరుస సంప్రదింపులు, రోజుల తరబడి చర్చలు, ప్రపంచవ్యాప్తంగా పేరొందిన ప్రముఖుల సలహాలు, సూచనలు, వివిధ దేశాలు అనుసరిస్తున్న ఆదర్శవంతమైన విధానాలన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేసింది. వీటన్నింటినీ విశ్లేషించుకొని. . వడపోసి. . తెలంగాణ భవిష్యత్తు ఎలా ఉండాలో ఈ దార్శనిక పత్రంలో పొందుపరిచింది. ఇందులో ఉన్న ప్రతి అధ్యాయం తెలంగాణ పురోగాభివృద్ధికి దోహదపడుతుంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా వృద్ధి చేయడం తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ విజన్ ప్రధాన లక్ష్యం. దీంతో తెలంగాణ అభివృద్ధి లో ప్రపంచ దేశాలకు ధీటుగా నిలబడి దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తుంది. రాష్ట్రం నలుమూలల అన్ని జిల్లాల నుంచి దాదాపు 4 లక్షల మంది ఆకాంక్షలు. . అభిప్రాయాలతో ఈ డాక్యుమెంట్ రూపొందించారు. 65 శాతం యువత ఈ ఉజ్వల తెలంగాణ భవిష్యత్ రూపకల్పనలో పాలుపంచుకున్నారు. ఈ ఆర్థిక వృద్ధికి మూడు మూల స్తంభాలు: ఆర్థిక వృద్ధి, సమ్మిళిత అభివృద్ధి, సుస్థిర అభివృద్ధి. . . అదునాతన సాంకేతికత, కొత్త ఆవిష్కరణలు, సమర్థవంతమైన ఆర్థిక వనరులతో పాటు సుపరిపాలన ఈ ఆర్థిక వృద్ధికి ఉత్ప్రేరకంగా పని చేస్తాయి. రాష్ట్రం లో అన్ని ప్రాంతాల అభివృద్ధికి క్యూర్, (సియుఆర్ఈ), ప్యూర్(పియుఆర్ఈ)రేర్(ఆర్ఏఆర్ఈ) అనే మూడుజోన్ల అభివృద్ధి నమూనాను ఈ డాక్యుమెంట్ కీలకంగా ప్రస్తావించింది. హైదరాబాద్ సిటీ తో పాటు పరిసర ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య సమతుల్య, పరస్పర ఆధారిత వృద్ధిని సాధించే సంకల్పం. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించాలనే మైలు రాయి ని నిర్దేశించింది. 2047 నాటికి జాతీయ జిడిపిలో తెలంగాణ వాటా పదో వంతు కు చేరాలని లక్ష్యం గా ఎంచుకుంది. పెట్టుబడులకు గమ్యస్థానంగా, ఆవిష్కరణలకు కేంద్రంగా తెలంగాణను ప్రపంచ స్థాయి మౌలిక వసతులున్న అత్యాధునిక రాష్ట్రంగా తీర్చిదిద్దటం. అన్ని వర్గాలకు సమాన గౌరవం, సమాన అవకాశాలు కల్పించే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలబెట్టడం లక్ష్య సాధనకు మూడు సూత్రాలు: 1. ఆర్థిక వృద్ధి (ఎకనామిక్ గ్రోత్): ఆవిష్కరణలు మరియు ఉత్పాదకత ఆధారిత వృద్ధి ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించడం. 2. సమ్మిళిత అభివృద్ధి (ఇన్‌క్లూసివ్ డెవలప్‌మెంట్): యువత, మహిళలు, రైతులు మరియు అణగారిన వర్గాలతో సహా సమాజంలోని అన్ని వర్గాలకు వృద్ధి ఫలాలు అందేలా చూడటం. 3. సుస్థిర అభివృద్ధి (సస్టైయినబుల్ డెవలప్‌మెంట్): అన్ని రంగాలలో సుస్థిరతను పొందుపరచడం, 2047 నాటికి నెట్‌జీరో ఉద్గారాల లక్ష్యాన్ని సాధించడం. మూడు ఉత్ప్రేరకాలు: 1. సాంకేతికత అండ్ ఆవిష్కరణ(టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్): పాలన, పరిశ్రమలు, సేవలలో ఆదునిక సంకేతికత పరిజ్ఞానాన్ని ఉపయోగించడం. 2. సమర్థవంతమైన ఆర్థిక వనరులు(ఎఫిసెయింట్ ఫైనాన్సింగ్): పెట్టుబడులను ఆకర్షించడానికి, ప్రాజెక్టులకు నిధులు సమకూర్చడానికి వినూత్న ఆర్థిక నమూనాలను రూపొందించడం.

**మూడంచెల వ్యూహం**

(క్యూర్, ప్యూర్, రేర్):తెలంగాణ భౌగోళిక ప్రాంతాన్ని మూడు విభిన్న, రంగాల వారీగా. . మూడు జోన్‌లుగా విభజన. అభివృద్ధి ప్రామాణికంగా రాష్ట్రాన్ని మూడు జోన్లు గా విభజించిన ఏకైక రాష్ట్రంగా తెలంగాణ అవతరించింది. ఈ విధానం సమతుల్య ప్రాంతీయ అభివృద్ధికి పునాదులు వేస్తుంది. క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ):160 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) లోపల ఉన్న హైదరాబాద్ సిటీ ప్రాంతం. సేవల విస్తరణకు ప్రాధాన్యం. నెట్‌జీరో సిటీగా అభివృద్ధి చెందుతుంది. ఇది ప్రపంచ స్థాయి నాలెడ్జ్ మరియు ఆవిష్కరణల కేంద్రంగా ఉంటుంది. ప్యూర్ (పెరిఅర్బన్ రీజియన్ ఎకానమీ): ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్), 360 కిలోమీటర్ల ప్రాంతీయ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) మధ్య ఉన్న జోన్. తయారీ రంగానికి కేంద్రంగా ఉంటుంది. ఇక్కడ పారిశ్రామిక క్లస్టర్లు, లాజిస్టిక్స్ హబ్‌లు ఏర్పాటు. రేర్(రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ): ప్రాంతీయ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) దాటి, రాష్ట్ర సరిహద్దుల వరకు విస్తరించి ఉన్న ప్రాంతం. వ్యవసాయం, హరిత ఆర్థిక వ్యవస్థ. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి ప్రభుత్వం పెట్టనుంది.

**పది కీలక వ్యూహాలు**

ఈ దార్శనికతను సాధించడానికి 10 కీలక వ్యూహాలను డాక్యుమెంట్ ప్రస్తావించింది. 1. 3జోన్ల రాష్ట్రం: సమతుల్య అభివృద్ధికి క్యూర్–ప్యూర్–రేర్ నమూనా. 2. విచక్షణ నుండి విధానానికి: పెట్టుబడుల ఆకర్షణ, పాలనలో పారదర్శకత. విధానపరమైన నిర్ణయాలను ప్రోత్సహించడం. 3. గేమ్‌ఛేంజర్ ప్రాజెక్టులు: భారత్ ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం, డ్రై పోర్ట్, బందర్ పోర్ట్ వరకు గ్రీన్ ఫీల్డ్ హైవే, రీజినల్ రింగ్ రోడ్. రింగ్ రైలు, బుల్లెట్ రైలు కారిడార్ల వంటి ప్రాజెక్టులు. 4. సమర్థ పాలన: డిజిటల్ గవర్నమెంట్, గిఫైబర్, స్పీడ్ వంటి కార్యక్రమాలతో పాలనా సామర్థ్యాన్ని పెంచడం. 5. నాలెడ్జ్ హబ్: ప్రపంచ స్థాయి విద్య, పరిశోధన సంస్థలను ఆకర్షించడం . 6. సుస్థిర సంక్షేమం: మహిళలు, రైతులు, యువతపై ప్రత్యేక దృష్టి. ఆరోగ్యం, విద్య, జీవనోపాధి అందరికీ సమాన అవకాశాలు. 7. అభివృద్ధి నిధులు: మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించి ప్రత్యేక నిధి ఏర్పాటు చేయడం. 8. పర్యావరణం, సుస్థిరత: వాతావరణ మార్పులతో వాటిల్లే నష్టాలను తగ్గించడం. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం. 9. సంస్కృతి: రాష్ట్ర గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, కళలు, పర్యాటకాన్ని పరిరక్షి ంచడం. . ప్రోత్సహించడం. 10. ప్రజల యొక్క, ప్రజల కోసం, ప్రజల చేత: పాలనలో పౌరుల భాగస్వామ్యాన్ని నిర్ధారించడం. వారి ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాలు రూపొందించడం వంటి పది కీలక వ్యూహాలను తెలంగాణ రైజింగ్ విజన్ 2047 డాక్యుమెంట్‌లో ప్రభుత్వం పొందుపరిచింది.



హర్యానాలోని గురుగ్రామ్‌లో వైద్యులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఆసుపత్రి వద్ద క్యూలో ఉన్న పేషెంట్లు

# ఇండిగో విమానసర్వీసులు 10% కుదింపు

## డిజిసిఎ కూడా తక్షణమే ఐదు శాతం తగ్గించాలని హుకుం

## సాధారణ స్థాయికి శరవేగంగా తెస్తున్నాం: సిఇఒ పీటర్ ఎల్బర్స్

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** దేశీయ విమానసర్వీసులసంస్థ ఇండిగోలో నెలకొన్న సంక్షోభం దృష్ట్యా సంస్థ తమ విమాన షెడ్యూళ్లను పదిశాతం తగ్గించుకోవాలని, దీనివల్ల కార్యకలాపాలు కొంతమేర స్థిరీకరణకు చేరతాయని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ఆదేశాలు జారీచేసారు. మొత్తంగా ఇండిగో రూట్లను కొంతమేర కట్టడిచేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఇందుకోసమే ముందు పదిశాతం సర్వీసులు తగ్గించుకోవాలని ఆదేశించినట్లు వెల్లడించారు. ఈ ఆదేశాలు అమలుచేస్తూనే దేశంలో తన గమ్యస్థానాలన్నింటికీ ఇండిగో సేవలు కొనసాగించాల్సి ఉంటుందని అన్నారు. ఏవియేషన్ నియంత్రణ సంస్థ డిజిసిఎ తన విమాన షెడ్యూళ్లను ఐదుశాతం తగ్గించుకోవాలని ఆదేశించిన వెనువెంటనే కేంద్రమంత్రి పదిశాతం తగ్గించాలని ఆదేశాలు జారీచేసారు. పౌరవిమానయాన మంత్రిత్వశాఖతో ఎయిర్‌లైన్స్ సిఇఒ పీటర్ ఎల్బర్స్ మరోసారి హాజరయి పరిస్థితిని వివరించారు. మొత్తం నూరుశాతం రీఫండ్‌లు ఇచ్చామని, బ్యాగేజి కూడా కస్టమర్ల చిరునామాలకు చేరవేసినట్లు తెలిపారు. ఇదిలా ఉంటే మంగళవారం కూడా 500కిపైగా విమానసర్వీసులు ఇంకా రద్దులోనే కొనసాగుతున్నాయి. అయితే సాదారణ స్థితికి తెచ్చేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు ఇండిగోప్రకటించింది.

**సాధారణస్థాయికి వచ్చేస్తున్నాయి: ఇండిగో సిఇఒ**

సంక్షోభంపై ఇండిగో సంస్థ మంగళవారం ప్రకటన విడుదలచేస్తూ విమాన సేవలు సాధారణ స్థితికి చేరుకుంటున్నాయని ప్రకటించింది. విమానాలను సర్దుబాటు చేశామని, వెబ్‌సైట్‌లో పబ్లిష్ చేసిన షెడ్యూల్ ప్రకారం విమానాలన్నీ క్రమం తప్పకుండా నడుస్తాయని కంపెనీ తెలిపింది. విమానాశ్రయాల్లో చిక్కుకుపోయిన ప్రయాణికుల లగేజీని వారికి అప్పగించామని మిగతా లగేజీని డెలివరీ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించింది. మంగళవారం కంపెనీ 1800 విమానాలను నడుపుతుందని ఇండిగో తెలిపింది. బుధవారం నుంచి 1900 విమానాలను నడిపేందుకు ప్లాన్ చేసింది. ఆన్ టైమ్ పనితీరు సైతం సాధారణ స్థితికి చేరుకుందని ఇండిగో తెలిపింది. సిఇఒ పీటర్ ఎల్బర్స్ ఒక వీడియో విడుదలచేసారు.

ప్రయాణికులు తప్పనిసరిగా ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందుగా వెబ్‌సైట్‌లో విమానం లెటెస్ట్ అప్‌డేట్‌ను తనిఖీ చేయాలనిసూచించారు. ఇండిగో సీఈవో పీటర్ ఎల్బర్స్ ఆయన మాట్లాడుతూ సంక్షోభం తర్వాత విమానయాన సంస్థ మళ్లీ తన కాళ్లపై నిలబడిందని తెలిపారు. ప్రయాణీకులకు తీవ్ర అసౌకర్యం కలిగినందుకు క్షమాపణలు కోరుతున్నామన్నారు. విమానాల రద్దును నివారించలేకపోయామని తమ ఇండిగో బృందం కష్టపడి పని చేస్తున్నారని హామీ ఇస్తున్నామన్నారు. ప్రయాణికులను గమ్యస్థానాలకు సురక్షితంగా చేర్చడం తమ ప్రధాన ప్రాధాన్యత అన్నారు. ప్రతిరోజు పెద్ద ఎత్తున రీఫండ్‌లు జారీ చేస్తున్నట్లు తెలిపారు. కస్టమర్ల అవసరాలను తీర్చేందుకు కట్టుబడి ఉన్నామని సంక్షోభం ఉన్నప్పటికీ తమ సేవలను వినియోగించుకుంటున్నారని విమానాలను బుక్ చేసుకుంటున్నారని తెలిపారు. ఇది తమకు ప్రోత్సాహకరంగా ఉందని తాము తప్పుల నుంచి పాఠాలను నేర్చుకున్నామన్నారు. ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందో క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నామని, ప్రభుత్వానికి తాము పూర్తిగా సహకారం అందిస్తున్నానని తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో క్షమాపణలు స్వీకరించి తమకు మద్దతు ఇచ్చిన అందరికీ ఎల్బర్స్ ధన్యవాదాలు చెప్పారు.

# సమ్మిట్‌లో గిన్నెస్ డ్రోన్ షో

>> తెలంగాణ రైజింగ్2047 లక్ష్యాలను వివరిస్తూ ప్రత్యేక థీమ్‌లతో ఈ డ్రోన్ షోను రూపొందించారు. గిన్నిస్ బుక్ రికార్డును నమోదు చేసేలా మొత్తం 3 వేల డ్రోన్‌లతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. గతంలో అబుదాబిలో 2,131 డ్రోన్‌లతో నిర్వహించిన ప్రదర్శన గిన్నిస్ బుక్ రికార్డును సాధించింది. ఇప్పుడు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సులో ఆ రికార్డును అధిగమించేలా 3 వేల డ్రోన్లతో ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయడం విశేషం. ఈ కార్యక్రమానికి హాజరైన గిన్నిస్ వరల్డ్ రికార్డు ప్రతినిధులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రికార్డు సర్టిఫికెట్ ను అందజేశారు. ముగింపు వేడుకల సందర్భంగా బాణాసంచా వెలుగులతో గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణం శోభాయమానంగా వెలిగిపోయింది.

# ఇందిరమ్మ చీరెలో మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ప్రభాతవార్త, డిసెంబరు 9:** ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో మంగళవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ లోకల్ అట్రాక్షన్‌గా నిలిచారు. గ్లోబల్ సమ్మిట్‌లోకి మంత్రి సురేఖ ఇందిరమ్మ చీరలో అడుగు పెట్టడంతో అందరూ ఆత్మీయంగా పలకరించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి, జూపల్లి కృష్ణారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రివర్గ సహచరులుతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహం లాంఛ్ చేసిన కార్యక్రమంలో మంత్రి సురేఖ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను కలిసిన ప్రతి ఒక్కరూ... సురేఖక్క... ఇందిర్మమ్మ చీర బాగుంది అంటూ కితాబిచ్చారు. తరువాత మంత్రి సురేఖ దేవాదాయ, అటవీ, పర్యావరణ విభాగానికి సంబంధించిన ప్యానెల్ డిస్కషన్ లో పాల్గొన్నారు. సమ్మిట్ తర్వాత వివిధ స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ సమయంలో మంత్రి సురేఖతో సెల్ఫీలు తీసుకునేందుకు ఎక్కువ మంది మహిళలు ఆసక్తి చూపించారు. సురేఖమ్మ... ఇందిరమ్మ చీర అదుర్స్ అంటూ మెచ్చుకున్నారు.



# 85 వేల వీసాలు రద్దుచేసిన అమెరికా!

**వాషింగ్టన్, డిసెంబరు 9:** అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పాలన పగ్గాలుచేపట్టిన తర్వాత వీసాల మంజూరుపై ఆంక్షలు పెంచిన సంగతి తెలిసిందే. జనవరి నుంచి ఇప్పటివరకూ అమెరికా వలసల విభాగం సుమారు 85 వేలకుపైగా వీసాలను రద్దుచేసినట్లు తేలింది. గత ఏడాది రద్దుచేసిన వీసాల సంఖ్యకంటే ఈఏడాది రెట్టింపుస్థాయిలో ఉంది. విదేశాంగశాఖ అదికారి ఒకరు మీడియాతోమాట్లాడుతూ మత్తుకులోబడి డ్రైవింగ్, హింస, చోరీ వంటి వాటికారణాలతో ఎక్కువ వీసాలు రదు అయ్యాయి. అంతర్జాతీయ విద్యార్థులకు సంబంధించి కూడా ఎనిమిదివేలకుపైగా వీసాలు రద్దుచేసారు. విదేశాంగశాఖ గాజాపై జరుగుతున్న యుద్ధానికి వ్యతిరేకంగా నిర్వహించిన నిరసనల్లో పాల్గొన్నవారి వీసాలుకూడా ఎక్కువ రద్దయ్యాయి. వీరంతా ఉగ్రవాదానికి మద్దతిస్తున్నారన్న అభియోగాలపై వీరి వీసాలను రద్దుచేసి స్వదేశాలకు పంపించివేసింది,. రాజకీయ వ్యాఖ్యాత చార్లీకిర్క్ హత్యను కొందరు వేడుకగా నిర్వహించుకోవడంపైనా యుఎస్ సీరియస్ అయింది. దీనితో ఆ వేడుకలో పాల్గొన్న విదేశీయుల వీసాలను కూడా రద్దుచేసింది.


**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Rayapudi, Amaravati-522 237, Andhra Pradesh State.

**E PROCUREMENT SHORT TENDER NOTICE**

APCRDA invites tenders for the following works.

| S.No | NIT Number | Name of the Work |
|---|---|---|
| 1 | 33/MAU61-USI0HB (HEEW)/10/ 2025-HB/2ndCall Dt:09.12.2025 | "Providing Technical Services for carrying out the Operation & Maintenance of Electrical Sub Station (ESS), HT/LT Panels, Associated equipment, DG Sets, Water Treatment Plant (WTP) & Sewerage Treatment Plant (STP) for period of 24 months for AP High Court buildings at Nelapadu, Amaravati" – **Estimated Amount: Rs.62,20,000/-** |
| 2 | MAU61-ADMN0SD (VI)/39/2025-IFR1 Dt:09.12.2025 | "Providing approach road with Granular material (GSB) to CITD, L&T, HPCL, BPCL, GAIL Sites at Nidamarru Village in Amaravathi Capital City - **Estimate Cost Rs. 62.00 Lakhs** |

The bids can be downloaded on AP e-procurement portal from **11.12.2025 to 18.12.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bids **18.12.2025 up to 15.00 Hrs,** Technical bid opening **18.12.2025 @ 16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

Sd/- Commissioner, APCRDA, Amaravati

# వికసిత్ భారత్‌కు 'వందేమాతరం' మార్గదర్శనం

## బెంగాల్ ఎన్నికలతో అనుసంధానం సరికాదు..

### జాతీయ స్ఫూర్తిని పెంపొందించే అమరగీతం

### రాజ్యసభలో కేంద్రహోంమంత్రి అమిత్‌షా





**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** వందే మాతరం భారతీయుల దేశభక్తి భావనకు ప్రతీక అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. జాతీయ సంస్కృతి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే అమర సృజన అని వందేమాతరం గీతాన్ని అభివర్ణించారు. రాజ్యసభలో వందేమాతరంపై చర్చను ప్రారంభించిన కేంద్ర హోంమంత్రి అమిత్ సా 'బానిసత్వ కాలంలో అనేక దేవాలయాలు, విశ్వవిద్యాలయాలు, కళా కేంద్రాలు, మన వ్యవసాయ వ్యవస్థలు, మన విద్యా వ్యవస్థలు, అనేక గ్రంథాలయాలు ధ్వంసమయ్యాయి. కూల్చివేయబడ్డాయి. ఈ భౌతిక సంస్థలు నాశనమైనప్పటికీ మన సంస్కృతి, దాని స్ఫూర్తిని ఈ దేశ ప్రజల హృదయాల నుండి తొలగించలేకపోయాయి. ఆ స్ఫూర్తిని తిరిగి మేల్కొల్పడం, దానిని పునర్వ్యవస్థీకరించడం, బలోపేతం చేయడం అవసరం' అని అమిత్ షా అభిప్రాయపడ్డారు. వందేమాతరంపై ప్రత్యేక చర్చను బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలతో అనుసంధానం చేయడం తప్పని మండిపడ్డారు.

బంకిం చంద్ర చట్టోపాధ్యాయ బెం గాల్‌కు చెందినవారు అయినా, వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాలేదని చెప్పారు. మొత్తం దేశాన్ని, విదేశాల్లోని స్వాతంత్ర్య సమరయోధులను కూడా ప్రేరేపించిందని పేర్కొన్నారు. "ఈ రోజు కూడా సరిహద్దుల్లో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసే సైనికుల చివరి మాట వందే మాతరమే" అని అమిత్ షా అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవం పెంపొందేలా యువతకు, రాబోయే తరాలకు దీని చరిత్రను, భావజాలాన్ని అవగాహన చేయడం కీలకమని తెలిపారు. వందే మాతరం స్ఫూర్తి 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గదర్శకం అవుతుందని అన్నారు.

**ప్రతిపక్ష విమర్శలకు సమాధానం:** ఈ చర్చను బెంగాల్ ఎన్నికలతో అనుసంధానిస్తున్న ప్రతిపక్షాలపై స్పందిస్తూ, "ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు తమ ఆలోచనను మరోసారి పునరాలోచించాలి. దేశభక్తిని రాజకీయ కళ్లజోడుతో చూడకూడదు" అని షా తీవ్రంగా విమర్శించారు. వందే మాతరం గీతం స్ఫూర్తి గతంలో అందించిన శక్తి భవిష్యత్తులో కూడా భారత అభివృద్ధికి దారితీస్తుందని అన్నారు.

**షా వర్సెస్ ఖర్గే:** వందేమాతరంపై ప్రత్యేక చర్చలో వందే మాతరం గీతం ప్రాముఖ్యాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రత్యేకంగా వివరిస్తూ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ గీతం 150ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని జరిగిన చర్చపై కొన్ని పార్టీలు వ్యక్తం చేసిన అనుమానాలకు సమాధానాలిచ్చారు. అప్పట్లో వందేమాతరం పాడిన వారిని ఇందిరా గాంధీ జైలులో పెట్టారని అమిత్ షా ఆరోపించారు. దీనిపై ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే అభ్యంతరం వ్యక్తం చేశారు. '1921లో మహాత్మా గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగా, వేలాది మంది కాంగ్రెస్ స్వాతంత్ర్య సమర వీరులు వందే మాతరం నినాదాలు చేస్తూ జైళ్లకు వెళ్లారు. కానీ అప్పటి మీ సిద్ధాంత పూర్వీకులు ఎక్కడ ఉన్నారు? వారు బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు. మీ చరిత్ర అదే' అనిఖర్గే విమర్శించారు. ప్రధాని మోడీ తరచూ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని, అమిత్ షా కూడా అదే ధోరణిని అనుసరిస్తున్నారని ఆయన అన్నారు.

### సిఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్‌లో

# జామర్ కారుకు ప్రమాదం

**హైదరాబాద్, డిసెంబరు9, ప్రభాతవార్త:** సిఎంరేవంత్ రెడ్డి కాన్వాయ్‌లోని జామర్ కారుకు మంగళవారం ఉదయం త్రుటిలో ప్రమాదం తప్పింది. కందుకూరులోని ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యేందుకు రేవంత్ రెడ్డి మంగళవారం ఉదయం వెళుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. సిఎం రేవంత్ రెడ్డి కారు ముందుగా వెళ్లగా ఆయన వెనకాలే వస్తున్న జామర్ కారు ఓఆర్ఆర్ ఎగ్జిట్ 17 గేట్ వద్దకు చేరుకో గానే కుడివైపు వెనుక భాగంలో వున్న టైర్ ఒక్కసారిగా పగిలిపోయింది. ఆ సమయంలో కారు వేగంగా వెళుతున్నా డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి అదుపు చేయడంతో ప్రమాదం తప్పింది. కారులో వున్న పోలీసులకు ఎలాంటి గాయాలు కాలేదు. దీని తరువాత పగిలిపోయిన టైర్ స్థానంలో మరో టైర్‌ను మార్చిన పోలీసు సిబ్బంది అనంతరం కారును సిఎం కాన్వాయ్‌లో తిరిగి చేర్చారు. కాగా గతంలోనూ సిఎం కాన్వాయ్‌లోని కారు ఇటు వంటి ప్రమాదానికి గురయ్యింది.

## లోక్‌భవన్, సిఎంఓకు బాంబు బెదరింపులు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా బాంబు బెదిరింపులు ఆగడం లేదు. ఇప్పటి వరకు విమానాశ్రయాలకు, రైల్వే స్టేషన్లకు వచ్చి న బాంబు బెదిరిపులు తాజాగా తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నివాసం లోక్‌భవన్‌తో పాటు సిఎం రేవంత్ రెడ్డి కార్యాలయం సింఎఓకు రావడంతో కలకలం రేగింది. మంగళవారం ఉదయం మెయిల్స్ ద్వారా అగంతకులు సమాచారం పంపారు. దీనిపై పంజాగుట్ట పోలీసులకు సమాచారం అందగా వారు వెంటనే లోక్‌భవన్‌తోపాటు సిఎంఓ కార్యాలయానికి వెళ్లిమూడు గంటలకు పైగా తనిఖీ చేశాక ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేవని నిర్ధారించారు. అనంతరం లోక్‌భవన్‌తో పాటు సిఎంఓ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ నేపథ్యంలో పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి బాంబు బెదిరింపులకు పాల్పడ్డ వ్యక్తుల కోసం ఆరా తీస్తున్నారు.

## గచ్చిబౌలి ఇన్‌స్పెక్టర్‌పై బదలీ వేటు

### భూవివాదంలో కేసుల నమోదే కారణమని ప్రచారం



**హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 9 ప్రభాతవార్త:** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్ హబీబుల్లాఖాన్ మీద బదిలీ వేటు పడింది. పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఓ భూవివాదం కారణంగానే గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్ బదిలీ జరిగిందనే ప్రచారం నెలకొంది. గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న మహ్మద్ హబీబుల్లాఖాన్‌ను బదిలీ చేస్తూ సోమవారం సైబరాబాద్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. హబీబుల్లాఖాన్‌ను సైబరాబాద్ విఆర్‌కు బదలీ చేశారు. ఆయన స్థానంలో గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్‌గా ఆర్‌జిఐ ఎయిర్‌పోర్టు పోలీస్ స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేస్తున్న కె.బాలరాజును నియమించారు. ఈమేరకు సోమవారం సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి 9మంది ఇన్స్‌పెక్టర్లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్ పేరు ఉండడం సంచలనంగా మారింది. గచ్చిబౌలి ఇన్స్‌పెక్టర్‌గా హబీబుల్లాఖాన్ కేవలం ఒక సంవత్సర కాలంగా పనిచేస్తుండగా, ఆయన బదిలీ కావడం విశేషం.





వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ జగదీష్ చందర్

ఏసీబీ అధికారలకు పట్టుబడిన ఇన్‌చార్జి ఎఇ వెంకటేశ్వర్లు

## ఎసిబి వలలో వెల్దండ విద్యుత్ ఇంచార్జ్ ఎఇ

### లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

**వెల్దండ, డిసెంబరు 9 పభాతవార్త:** వెల్దండ మండల ఏఈ వెంకటేశ్వర్లు గత ఆరు నెలల నుండి విద్యుత్ ఇన్చార్జిగా ఏఈగా విధులు నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ బృందం ఆధ్వర్యంలో ఇన్చార్జి వెంకటేశ్వర్లు రూ.15వేల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తూ వెల్దండ మండల కేంద్ర పరిధిలోని చొక్కన్నపల్లి గ్రామ సమీపంలోనీ ఓ ఫాంహౌస్‌లో విద్యుత్ మీటర్ ఏర్పాటు కోసం విద్యుత్ ఏఈ రూ.20 వేలు డిమాండ్ చేయగా ఫిర్యాదుదారుడు రూ.15 వేలకు ఒప్పందం కుదుర్చుకొని ఫామ్ హౌజ్‌లో నగదు ఇస్తుండగా దాడులు నిర్వహించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని ఏఈ వెంకటేశ్వర్లను అదుపులోకి తీసుకొని వెల్దండ విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఫిర్యాదుదారుడు ఈనెల 5వ తేదీన ఏసీబీ అధికారులను సంప్రదించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పూర్తిస్థాయి ఆధారాలతో దాడులు నిర్వహించి కస్టడిలోకి తీసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ పేర్కొన్నారు.

### ఫోన్ ట్యాపింగ్ కేసుపై

## సుప్రీం కోర్టులో విచారణ వాయిదా

**హైదరాబాద్, డిసెంబరు9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయంగా ప్రకంపనలు రేపి, పోలీసు శాఖలో దుమారం రేపిన ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన కేసుపై సుప్రీం కోర్టులో మంగళవారంజరిగిన విచారణ బుధవారానికి వాయిదా పడింది. ఈ కేసులో మొదటి ముద్దాయిగా వున్న ఎస్ఐబి మా జీ బాస్ డాక్టర్ ప్రభాకర్ రావుకు వున్న మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును కోరడం తెలిసిందే. దీనిపై ఆరు నెల లకు పైగా విచారణ వాయిదా పడుతూ వస్తుండడం విదితమే. దీనిపై గత నెల 18వ తేదీన విచారణ జరగాల్సి వుండగా ప్రభాకర్ రావు తరపున వాదించిన న్యాయవాది హాజరు కాకపోవడంతో వాయిదాపడి మంగళవారం జరిగింది. మంగళవారం జరిగిన విచారణ బుధవారానికి వాయిదా పడింది. ఈ కేసులో ప్రభాకర్ రావు మధ్యంతర బెయిల్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతుండగా ప్రభాకర్ రావు మాత్రం అరెస్టు నుంచి తనకు వున్న రక్షణను కొనసాగించాలని కోరుతున్నారు. దీనిపై బుధవారం ఏదో ఒకటి తేలిపోనుంది.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కొనసాగించాల్సిందే..



### బిఎల్వోలకు బెదరింపులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: ఇసికి సుప్రీంకోర్టు ఆదేశాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** పశ్చిమ బెంగాల్‌తో సహా పలు రాష్ట్రాల్లో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం కొనసాగుతున్న క్రమంలో పాల్గొంటున్న బీఎల్వోలకు వస్తున్న బెదిరింపులపై సుప్రీంకోర్టు సీరియస్ అయ్యింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు సహకరించాలని సూచించింది. ఓ కేసు విచారణ సమయంలో ఎన్నికల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించకపోవడాన్ని తీవ్రంగా పరిగణించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. పరిస్థితి మరింత దిగజారితే పోలీసులను మోహరించడం తప్ప వేరే మార్గం ఉండదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. బూత్ లెవల్, ఇతర అధికారులను బెదిరించడం లాంటి సమస్యను పరిష్కరించేందుకు తమకు అన్ని రాజ్యాంగం పరంగా అన్ని అధికారాలు ఉన్నాయని ఎన్నికల సంఘం తెలిపింది. దీనికి సుప్రీంకోర్టు స్పందిస్తూ. ఈ అంశాన్ని సత్వరమే పరిష్కరించాలని, లేకపోతే ఈ పరిస్థితులు అరాచకానికి దారి తీయొచ్చు అని పేర్కొంది. బెంగాల్‌లో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ఈసీ ఐదుగురు సీనియర్ అధికారులను స్పెషల్ రోల్ అబ్జర్వర్లుగా నియమించింది. ఈ ప్రక్రియలో పారదర్శకతను పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా ఈసీ పేర్కొంది. రక్షణ మంత్రిత్వ శాఖలో జాయింట్ సెక్రటరీ కుమార్ రవి కాంత్ సింగ్‌ను ప్రెసిడెన్సీ డివిజన్‌కు ఎస్ఆర్‌వోగా నియమించింది. హోం మంత్రిత్వ శాఖకు చెందిన నీరజ్ కుమార్ బన్సోడ్‌ను మెదినీపూర్ డివిజన్‌కు, సమాచారప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన కృష్ణ కుమార్ నిరాలాకు బుర్ద్వాన్ డివిజన్ బాధ్యతలు అప్పగించింది. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ నవంబర్ 4న ప్రారంభం కాగా తుది ఓటర్ల జాబితాను ఫిబ్రవరి 14న ప్రకటించనున్నారు.

### రాష్ట్రంలో మరింత పెరిగిన చలితీవ్రత

# 20 జిల్లాలలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు

### ఆసిఫాబాద్‌లో అత్యల్పంగా 6.1, ఆదిలాబాద్‌లో 6.3, సంగారెడ్డిలో 6.4 డిగ్రీలు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణలో చలి తీవ్రత మరింత పెరిగింది. సోమవారంతో పోలిస్తే మంగళవారం నాడు 20 జిల్లాలలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం నాడు 12 జిల్లాలలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదుకాగా మంగళవారం నాటికి వీటి సంఖ్య 20కి చేరింది. ఇదే సమయంలో అనేక జిల్లాలలో ఉష్ణోగ్రతలు మూడు నుంచి నాలుగుకు ఒక్కసారిగా తగ్గాయి. రాష్ట్రంలో అత్యల్పంగా ఉష్ణోగ్రత నమోదైన జిల్లా ఆసిఫాబాద్. ఇక్కడ 6.1 డిగ్రీలుగా వుంది. దీని తరువాత ఆదిలాబాద్‌లో 6.3, సంగారెడ్డిలో 6.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమో దయ్యింది. జోగుళాంబ గద్వాల్ జిల్లాలోనే అత్యధికంగా 12.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యింది. వచ్చే ఐదు రోజుల పాటు ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోయే అవకాశం వుందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాష్ట్రంలో చలిగాలులు వణికిస్తున్నాయి. సోమవారంతో పోలిస్తే మంగళవారం ఉదయం 20 జిల్లాలలో ఉష్ణోగ్రతలు మరింతగా పడిపోయాయి. ఉత్తరాది రాష్ట్రాల నుంచి చలిగాలుల తీవ్రత పెరగడం ఇందుకు కారణమని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. చలి తీవ్రత పెరగడం వల్ల చాలాచోట్ల ప్రజలు ఉదయం వేళ ఇళ్ల నుంచి బయటకు రావాలంటే భయపడుతున్నారు. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలలో చలి ప్రభావం ఎక్కువగా వుంది. ఇదే సమయంలో పొగమంచు ప్రభావం కూడా అనేకచోట్ల తీవ్రంగా వుంది. మంగళవారం ఉదయం వాతావరణ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి ఆయా జిల్లాలలో నమోదైన ఉష్ణోగ్రతల వివరాలు ఇలావున్నాయి. ఆసిఫాబాద్‌లో 6.1, ఆదిలా బాద్‌లో 6.3, సంగారెడ్డిలో 6.4, వికారాబాద్‌లో 6.9, రంగారెడ్డిలో 7.6, కామారెడ్డిలో 7.9, మెదక్‌లో 8.1, సిద్దిపేట్‌లో 8.2, నిర్మల్‌లో 8.3 , నిజామాబాద్‌లో 8.4, మహబూబ్‌నగర్‌లో 8.6, సిరిసిల్లాలో 8.7, నారాయణ్‌పేట్‌లో 8.9, జగిత్యాలలో 9.1, భూపాలపల్లిలో 9.3, మంచి ర్యాలలో 9.5, పెద్దపల్లిలో 9.5, నాగర్‌కర్నూలులో 9.6, కరీంనగర్‌లో 9.8, ములుగులో 9.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మిగతా 13 జిల్లాలలో పదికి పైగా డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో 11.6 డిగ్రీలుగా వుంటే గద్వాల్‌లో 12.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యి కాగా రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల్లో గరిష్ఠంగా ఒక డిగ్రీ నుంచి నాలుగు డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు పడిపోవడం గమనార్హం.

## నటుడు సోనీసూద్, గ్రేట్ రెజ్లర్ ఖలీలకు యుపి పోలీసులు సమన్లు

### రూ.1500 కోట్ల దుబాయి బ్లూచిప్ కంపెనీ కుంభకోణం

### క్రికెటర్ అజహారుద్దీన్‌కు కూడా కాన్పూర్ సిట్ నోటీసులు



**కాన్పూరు, డిసెంబరు 9:** బహుబాషా నటుడు సోనూసూద్, గ్రేట్ రజ్లర్ ఖలీలకు కాన్పూరు పోలీసులు సమన్లు జారకీచేసారు. అంతర్జాతీయ చిట్‌ఫండ్‌కుంభకోణానికి సంబంధించిన దర్యాప్తులో ఢిల్లీకేంద్రంగా ఉన్న బిజినెస్‌మాన్ రవీంద్ర నాథ్‌సోనికి లింక్ అయి ఉన్న 26 బ్యాంకు అకౌంట్లను గుర్తించారు. తాను విడాకులిచ్చిన భార్యద్వారా నిధులు మళ్లింపు చేసాడని, తన మామ ఇతర బంధువుల పేరిట నిధుల బదలాయింపుచేసినట్లు తేలింది. ఇదే కేసుకు సంబంధించి బాలివుడ్‌నటుడు సోనూసూద్, గ్రేట్ ఖలీలను కూడా ఈ కంపెనీని నిబంధనలకు విరుద్ధంగా ప్రమోట్‌చేసారని ఆరోపిస్తూ వారిని కూడా నిందితులుగా చేర్చారు. పోలీసులు వీరికి నోటీసులు జారీచేసి తక్షణమే వివరణ ఇవ్వాలనికోరారు. దుబాయి కేంద్రంగా ఉన్న ఈ బ్లూచిప్ కంపెనీని వారు ప్రమోట్‌చేసారా లేదా వారు వ్యాపార ప్రకటనల్లో భాగస్వాములయ్యారా లేదా అన్న అంశానికి సంబంధించి వివరణ ఇవ్వాలనికోరారు. కంపెనీతో వారికి ఏదైనా కాంట్రాక్టు వంటిది నడించిందిలేనిదీ స్పష్టంచేయాలని కోరారు. మొత్తం 1500 కోట్ల విలువైన ఈ భారీ మోసంలో సేకరించిన నిధులన్నింటినీ ఇతరులపేరిట మళ్లింపు జరిగిందన్న ఫిర్యాదులున్నాయి. దీనితో కాన్పూరుపోలీసులు వెంటనే దర్యాప్తుచేపట్టి ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. దుబాయినుంచి ఈ బ్లూచిప్‌కంపెనీ బాధితులు భారత్‌కు వచ్చారు. మాజీ క్రికెటర్ అజహారుద్దీన్‌కూడా ఈ కంపెనీని ప్రమోట్‌చేసారనిచెపుతున్నారు. ఇందుకు సంబంధించి మాజీ క్రికెటర్‌కు కూడా నోటీసులు పంపించినట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు రవీంద్రనాథ్‌సోనికి సంబం ధించిన అనేక విడియోలు కూడా వైరల్ అయ్యాయి. కరెన్సీ నోట్ల కట్టెలను ఆయన స్యూట్‌కేసులో పెడుతున్నట్లున్న విడియోలు నెట్‌లో హల్‌చల్ చేసాయి. ఈకేసు దర్యాప్తుకోసం ఏడుగురు సభ్యులున్న టీమ్ ఏర్పాటుచేసారు పోలీస్ కమిషనర్ రఘువీర్‌లాల్ ఇందుకోసం సిట్‌ను నియమించారు. అడిసిపి అంజలి విశ్వకర్మ నేతృత్వంలో దర్యాప్తును వేగవంతంచేసారు. రవీంద్రనాథ సోనికి సంబంధించిన ఎనిమిది క్రిప్టోఖాతాలు కూడా సేకరించారు. ఎన్ఆర్ఐల నుంచే ఎక్కువ నిధులుసేకరించారు. మొత్తం 22 ప్రాంతాల్లో సిట్ నిందితుడి ఖాతాలను గుర్తిం చింది. వీటిలో ఢిల్లీ, డెహ్రాడూన్‌లు కూడా ఉన్నాయి.

# ఆటోడ్రైవర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

## లేకుంటే నిరవధిక బంద్ చేస్తాం:ఆటో సంఘాల జెఎసి




మంగళవారం ఖైరతాబాద్‌లోని ఆర్టీఏ కమిషనర్ కార్యాలయం ముందు బైఠాయించిన ఆటోసంఘాల నేతలు

**హైదరాబాద్, డిసెంబరు 9,ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలుచేయక కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జెఏసి నేతలు ఆరోపించారు. ఆటో డ్రైవర్లను మోసం చేస్తే ఉరుకునేదిలేదు తాటతీస్తామని, నిరవధిక ఆటో బంద్ నిర్వహిస్తామని, భవిష్యత్తులో ఆటో డ్రైవర్ల సమస్యల పరిస్కారం కోసం ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జెఏసి హైదరాబాద్, ఖైరతాబాద్, ఆర్.టి.ఏ కమీషనర్ కార్యాలయం ఎదుట మంగళవారం భారీ ధర్నా నిర్వహించింది. ఈ ధర్నా లో తెలంగాణ రాష్ట్ర ఆటో రిక్షా డ్రైవర్స్ యూనియన్స్ జెఏసి కన్వీనర్ బి. వెంకటేశం (ఏఐటీయూసీ), జెఏసి నేతలు ఎల్.రూప్ సింగ్, ఏం.ఏ. సలీం (తెలంగాణక్ జాగృతి), ఈ. ప్రవీణ్ (టి.యు.సి.ఐ), వేముల మారయ్య (బి.ఆర్.టి.యు), ఏ.సత్తిరెడ్డి (టి.ఏ.డి.ఎస్),పి.యాదగిరి (టి.ఎన్.టి.యు.సి), జి. శ్రీనివాస్ (జి.హెచ్.ఏ.టి.ఎస్) తోపాటు వందలాదిమంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. ఈ సందర్బంగా బి. వెంకటేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మానిఫెస్టోలో ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి ఆటో డ్రైవర్ కు రూ. 12 వేల ఆర్థిక సహాయం, రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు వంటి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. గత 13 సంవత్సరాల నుండి ఇప్పటివరకు ఆటో మీటర్ చార్జీలు పెంచలేదని, పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువులు 100 పెరిగాయని దింతో ఆటో డ్రైవర్లు దిక్కుతోచని స్థితిలో తమ జీవితాలు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి ప్రతి ఆటో డ్రైవర్ కు రూ.12వేల ఆర్థిక సహాయం అందించడంతో పాటు, రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనీ అలాగే ఆటో మీటర్ చార్జీలు కిలో మీటర్‌కు రూ.20,మినిమం ఛార్జి రూ.50కు వెంటనే పెంచాలని డిమాండ్ చేసారు. ఎల్.రూప్ సింగ్ మాట్లాడుతూ మహా లక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచితబస్సు ప్రయాణం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ఏం.ఏ. సలీం మాట్లాడుతూ ఓలా,ఉబెర్, రాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూ వీలర్‌లను నిషేదించాలని కోరారు. వేముల మారయ్య మాట్లాడుతూ ఓఆర్ఆర్ పరిధిలో జి.ఓ. నెం. 263 ప్రకారం రిజిస్ట్రేషన్ అయిన 20 వేల ఆటో లకు పర్మిట్‌లు ఇవ్వాలని అన్నారు. ఈ.ప్రవీణ్ మాట్లాడుతూ ఓలా, ఉబెర్, రాపిడో యాప్ లను నిషేధించి రాష్ట్ర ప్రభుత్వమే యాప్ ను తీసుక రావాలని అన్నారు. జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రమాద భీమా రూ.10లక్షలకుపెంచి, సహజమరణాలకు కూడా వర్తింప జే యాలని కోరారు. ఏ.సత్తి రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఆటో స్క్రాప్ పాలసీను పాతపద్దతిలోనే కొనసాగించాలన్నారు. పి.యాదగిరి మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో అక్రమంగా తిరుగుతున్న ఇతరజిల్లాల ఆటో లను, ఓన్ ప్లేట్ క్యాబ్ లను నిషేదించాలని డిమాండ్ చేసారు. ఈ ధర్నాలో ఎస్. అశోక్, సిహెచ్. జంగయ్య, ఎండి. ఒమర్ ఖాన్, ఏం. కృష్ణ, ఏం.నరసింహ, రామ్ కిషన్ లింగంగౌడ్,మొబిన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు ఇరువురు ఐఏఎస్‌ల కేటాయింపు

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణకు ఇరువురు ఐఏఎస్‌లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రానికి చెందిన ఇట్టెబోయిన సాయిశివాని, కర్ణాటకకు చెందిన సచిన్ బస్వరాజ్‌లను తెలంగాణకు కేటాయించింది. అలాగే రాష్ట్రానికి చెందిన రావుల జయసింహారెడ్డిని పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి, కే ఆదిత్య శర్మను ఆంధ్రప్రదేశ్‌కు, సాయిచైతన్య జాదవ్‌ను తమిళనాడుకు కేటాయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ప్రతి ఏటా ఐఏఎస్ అధికారుల కేటాయింపులో రాష్ట్రానికి వివక్ష ఎదురవుతూనే ఉన్నది. సాధారణంగా పాలనాపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రతి ఏటా రాష్ట్రాలకే కేంద్రం ఐఏఎస్ అధికారుల కేటాయింపుచేస్తుంది. ఇప్పటికే రాష్ట్రంలో ఐఏఎస్ అధికారుల కొరతతో రాష్ట్ర ప్రభుత్వం పలు సమస్యలను ఎదుర్కొంటోంది.ఒక్కరికే రెండు, మూడు విభాగాల బాధ్యతలను అప్పగిస్తోంది.

## ప్రభుత్వం, ప్రైవేటు కలిసి చేస్తే మంచి ఫలితాలు: దువ్వూరి సుబ్బారావు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** రాబోయే ఇరవై ఏళ్లలో దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా లక్ష్యాలను ఏర్పరచుకొని కృషి చేయాలనే తెలంగాణ ఆశయం మహా ఉన్నతమైనదని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా మాజీ గవర్నర్‌దువ్వూరి సుబ్బరావు పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో పాల్గొని ఆయన ప్రసం గించారు. నేను తెలంగాణలో పనిచేశాను. అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ లో ఉన్నత ఆర్థిక కార్యదర్శిగా పని చేశాను. ఖమ్మం కలెక్టర్ గా పనిచేశాను. అప్పుడు బహూశా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కూల్లో ఉండొచ్చు కానీ నేను ఇప్పుడు హైదరాబాద్ వాణ్ని నాది తెలంగాణ రాష్ట్రం అని చెబుతాను అనిపేర్కొన్నారు. ఒకప్పుడు తెలంగాణ అభివృద్ధి లేకుండా పేదరికం, వెనుకబాటుతనం తనం, అమాయకత్వంతో ఉండేది. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో గణనీయమైన మార్పులు వచ్చాయి. ప్రస్తుతం అభివృద్ధి దిశలో పయనిస్తుంది.అభివృద్ధి చెందుతున్న రాష్ట్రంగా ఎదుగుతుందన్నారు హైదరాబాద్ నగరం ఒ అద్భుతమైన ఆణిముత్యం. జాతీయ అంతర్జాతీయ నగరాలు తిరిగాం కానీ హైదరాబాద్ నగర ప్రత్యేకతే వేరు అని చెప్పారు. ఈ నగరం భిన్న జాతులను ప్రజలను అక్కున చేర్చుకున్న నగరం. దేశంలో భిన్నత్వంలో ఏకత్వం సంస్కృతి ఉన్న గొప్ప నగరం. ఉత్తమ సంప్రదాయం, ఉన్నత విలువలు కలిగి ఉన్నది. ఒకప్పుడు 20 ఏళ్ల క్రితం దేశ వ్యాప్త ప్రజలు బెంగళూరుకు వెళ్లేవారు కానీ ఇప్పుడు అంతా కాస్మోపాలిటన్ కల్చర్ ఉన్న, ఐకానిక్ గా ఉన్న హైదరాబాద్ ను తమ మొదటి ప్రాధాన్యంగా ఎంచుకుంటూ ఇక్కడ ఇష్టంగా స్థిరపడుతున్నారంటే హైదరాబాద్ , తెలంగాణ గొప్పతనం ఏంటో అర్థం అవుతుందన్నారు. దీనికి తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను.తెలంగాణ రైజింగ్ డాక్యుమెంట్ ను ఐఎస్‌బీ, నీతి అయోగ్ ఇతర మేధావులచేత రూపొందించడం అభినందనీయమన్నారు.విజన్ డాక్యుమెంట్ ను అమలు పరచడంలో నా వంతు కృషిచేస్తాను. నన్ను సలహామండలి సభ్యుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే పదేళ్లలో 1ట్రిలియన్ డాలర్ ఇరవై రెండేళ్లలో స్వాతంత్రం వచ్చి వందేళ్ల నాటికి 3ట్రిలియన్ డాలర్లు లక్ష్యంగా పెట్టుకున్నారు. అంటే 8 నుంచి 9 శాతం అభివృద్ధి సాధించాలి అది కూడ ఎంతో వేగంగా చేయవలసి ఉంటుంది. అది ఒక చాలెంజ్ గోల్ అని చెప్పవచ్చునని తెలిపారు. కొంచెం కష్టమే అయినా సాధ్యమే అంటాను. ఇటువంటి లక్ష్యాన్ని పెట్టుకున్న ముఖమంత్రి రేవంత్ రెడ్డిని అభినందిస్తున్నాను.ముఖ్యమంత్రి చైనాలోని గ్వాంగ్ డాంగ్ ప్రావిన్స్ అభివృద్ధి మాడల్ తీసుకుని ముందుకు వెళతామని చెప్పారు. అది మార్గదర్శకమైనది కాకున్న శీఘ్రగతిన అభివృద్ధి సాధించిందే.హైదరాబాద్ ఇప్పటికే ఐటీ, ఫార్మా లైఫ్ సైన్సెస్, జీసీసీల్లో అప్రతిహత అభివృద్ధిని సాధిస్తూ ఎంతో ప్రఖ్యాతి చెందింది. అయితే తెలంగాణ తయారీ రంగం, వ్యవసాయ రంగం ఇతర ఉపాధి రంగాల వైపు దృష్టి సారించి ఉద్యోగాలు కల్పించాలన్నారు.మౌలిక సదుపాయాల కల్పన, డిజిటల్ ఇన్‌ఫ్రాస్ట్రక్షర్, సోషల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలి.ఏఐ రంగంలో తెలంగాణను దేశంలోనే గొప్ప ఇన్నోవేషన్ సెంటర్ చేయాలన్న తపన తమ ప్రభుత్వానికి ఉన్నదని అది చాలా అవసరం.అదే సమయంలో ఈజ్ ఆఫ్ డూయింగ్. ప్రభుత్వం ప్రాథమిక విద్య, ఆరోగ్యంపైన దృష్టి పెట్టాలి. ముఖ్యమంత్రి గారు మా పోటీ దేశంలోని రాష్ట్రాలతో కాదు విదేశాల్లో అభివృద్ధి చెందిన దేశాలు నగరాలతోనే అని ఆ పట్టుదలకు అభినందిస్తున్నాను.నైపుణ్యతలు చాలా అవసరం. ఆనంద్ మహేంద్ర లాంటి పారిశ్రామిక వేత్తలకు ఆ అంశం చాలా ముఖ్యం.అది ప్రైవేటు వాళ్లు చేసేది కాదు. ప్రభుత్వం చేయాలి. ప్రభుత్వం ప్రైవేటు వాళ్లు కలిసి చేస్తే ఫలితాలుంటాయి.సమాజంలో రెండు వేలకు చొక్కా కొన్న వ్యక్తికి మరునాడు రెండు వందలు ఎక్కువైనా లెక్కచేయడు. అదే మధ్యతరగతి వ్యకి నాలుగు రూపాయలు బస్ టికెట్ పెరుగుతే తమ వర్గాల్లో ధరలు పెరిగిన ధ్యాస అదే ఉంటుంది. ప్రభుత్వాలు అది గుర్తెరిగి పాలన సాగించ వలసి ఉంటుంది. ముఖ్యమంత్రి అన్నట్టు చైనాలోని గ్వాంగ్ డాంగ్ మాడల్ కాకుండా రాబోయే పదేళ్లలో ప్రపంచంలో తెలంగాణ మాడల్ గా కావాలని,, తెలంగాణ అన్‌స్టాపబుల్, తెలంగాణ అన్ బీటబుల్ అని పేర్కొన్నారు.

## గ్రీన్ కవర్‌గా పామాయిల్ సాగు: మంత్రి తుమ్మల

**హైదరాబాద్, నవంబరు 9, ప్రభాతవార్త:** రైతులకు దీర్ఘకాలం లాభాలు ఉండేలా పామాయిల్ సాగు విస్తరణ చేపట్టినట్లు తద్వారా గ్రీన్ కవర్ పెరగటంతో పాటు పర్యావరణ హితంగా పామాయిల్ సాగు గేమ్ చేంజర్‌గా మారుతుందని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. హైదరాబాద్‌లో మంగళవారం గ్లోబల్ సమ్మిట్‌లో గోద్రెజ్ ఆగ్రోవెట్ కంపెనీ ప్రతినిధులుతో భేటీ అయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ రంగమే గ్రోత్ ఇంజిన్ గా మారుతుందన్నారు. రెండు ఏళ్ళలో లక్ష కోట్ల రూపాయలు రైతాంగం సంక్షేమం కోసం ఖర్చు పెట్టినట్లు వివరించారు. ఆయిల్ ఫామ్ విస్తరణ యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లు చెప్పారు. ప్రస్తుతం మూడు లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు ఉండగా దాన్ని 10 లక్షల ఎకరాల లక్ష్యంగా ఉందన్నారు. తెలంగాణ ఆర్థిక రంగంలో వ్యవసాయ రంగం దాని అనుబంధ ఆర్థిక వ్యవస్థ వాటా 34.6 బిలియన్ డాలర్స్ ఉండగా 2047 నాటికి 400బిలియన్ డాలర్స్ విలువ చేరుతుందని పేర్కొన్నారు. డిజిటల్ స్మార్ట్‌దిశగా తెలంగాణ వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు వస్తాయని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Rayapudi, Amaravati-522 237, Andhra Pradesh State.

**E PROCUREMENT SHORT TENDER NOTICE**

APCRDA invites tenders for the following works.

| S.No | NIT Number | Name of the Work |
| --- | --- | --- |
| 1 | 33/MAU61-USI0HB (HEEW)/10/ 2025-HB/2ndCall Dt:09.12.2025 | "Providing Technical Services for carrying out the Operation & Maintenance of Electrical Sub Station (ESS), HT/LT Panels, Associated equipment, DG Sets, Water Treatment Plant (WTP) & Sewerage Treatment Plant (STP) for period of 24 months for AP High Court buildings at Nelapadu, Amaravati" – **Estimated Amount: Rs.62,20,000/-** |
| 2 | MAU61-ADMN0SD (VI)/39/2025-IFR1 Dt:09.12.2025 | "Providing approach road with Granular material (GSB) to CITD, L&T, HPCL, BPCL, GAIL Sites at Nidamarru Village in Amaravathi Capital City - **Estimate Cost Rs. 62.00 Lakhs** |

The bids can be downloaded on AP e-procurement portal from **11.12.2025 to 18.12.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bids **18.12.2025 up to 15.00 Hrs,** Technical bid opening **18.12.2025 @ 16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

Sd/- Commissioner, APCRDA, Amaravati

వార్త

స్నేహం నిదానంగా వికసిస్తుంది. నెమ్మదిగా వర్ధిల్లుతుంది. ఒకరినొకరు అర్థం చేసుకోవడం వల్ల త్యాగం చేసుకోవడం వల్ల విస్తరిస్తుంది.

-సిసిరో

# కీచకులను అణచలేమా?


భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటుంటాం. కానీ సమాజంలో పూజనీయులైన మహిళల రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. మహిళా రక్షణ విషయంలో ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు నివారించేందుకు పటిష్టమైన, కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పాలక పెద్దలు చెప్తూనే ఉంటారు. మరోకపక్క మహిళా సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి పథకాల మీద పథకాలు ప్రవేశపెడుతున్నట్లు ప్రచారం పెద్దఎత్తునే జరుగుతున్నది. ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం అని కాదు ఎవరు అధికారంలో ఉన్నా ఈ కార్యక్రమాలుజరుగుతూనే ఉన్నాయి.కానీ ఆచరణకు వచ్చేసరికి అవి అంతగా అమలుకు నోచుకోవడం లేదేమోననిపిస్తున్నది. చట్టసభల్లో మహిళా బిల్లు ఏనాడో అటకెక్కించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో ఆ చట్టం తమను ఏమీ చేయలేదనే దీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి.వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగేకొద్దీ విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సభ్యత, సంస్కారం మరింత పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. తాజాగా నిన్న సోమవారం పట్టపగలు ఒక ప్రేమోన్మాది పిచ్చెక్కినట్లు యువతి ఇంటికే వెళ్లి తల్లిదండ్రులు చూస్తుండగానే కత్తితో గొంతు కోసి హత్యచేశాడు. సికింద్రాబాద్ నడిబొడ్డులోని వారాసిగూడ పోలీసుస్టేషన్ పరిధిలో బతుకు తెరువు కోసం నగరానికి వచ్చి జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన ఒక యువతిని వారి దూరపు బంధువుగా చెప్పుకుంటున్న యువకుడు తనను పెళ్లి చేసుకోవాలని బలవంతపెట్టాడు. అయితే ముందుగా ఆమె నిరాకరించకపోయినా ఆ తర్వాత అతని ప్రవర్తన, అలవాట్లను తెలుసుకొని పెళ్లికితిరస్కరించింది.దీంతో కక్షపూనిన ఆ యువకుడు సోమవారం ఉదయం ఇంటికి వచ్చి ఆ యువతిపై దాడిచేశాడు. ఆ సమయంలో యువతి తల్లిదండ్రులు, మరో చెల్లి కూడా అక్కడే ఉంది. తనతోపాటు తెచ్చుకున్న కత్తితో గొంతుకోసి, అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో ఆ తల్లిదండ్రులు కళ్లముందు జరిగిన ఆ సంఘటనతో నిశ్చేష్టులైపోయారు. కళ్లముందే బిడ్డను చంపడంతో కన్నీరు మున్నీరయ్యారు. ఇక నిర్మల్‌లో ఒక టీస్టాల్ నడుపుకుంటున్న మహిళలపై ఒక కిరాతకుడు దారుణంగా కత్తితో పొడిచి చంపాడు. సోమవారం ఉదయం అందరు చూ స్తుండగానే కత్తితో టీస్టాల్ వద్దకు వచ్చి ఆమెను నేరుగా విచక్షణారహితంగా పొడిచాడు. తీవ్రంగా గాయపడిన ఆ మహిళ కుప్పకూలిపోగా అక్కడున్న స్థానికులు భయంతో పారిపోయారు. అయితే యువతి చనిపోయే వరకు ఆ రాక్షసుడు అక్కడే కూర్చొని అదే టీస్టాల్‌లో టీ తాగుతూ కాలం గడిపాడు. పోలీసులు వచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. పోలీసులన్నా,చట్టాలన్నా భయం సన్న గిల్లిపోతున్నది. ఇక అత్యాచారాల గురించి చెప్పక్కర్లేదు. మొన్న తిరుపతిలోని సంస్కృత విశ్వవిద్యాలయంలో ఒక విద్యార్థినిపై అత్యాచారం జరిగిన సంఘటన విస్తుపోయేలా చేస్తున్నది. అందులో కొందరు అధ్యాపకుల పాత్ర ఉందనే ఆరోపణలు వచ్చాయి. అయితే ఆ యువతి తనకు జరిగిన దారుణాన్ని గూర్చి ఫిర్యాదు చేసిమౌనంగా తన రాష్ట్రానికి వెళ్లిపోయింది. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికిపోవడంతో స్పందించి దర్యాప్తునకు ఆదేశించారు. ఆ జిల్లా ఎస్పిని ప్రత్యేకంగా ఈ కేసు దర్యాప్తులో శ్రద్ధ తీసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రత్యేక టీమ్‌లను ఆ యువతి స్వరాష్ట్రానికి పంపి వివరాలు సేక రిస్తున్నట్లు పోలీసు ఉన్నతవర్గాలు చెబుతున్నాయి. మరొక పక్క ఆ రాష్ట్ర హోంమంత్రి దీనిపై మాట్లాడుతూఎలాంటి పరిస్థితుల్లోనూ అందుకు కారకులైన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేసింది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అధికారులు, పాలకులు స్పందించడం, ఆ తర్వాత మరచిపోవడం సాధారణమైపోతున్నది. అందుకే కేసులన్నా, చట్టాలన్నా నేరస్తుల్లో భయం, గౌరవం క్రమేణా సన్నగిల్లుతున్నాయి. ఇలాఎందరో మహిళలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. బయటకు చెప్పుకోలేక అటు పోలీసు స్టేషన్ గడప ఎక్కలేక తమలో తాము కృంగిపోతూ ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు తరుచుగా చోటుచేసుకుంటున్నాయి. తాము పోతే పిల్లలకు దిక్కు ఉండరనే భయాందోళనతో పిల్లలను కూడా చంపి ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి.దీనికితోడు కుల, మత, వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మరొకపక్క మూర్తీభవించిన మూఢ నమ్మకాలు, కుల వ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ కన్న తల్లిదండ్రులు హత్యలకు పాల్పడుతున్నారు. తమ ప్రేమ వివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నయువతీ యువకులు ఎందరో ఉన్నారు. ఇక ఇలా ప్రేమవివాహం పేరుతో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీ కావు. అత్యాచారాలు, బలత్కారాలు, వెంటపడి వేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు. అలాని పాలకులు ఏం చేయడంలేదని చెప్పడం లేదు. నిర్భయ చట్టంతో వీటిని కొంతవరకైనా నియంత్రించవచ్చని ఆశించారు.కానీ అది నిరాశే అయింది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలుచేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణ శుద్ధిగా ప్రయత్నించాలి. శిక్షల నుంచి తప్పించుకోలేమనే భయం నేరస్తుల్లో కలిగించాలి. అప్పుడే ఈ పశుప్రవృత్తికి కొంతవరకైనా పగ్గాలు వేయగలుగుతారు.

తనకు నచ్చిన పనిని పెద్ద మూర్ఖుడు కూడా చేయగలడు. కానీ ప్రతి పనిని తమ అభిరుచికి అనుగుణంగా మలచుకొని చేయగలిగేవారు వివేకవంతులు.



స్వామి వివేకానంద

జీవితంలో విజయం సాధించాలి అనుకుంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.



తిరుకృరళ్

# ప్రజావాక్కు



## హెచ్చరిక గంట

భారతదేశంలోఅత్యంత పెద్దప్రైవేట్ విమానయాన సంస్థగా ఎదిగిన ఇండిగో ఇటీవల ఎదుర్కొంటున్న సంక్షోభం దేశ విమానయాన రంగానికే ఒక హెచ్చరిక గంటగా మారింది.ప్రయాణికుల సంఖ్యపెరుగుతున్న దశలో ఈ సంస్థలో ఏర్పడిన అంతర్గత సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు, సిబ్బంది కొరత, విమానాల నిర్వహణలో జాప్యం వంటి అంశాలు కలిసిఅనేకసేవలపై ప్రభావం చూపుతున్నాయి.ఇటీవలి వారాల్లో అనేక విమానాలు ఆలస్యంగా నడవడం,కొన్నిరద్దుకావడం,ప్రయాణికులుగంటల తరబడి విమానాశ్రయాల్లో ఇరుక్కుపోవడం వంటి ఘటనలు సంభవించాయి.ఇలాంటి పరిస్థితులు ప్రయాణికుల్లో ఆగ్రహాన్ని, అనిశ్చితిని పెంచుతున్నాయి. ముఖ్యంగా పండుగ సీజన్ నేపథ్యంలో ఈ జాప్యాలు మరింత ఇబ్బందులు సృష్టించాయి. ప్రయాణికుల హక్కులను రక్షించేందుకు డీజీసీఏ జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితివచ్చింది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ఎన్నికల ఫ్రాడ్

సంక్షేమం అభివృద్ధితో భారత్ వికసిస్తోందని ప్రజలందరు సంతోషపడుతూ సంబరాలు చేసుకుంటున్నారని దేశంలో సమస్యలేవీ లేకుండా చేసామని ఈ కారణంతోనే కేంద్రంలోను అత్యధిక రాష్ట్రాలలోను తమపార్టీ ఎన్నికల్లో గెలుస్తూ అధికారంలోకి వస్తోందని బిజెపి నాయకులు తరచు చెబుతుంటారు.ఆమాటేనిజమైతే అభివృద్ధి, సంక్షేమం, రెండుకళ్లుగా భావించి తమ పాలనలో ఉన్న రాష్ట్రాలను అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా చేసి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించినప్రతిపక్ష పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులు ఎలా ఓడిపోయారు.

- శాస్త్రి, హైదరాబాద్

## చట్టాల్లో రాజకీయ జోక్యం

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాలు రాజకీయజోక్యం. అధికారుల జోక్యం వలన నిర్లక్ష్యానికి గురి అవుతున్నాయి. ఎస్సీ ఎస్టీల భూములు, వికలాంగుల భూములు ఆక్రమించిన వారిపై దాడులు, దౌర్జన్యాలు చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద కేసు నమోదు చేయాలి. ఎస్సీ ఎస్టీల, వికలాంగులైనవారి దరఖాస్తుదారులకు న్యాయం జరగడం లేదు. క్షేత్రస్థాయిలో భూములవద్దకు వెళ్లి విచా

## ప్రజల్లో అవగాహన అవసరం

భారతదేశంలో ఇటీవలి సంవత్సరాలలో బస్సు ప్రమాదాలు గణనీయంగాపెరుగుతున్నాయి.ప్రజలరవాణా అవసరాల కోసం బస్సు ప్రయాణాలు పెరగడంవలన రహదారులపై వాహ నాల సంఖ్య అధికమవుతోంది. అయితే,సరైన రహదారి ప్రమాణాలు లోపించడం,డ్రైవర్లలోఅవగాహనకొరవడటం, బస్సు నిర్వహణ లోపాలు వంటి కారణాల వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అతివేగం, డ్రైవర్ల అలసట, మోతాదు మించిన ప్రయాణికుల రద్దీకూడా ఈ ప్రమాదాలకు దోహదపడుతున్నాయి. ప్రతిరోజూ ఎందరో ప్రయాణికులు బస్సు ద్వారా గమ్యస్థానాలకు చేరుకుంటూ, తమ ప్రియమైనవారిని వదిలిపెట్టి ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రభుత్వాలు బస్సు ప్రమాదాల నివారణ కోసం కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. అటు బస్సు కంపెనీలు కూడా సరికొత్త మోడల్ వాహనాలను సురక్షితంగా రవాణా చేసేందుకు ముందుకు వస్తున్నాయి.కానీ, వీటికి అదనంగా ప్రజలలో అవగాహన పెంచాలి.

- డా: సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మన ప్రధానులు ఉన్నారుగా..

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాదులో కొన్ని రోడ్లకు నూతనంగా కొత్త పేర్లు పెడతామని వార్త. అందులో రతన్ టాటా ఆమోద యోగ్యమై. భారత్‌కు సుంకాలు తదితర ఆంక్షలు పెడుతున్న ప్రజాదరణకు దూరమయిన అమెరికా అధ్యక్షుడైన డోనాల్డ్‌ట్రంప్ పేరు పెట్టాలనుకోవడం సమంజసం కాదు. మన దేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చిన అనేకమంది ఉండగా ఇతర దేశస్తుల పేర్లు పెట్టడం బాగనిపించటం లేదు. భారత పూర్వ అధ్యక్షులైన రాజేంద్రప్రసాద్, సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, నీలం సంజీవరెడ్డి, అబ్దుల్ కలాం ఉన్నారుగా. ప్రస్తుత ప్రధాని, పేరెన్నికగన్న నరేంద్ర మోడీ గారిని కూడా ప్రభుత్వ పట్టికలో తీసుకుంటే బాగుంటుంది.

- ఎస్. విజయ శేషు, కొత్తగూడెం

## సరైన తీర్పు ఇచ్చారు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో బిఆర్ఎస్‌కి సత్సంబంధాలు లేవు. తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీ అదికారంలో లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న బి.ఆర్.ఎస్ ఉప ఎన్నికలో గెలిచినా ప్రయోజనం ఉండేది కాదు. జూబ్లీహిల్స్‌లో అభివృద్ధి కూడా నిలిచిపోయి ఉండేది. అందుకే జూబ్లీహిల్స్ ప్రజలు బి.ఆర్.ఎస్‌కి ఓటు వేయకుండా తమ విజ్ఞతను ప్రదర్శించారు.

- మిథునం, హైదరాబాద్

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

# కర్షకుల కష్టాలు తీరేదెప్పుడు?

**దేశ వ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి. అన్ని రాజకీయ పార్టీలు ఉచిత విద్యుత్ విషయంలో స్పష్టతనివ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీఇవ్వాలి. ప్రతిపక్ష పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి. ఉద్యోగుల కిస్తున్న సదుపాయాలను రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రతకల్పించాలి. మూడెకరాలలోపు వ్యవసాయ భూములుగల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగచేయాలి. వ్యవసాయం నిలదొక్కుకోవడానికి ఎం.ఎస్. స్వామినాథన్ సిఫా ర్సులను,సూచనలను అమలు చేయాలి.మనదేశంలో అనేక పంటలు పండుతున్నాయి. పండించిన పంటలకు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇతరరంగాల మాదిరిగా వ్యవసాయం చేసే రైతులకు స్వేచ్ఛలేదు. ధరలు నిర్ణయించుకునే హక్కులేదు.ఇలాంటి పరిస్థితులు మారాలి. వ్యవసాయం పట్ల మక్కువ చూపే యువతను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

సర్వీసు రంగం భారత దేశస్థూల జాతీయోత్పత్తిలో ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నది. సర్వీసు రంగంవాటా భారత దేశ జిడిపిలో 54.9శాతంగా ఉంటే, వ్యవసాయ రంగం వాటా 14.4 శాతంగాను,పారిశ్రామికరంగం వాటా 30.7శాతంగాను ఉంది.అయితే భారతదేశం ఈనాటికీ ప్రధానంగా వ్యవసాయరంగం మీదే ఆధారపడి ఉంది. వ్యవసాయ అదాయం తక్కువగా ఉన్నప్పటికీ వ్యవసాయం మీదే ఈనాటికీ అధిక శాతం ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారు.ఈ విషయాన్ని దృష్టిలోఉంచుకుని ప్రభుత్వాలు భవిష్య అవసరాలు, ఆహార భద్రతను పరిగణలోకి తీసుకుని, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాలి.వ్యవసాయ మంటే నష్టాలకు నెలవుగా, అప్పుల కొలిమిలా భావించే పరిస్థితులు పోవాలి. వ్యవసాయరంగంలో పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి.ప్రతీ సంవత్సరం పెరుగుతున్నవ్యవసాయ ఖర్చులు రైతులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ఎరువులు, పురుగు మందుల ధరల పెరుగుదలకు అంతం లేకుండా పోయింది. పెట్టుబడులకు,రాబడికి మధ్య హస్తిమశకాంతమంత వ్యత్యాసముంది. తిండి పెట్టే రైతన్న తిండిలేక అలమటిస్తున్నాడు రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలులభించడం లేదు. పండించిన పంటలను అమ్ముకోవడానికి ఎన్నో నిబంధనలు అడ్డొస్తున్నాయి. ఒక్కోసారి కొనే నాథుడే లేక పంటలు కారుచౌకగా అమ్ముకోవడం జరుగుతున్నది. వాతావరణంమీద ఆధారపడి నిరంతరం ఆందోళనతో జీవించే అన్నదాతల కష్టాలను అవగతం చేసుకోవడంలో దాదాపుగా అన్ని ప్రభుత్వాలు విఫలమైనాయి. రైతుల జీవితాలుఅప్పుల కుప్పలుగా మారిపోతున్నాయి. బ్యాంకు అప్పులు, ప్రైవేటు అప్పులు తీర్చలేక రైతులు దిగాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు బయట అప్పులు తెచ్చి వాటిని తీర్చలేక, వత్తిళ్ళు భరించలేక, అవమానాలు సహించలేక పంట చేలో చల్లే పురుగు మందులతో జీవితాలను ముగిస్తున్నారు. రైతులపై అప్పల భారం విపరీతంగా పెరిగిపోయింది. రైతులకు జరుగుతున్న అన్యాయం అంతా ఇంతా కాదు.అన్నదాతల జీవితాలు విషాదాంతంగా ముగియడానికి కారణమేమిటి? ఇందుకు బాధ్యులెవరు? వ్యవసాయ రంగంపై ఎందుకింత నిర్లక్ష్యం? ఎందుకింత వివక్ష? వ్యవసాయరంగం లేకపోతే పెరుగుతున్న జనాభాకు ఆహారం ఎక్కడ నుంచిలభిస్తుంది? ప్రపంచంలో సంభవించిన ఆర్థిక మాంద్యం ప్రభావం వలన చాలా దేశాల్లో ప్రజలకు తినడానికి తిండిలేక ఆకలి చావులు సంభవిస్తున్నాయి.చమురు ధరలు కూడా వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి.అరకొరగా ఉపయోగించే యంత్ర పరికరాలు కూడా ఇంధన ధరలు భరించలేక, రైతులకు భారంగా తయారైనాయి. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు చేపట్టాలని, యాంత్రీకరణ ముమ్మరం చేయాలనే సలహాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి.ఇవి కేవలం ఉచిత సలహాలు మాత్రమే. ప్రస్తుతం వినియోగిస్తున్న ట్రాక్టర్లు, వరికోత యంత్రాల ఖర్చులకే కుదేలైపోతున్నపరిస్థితుల నేపథ్యంలో రైతులకు వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ తలకు మించిన భారం కాగలదు.దీనిపై విస్తృత మేథోమథనం జరగాలి. ప్రపంచం 2020 సంవత్సరం నుండి ఆర్థికంగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. కోవిడ్ విలయతాండవం ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. ఆర్థికంగా అనేక రంగాలు కుదేలైపోయాయి. కరోనా సంక్షోభం నుండి కుదుట పడి ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో రష్యా,ఉక్రెయిన్ల మధ్య సంవత్సరాల తరబడి కొనసా



గుతున్న యుద్ధం ప్రపంచ దేశాలను ఆర్థికంగా అధః పాతాళానికి దిగజార్చింది.ఇరుదేశాల ఆయుధ పోరాటం,సామ్రాజ్యవాదం ప్రపంచ ప్రజల బ్రతుకులను ఛిద్రం చేసింది.భారత దేశానికి చిరకాల మిత్ర దేశమైన రష్యా ఇబ్బడి ముబ్బడిగా చమురును సరఫరా చేయడాన్ని అమెరికా అధ్యక్షుడుడోనాల్డ్ ట్రంప్ జీర్ణించుకోలేక భారత్‌పై ప్రతీకార సుంకాలను పెంచుతూ, రష్యా నుండి చమురు కొనుగోలు చేయవద్దని హెచ్చరిస్తున్నది. ఇటీవల పుతిన్ భారత్ సందర్శన సందర్భంగా ఇరు దేశాల మధ్యగల చిరకాల సుహృద్భావ వాతావరణాన్ని మరింతగా పెంచారు.రష్యా నుండి భారత్‌కు చౌకగాచమురు లభిస్తున్న నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం తక్కువ ధరకు ఇంధనాన్ని విక్రయించి, వ్యవసాయరంగం ఇంధన అవసరాలను తీర్చాలి. ప్రపంచంలోని పలుదేశాలు ఆకలి కేకలతో అలమటిస్తున్నాయి.ప్రపంచ జనాభా ఆకలి తీర్చగల శక్తి కేవలం వ్యవసాయ రంగానికే ఉందన్న వాస్తవాన్ని గ్రహించాలి. వ్యవసాయ రంగం ప్రాధాన్యతను గుర్తించాలి. రైతుల కోసం అనేక పథకాలు ప్రకటించారు.ప్రాథమిక వ్యవసాయసహకార పరపతి సంఘాల్లో వినూత్నమైన మార్పులకు శ్రీకారంచుట్టారు. సింగిల్ విండో వ్యవస్థను ప్రవేశపెట్టారు. వై.ఎస్.ఆర్ కూడా రైతుల శ్రేయస్సుకు పాటుపడ్డారు. ఉచిత విద్యుత్ అందించారు. కరెంటు కష్టాలతో సతమతమవుతున్న రైతాంగానికి చంద్రబాబు హయాంలోని విభజిత ఆంధ్రప్రదేశ్‌ను కరెంటు కష్టాల నుండి గట్టెక్కించిన మాట వాస్తవం. తెలంగాణ కూడా కరెంటు కష్టాలను కొంతవరకు అధిగమించిన సంగతిని విస్మరించలేం.అయితే రైతాంగ సమస్యలను పూర్తిగా పరిష్కరించడం ఎవరికీ సాధ్యం కాలేదు. వ్యవసాయ రంగమంటే నష్టాలకు,కష్టాలకు నిలయమన్న అభిప్రాయం ప్రబలిపోయింది. పండించే పంటలు చేతికొచ్చే వరకు గ్యారంటీ లేదు. పంటలకు గిట్టుబాటు ధర లేదు. స్వంత భూములున్న రైతులే అప్పుల ఊబిలో కూరుకుపోతున్న నేపథ్యంలో ఇక కౌలు రైతుల పరిస్థితి చెప్పనక్కరలేదు. 'అమ్మబోతే అడవి కొనబోతే కొరివి' అన్న చందంగా తయారైన పరిస్థితుల్లో రైతాంగం ఇక వ్యవసాయం చేసే స్థితిలో లేదు. ఇప్పటికే హలాలను వదిలేసి, పొలాలను అమ్ముకుని నగరాలకు వలస పోయి, ఏదో ఒక వ్యాపారంతో భద్రంగా జీవిస్తున్న వారిని స్ఫూర్తిగా తీసుకుని, కాడెద్దులను వదిలేస్తున్న రైతు కుటుంబాలను చూస్తున్నాం. అనేక ఉపాధి రంగాలు ముందుకు దూసుకు వస్తున్నాయి. అయితే వెన్నెముక లాంటి వ్యవసాయం అంపశయ్య మీద పడితే మిగిలిన రంగాలు మనగలుగునా? ప్రజల క్షుద్బాధను తీర్చే ఆహారం లేకపోతే ఇక మిగిలిన రంగాలు ఆహార సమస్యను తీర్చగలవా? ప్రపంచం సమీప భవిష్యత్తులో ఆహార కొరతను ఎదుర్కొనే అవకాశముంది. యూరప్ దేశాల్లో ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం వలన ఆహార కొరత ఏర్పడింది.ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అయినప్పటికీ భారత్ ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా ఆవిర్భవించింది.భారత్ తలసరి ఆదాయం కొన్ని దేశాలతో పోల్చిచూస్తే చాలాతక్కువనే చెప్పాలి. ఈ పరిస్థితులు మారాలి. ప్రజల తలసరి ఆదాయమే నిజమైన అభివృద్ధికి కొలమానం. వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న వారి బ్రతుకులు బాగుపడాలి. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నా ప్రజలు ఆకలిబాధలు అనుభవిస్తున్నారు. ప్రభుత్వాలిచ్చే సబ్సిడీ ఆహార పదార్థాల కోసం ఎదురు చూస్తున్నారు. పంటలు పండిస్తున్న రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు.మార్కెట్లో మాత్రం ఆహారధాన్యాల ధరలు చుక్కలనంటుతున్నాయి. ఒక దానికొకటి పొంతన లేని పరిస్థితుల మధ్య దగా పడుతూ దిక్కుతోచని రైతులు రుణ మాఫీల కోసం ప్రభుత్వాలను అర్థిస్తున్నాయి. వాతావరణ పరిస్థితుల మీద, మార్కెట్ మీద ఆధారబడి బ్రతుకీడ్చుతున్న అన్నదాతల విషయంలో ప్రపంచమంతా ఏకం కావాలి. నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ఆహారకొరతను అధిగమించాలి. దేశ వ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి. అన్ని రాజకీయ పార్టీలు ఉచిత విద్యుత్ విషయంలో స్పష్టతనివ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి. ప్రతిపక్ష పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి. ఉద్యోగుల కిస్తున్న సదుపాయాలను రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రత కల్పించాలి. మూడెకరాల లోపు వ్యవసాయ భూములు గల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగ చేయాలి. వ్యవసాయ రంగం నిలదొక్కుకోవడానికి ఎం.ఎస్. స్వామినాథన్ సిఫార్సులను,సూచనలను అమలు చేయాలి. మనదేశంలో అనేక పంటలు పండుతున్నాయి. అయితే పండించిన పంటలకు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇతర రంగాల మాదిరిగా వ్యవసాయం చేసే రైతులకు స్వేచ్ఛ లేదు.ధరలు నిర్ణయించుకునే హక్కులేదు. ఇలాంటి పరిస్థితులు మారాలి. వ్యవసాయం పట్ల మక్కువ చూపే

# పేరొకరిది, పెత్తనం మరొకరిది


కందుకూరి రాకేష్

దాదాపు రెండు దశాబ్దాలుగా స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు అమలవుతున్నప్పటికీ, 'మీసాల రాయుళ్ల' పెత్తనం కొనసాగుతూనే ఉండటం ప్రజాస్వామ్యవ్యవస్థకు ఆందోళన కలిగించే విషయం. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో, ఈ రిజర్వేషన్ల ఆంతర్యం నెరవేరుతుందా లేదా అనేది మరోసారి చర్చనీయాంశమైంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి(3) (పంచాయతీలకు) 243టి(3) (మున్సిపాలిటీలకు) మహిళలకు కనీసం మూడింట ఒక వంతు (1/3) స్థానాలను రిజర్వ్ చేయాలని నిర్దేశిస్తున్నాయి. ఈ కనీస నిబంధనను దాటుకొని, తెలంగాణ రాష్ట్రం 2015లో జీహెచ్ఎంసీలో మొదలుపెట్టి,గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో ఏకంగా 50శాతంరిజర్వేషన్లను కల్పించడం ఒక ప్రగతిశీల నిర్ణయం. 2006లోనే బీహార్ ఈచారిత్రక చట్టాన్ని తీసుకొచ్చింది. మహిళలను కేవలం అభ్యర్థులుగా కాకుండా, నిర్ణయాధికారులుగా మార్చే ఉద్దేశంతో ఈ రిజర్వేషన్లు అమలయ్యాయి. కానీ, క్షేత్రస్థాయి వాస్తవాలు వేరేలా ఉన్నాయి. ఒక దశాబ్దం కిందటి వరకు స్థానిక సంస్థల్లో గెలిచిన మహిళా ప్రజాప్రతినిధులు కేవలం 'స్టాంప్ వేసే బొమ్మల' లాగా మారిపోయారు. కార్యాలయ రికార్డులపై సంతకాలు చేయడానికి మాత్రమే వారు పరిమితమయ్యేవారు.అభివృద్ధిపనులు, నిధుల కేటాయింపు,అధికారిక సమావేశాలు అన్నింటా వారి భర్త,కుమారుడు లేదా కుటుంబ సభ్యులే అధికారాన్ని చెలాయించేవారు.ఈ 'మీసాల రాయుళ్లు' అధికారిక కార్యక్రమాలలో ముందు వరుసలో కూర్చుని, సర్పంచ్/ఛైర్‌పర్సన్‌ల తరపున ఆదేశాలు జారీ చేయడం సర్వసాధారణ దృశ్యంగా మారింది. మహిళల ఆత్మగౌరవాన్ని, ప్రజాస్వామ్య విలువలను అనేక సందర్భాల్లో అణిచివేసిన ఈ పరిస్థితిని సమాజం చూస్తూనేఉంది. ఇప్పటికీ, 50శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చినా, ఆ స్థానాల్లో పోటీ చేసే వారిలో అధిక శాతం మంది తమ కుటుంబ సభ్యుల రాజకీయ వారసత్వాన్ని లేదా అధికారాన్ని నిలబెట్టడానికి నిలబడే వారే తప్ప, స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే మహిళా నాయకులు ఇంకా తక్కువగానే కనిపిస్తున్నారు.నేటి ఆధునిక, విద్యావంతమైన సమాజంలో ఈ పరిస్థితి మారాలి. మహిళా రిజర్వేషన్ విజయవంతం కావాలంటే, మహిళలు కేవలం కోటాకు పరిమితం కాకుండా,స్వశక్తితో ఎదగాలి. ప్రస్తుత, గత రాజకీయ పరిస్థితులు, స్థానిక పాలన చట్టాలు, ప్రభుత్వ పథకాలు గ్రామాభివృద్ధి ప్రణాళికలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలి.కొన్నింటిలో ఇంటి సభ్యుల సలహాలు తీసుకోవడం సరైందే అయినప్పటికీ, పరిపాలనా పరమైన నిర్ణయాలు, పనుల అమలు విషయంలో స్వతంత్రంగా వ్యవహరించడం అలవర్చుకోవాలి. ఝాన్సీ లక్ష్మీబాయివంటి వనితల నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకొని, భయం లేకుండా, ఆత్మవిశ్వాసంతో ప్రజాసేవకు కంకణం కట్టుకోవాలి. చివరిగా, రాజకీయాలు కేవలం పురుషులకోసం అనే పాత నమ్మకాన్ని తొలగించే బాధ్యత పౌరులందరిపై ఉంది. మహిళలను రాజకీయాల వైపు ఆకర్షించి, రేపటి భారతదేశ అభివృద్ధిలో వారి పాత్ర కీలకమవ్వడానికి సమాజం

# సుస్థిర పర్యావరణమే మనకు రక్ష

డా. ఎ. భాగ్యరాజ్

ఇరవైఒకటో శతాబ్దంలో మానవ హక్కుల భావన విస్తరించి, జీవన ప్రమాణం, ఆరోగ్యం, భద్రత, అభివృద్ధి, స్వేచ్ఛలతోపాటు, శుద్ధి,ఆరోగ్యకరమైన, సుస్థిర పర్యావరణం కూడా ఒక మౌలిక మానవ హక్కుగా అంతర్జాతీయ స్థాయిలో అంగీకరించబడింది. పర్యావరణం కేవలం ప్రకృతికి సంబంధించిన అంశం కాదు, అది మనిషి గౌరవంగా జీవించే హక్కుని నిర్వచించే ముఖ్యమైన ఆధారం.వాయు కాలుష్యం నుండి వాతావరణ మార్పులు, నీటి సంక్షోభం నుండిఅటవీ విధ్వంసం వరకూ ప్రతిపర్యావరణ సమస్య మానవ హక్కులను లోతుగా దెబ్బతీస్తోంది. ప్రతి డిసెంబర్ 10న ప్రపంచం మానవ హక్కుల దినోత్సవాన్ని పాటిస్తుంది. ఈ సంవత్సరం థీమ్ 'మన రోజువారీ అవసరాలు' అనే నినాదంతో పనిచేస్తోంది.ఐక్యరాజ్యసమితి 1948లో ప్రకటించిన యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ డిక్లరేషన్ (యూడిహెచ్ఆర్)ప్రపంచ ప్రజలకు సమాన హక్కులను హామీ చేస్తూమానవ నాగరికతను కొత్త దశలోకి నడిపింది. ప్రజల జీవితాలను ప్రభావితం చేసేపర్యావరణ సమస్యలు పెరుగుతున్నకొద్దీ, ప్రజలు పర్యావరణ పరిరక్షణను ఒక న్యాయపరమైన, రాజ్యాంగపరమైన హక్కుగా భావిస్తున్నారు. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ సమస్యలు మరింత క్లిష్టంగా మారాయి. అందుకే, మానవ హక్కులు పర్యావరణ సమస్యల మధ్య సంబంధం నేటి సమాజంలో అత్యంత ప్రముఖమైన చర్చగా మారింది. వేగంగా మారుతున్న ప్రపంచ రాజకీయాలు, పెరుగుతున్న అసమానతలు, సాంకేతిక యుగంతెచ్చిన కొత్త ప్రమాదాలు ఇవన్నీ కలిపి మానవ హక్కుల పరిరక్షణను మరింత సవాలుగా మార్చుతున్నాయి. పర్యావరణం ఒక మానవ హక్కు'పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన,స్థిరమైన పర్యావరణం సార్వత్రిక మానవ హక్కు.' ఐక్యరాజ్యసమితి 2022లో స్పష్టం చేసింది. శ్వాసించడానికి శుద్ధమైన గాలి, తాగడానికి సురక్షితమైన నీరు, కాలుష్యం రహిత నేల,జీవ వైవిధ్యం పరిరక్షణ, పర్యావరణ ప్రమాదాల నుండి రక్షణ, వాతావరణ మార్పులకు అనుకూలించే సామర్థ్యం మొదలైనవి ప్రధానమైనది.ఇవే గనుక లేకపోతే, మానవుల అస్తిత్వం, ఆరోగ్యం, జీవనోపాధి అన్నీ ప్రమాదంలో పడతాయి. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 జీవించే హక్కుని హామీ పర్యావరణం జీవించే హక్కులో భాగం"అని పలు తీర్పుల్లో పేర్కొంది. ఉదాహరణకు ఢిల్లీలో వాయుకాలుష్యం వల్ల శ్వాస సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి.ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో కర్మాగార కాలుష్యం వల్ల క్రమంగా కాన్సర్ కేసులు పెరుగుతున్నాయి.2025లో విశాఖ, హైదరాబాద్ వాయు నాణ్యత ఆరోగ్య ప్రమాణాలకు అనుగుణంగా, కలుషితంగా ఉన్నట్లు కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (సి.పి.సి.బి) నివేదికలు చెబుతున్నాయి.భారతదేశంలో 70శాతం





నీటి వనరులు కాలుష్యం గురవుతున్నాయని నీతి ఆయోగ్ హెచ్చరించింది.నీటి కాలుష్యం, అందరికి అందుబాటులోకి లేకపోవడం ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసేలా ప్రభావితం చేస్తోంది. ప్రపంచ దేశాల ఒప్పందాలు,మానవ హక్కులు1972లో స్టాక్హోమ్ డిక్లరేషన్లో పర్యావరణం, మానవ హక్కుల మధ్య సంబంధం, 1992 రియో డిక్లరేషన్లో సుస్థిర అభివృద్ధిని సాధించడం, 2015 పారిస్ క్లైమేట్ ఒప్పందం ప్రకారం ప్రపంచ ఉష్ణోగ్రత నియంత్రణ చేయడం, 2021-2022 ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కౌన్సిల్ ప్రకారం పర్యావరణం మౌలిక హక్కు అని వెల్లడించింది. భారతదేశంలోని అత్యంత వాయు కాలుష్య నగరాల్లో ఢిల్లీ, నోయిడా, గజియాబాద్, హైదరాబాదు, విశాఖపట్నం, నాగ్పూర్ ప్రధానమైన స్థానంలో ఉన్నాయి. చిన్నారుల ఊపిరితిత్తుల అభివృద్ధి దెబ్బతింటోంది, వృద్ధుల ఆరోగ్యం మరింత క్షీణిస్తోంది, పేద వర్గాలపై ఎక్కువ ప్రభావం ఉంటుంది. యమునా, గంగా, గోదావరి, కృష్ణా నదులు పరిశ్రమల వ్యర్థాలతో తీవ్రమైన కాలుష్యానికి గురవుతున్నా యి. పలు పర్యావరణ సంస్థలు ప్రకారం, మున్సిపల్ మురుగునీరు శుద్ధి లేకుండానే చాలా ప్రాంతాల్లో నదుల్లో కలుస్తోంది. అటవీ ప్రాంతాలను అభివృద్ధి పేరుతో కార్పొ రేట్లకు అప్పనంగా కట్టబెడుతున్నారు. వీటి వలన గిరిజన సమాజాలు అత్యంత ప్రభావితమవుతున్నాయి. భూములు కోల్పోవడం, సంస్కృతి, జీవనోపాధి నష్టం, శబ్దకాలుష్యం, భూగర్భ జలాల తగ్గడం జరుగుతోంది.పర్యావరణ సమస్య లు ఎల్లప్పుడూ అసమానతలను పెంచుతాయి. పర్యావరణ ప్రయోజనాలు అందరికి సమానంగా లభించాలి.పర్యావరణ భారాలు ఒకవర్గం మీదపడకూడదు.ఇది సామాజిక న్యాయం పర్యావరణ పరిరక్షణ కలయిక. పర్యావరణ చట్టాలను కఠినంగ అమలు చేయడం, కాలుష్య కారక పరిశ్రమలపై కఠిన జరిమానాలు విధించడం, కచ్చితమైన పర్యావణాన్నిఅంచనా వేయడం, ప్రజల అవగాహన పెంచడం, పాఠశాలల్లో పర్యావరణ విద్య, స్థానిక స్థాయిలో పర్యావరణ కమిటీలు వేయడం, సుస్థిర అభివృద్ధి మోడల్, పునరుత్పాదక విద్యుత్, రసాయన రహిత వ్యవసాయం, జల సంరక్షణ వంటి వాటిపై మరింత పరిశోధన పెరిగి కాలుష్యరహిత, రీసైక్లింగ్ని పెంచాలి. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను పర్యావరణ ప్రాజెక్టులకు వినియోగించడం పెంచాలి. ఇవన్నీకూడా పర్యావరణ పరిరక్షణలో తీసుకోవాల్సి న చర్యలు.పర్యావరణ పరిరక్షణ ప్రకృతిపై ప్రేమ మాత్రమే కాదు మానవ హక్కుల సంరక్షణ కూడా భాగమే. మనిషి ఆరోగ్యం, జీవితం,జీవనోపాధి అన్నీ పర్యావరణంతో బలంగా అనుసంధానమై ఉన్నాయి. పర్యావరణం నాశనం అవుతుంటే, మానవ హక్కులు కూడా కూలిపోతాయి.అందుకే పర్యావరణ పరిరక్షణనుప్రభుత్వాలు, కోర్టులు,సంస్థలు మాత్రమే కాకుండా, ప్రతిపౌరుడు తనబాధ్యతగా తీసుకోవాలి. పర్యావణాన్ని కాపాడుకోవటం, రక్షించడం,బలోపేతం చేయడం పౌరుడిగా ప్రతిఒక్కరిబాధ్య త. సుస్థిర పర్యావరణం లేకుండా, సుస్థిరమానవ హక్కులు అసాధ్యం.ఈనిజాన్ని గుర్తించి, పర్యావరణం మానవ హక్కు ల పరిరక్షణ కోసం సమాజం మొత్తంకలిసి ముందుకు రావ లసిన సమయం ఇది. కాబట్టి

## ఈసారి భారత్‌పై మరింత
# వేగంగా దాడిచేస్తాం!
## పాక్ సిడిఎఫ్ ఆసిమ్ మునీర్



**ఇస్లామాబాద్, డిసెంబరు 9:** పాకిస్థాన్ తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ (సీడీఎఫ్)గా నియమితులైన ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్, బాధ్యతలు చేపట్టిన వెంటనే భారత్‌కు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. భవిష్యత్తులో భారత్ దూకుడుగా వ్యవహరిస్తే, పాకిస్తాన్ స్పందన మరింత వేగంగా, తీవ్రంగా, బలంగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత్ ఎలాంటి భ్రమల్లోను ఉండకూడదంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం అధికారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కొత్తగా ఏర్పాటు చేసిన డిఫెన్స్ ఫోర్సెస్ హెడ్‌క్వార్టర్స్ ఒక చారిత్రాత్మక నిర్ణయమని మునీర్ అభివర్ణించారు. ఆర్మీ, వైమానిక, నౌకాదళాల ఏకీకృత వ్యవస్థ ద్వారా బహుళ క్షేత్రాల్లో కార్యకలాపాలను మెరుగుపరచడమే దీని లక్ష్యమని వివరించారు. మారుతున్న, పెరుగుతున్న ముప్పులను ఎదుర్కోవాలంటే త్రివిధ దళాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ హెడ్‌క్వార్టర్స్ త్రివిధ దళాల కార్యకలాపాలను సమన్వయం చేస్తుందని, ఉన్నత స్థాయి నాయకత్వం మధ్య సమన్వయంతో పనిచేస్తూనే ఆయా దళాలు తమ స్వయంప్రతిపత్తిని, సంస్థాగత నిర్మాణాన్ని కొనసాగిస్తాయని తెలిపారు. ఆధునిక యుద్ధ తంత్రం స్వరూపం మారిపోయిందని మునీర్ అన్నారు. యుద్ధాలు ఇప్పుడు సైబర్‌స్పేస్, ఎలక్ట్రోమాగ్నెటిక్ స్పెక్ట్రమ్, అంతరిక్షం, ఇన్ఫర్మేషన్ ఆపరేషన్స్, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాలకు విస్తరించాయని, వీటికి అనుగుణంగా సాయుధ దళాలు మారాల్సి ఉందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ప్రజలు, సైన్యం చూపిన పోరాటపటిమ భవిష్యత్ ఘర్షణలకు ఒక కేస్ స్టడీ అని ఆయన ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం చేతిలో పాకిస్థాన్ భద్రతా దళాలు భారీ నష్టాలను చవిచూసిన తర్వాత మునీర్‌కు ఫీల్డ్ మార్షల్ హోదా లభించింది. ఆరు దశాబ్దాల తర్వాత ఈ హోదా పొందిన రెండో వ్యక్తిగా ఆయన నిలిచారు. పాకిస్థాన్ ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ (సవరణ) బిల్లులు 2025కు అధ్యక్షుడు జర్దారీ ఆమోదం తెలిపిన తర్వాత ఈ సీడీఎఫ్ పోస్టును సృష్టించారు. ప్రస్తుతం ఆయన ఆర్మీ చీఫ్‌గా తన ఐదేళ్ల పదవీకాలంతో పాటు సీడీఎఫ్ పదవిలోనూ కొనసాగుతారు.



# ఓటు చోరీ కంటే దేశ వ్యతిరేక చర్య వేరేలేదు

- ఎన్నికల కమిషన్‌ను కేంద్రం కబ్జా చేసింది- ఆర్ఎస్ఎస్ ఆధిపత్యం చెలాయిస్తోంది : ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపణలు - లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ నేత - ఇవిఎంలు వద్దు, బ్యాలెట్ పేపరే ముద్దు: అఖిలేష్ యాదవ్


**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** 'ఓటు చోరీ' కంటే పెద్ద దేశ వ్యతిరేక చర్య మరొకటి లేదు, 2024 లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికలతోపాటు ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ బిజెపి, ఎన్నికల సంఘం కుమ్మక్కై ఓటు చోరీకి పాల్పడ్డారని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. లోక్‌సభలో మంగళవారం ఎన్నికల సంస్కరణలపై చర్చను రాహుల్ గాంధీ ప్రారంభిస్తూ బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. రాహుల్‌గాంధీ ఆవేశంతో ఊగిపోతూ, బిజెపి, ఆర్ఎస్ఎస్, ఇసిపై ఆరోపణలు గుప్పించారు. "హర్యానా ఓటర్ల జాబితాలలో ఒక బ్రెజిలియన్ మహిళ 22సార్లు కనిపించింది. మరో మహిళ పేరు 200సార్లు కనిపించింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందని పదేపదే చెప్పినప్పటికీ ఎన్నికల కమిషన్ పట్టించుకోలేదు, తాను లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. లక్షలాది మంది నకిలీ ఓటర్లు ఎందుకు ఉన్నారో ఇసి చెప్పడం లేదు. ఈ ప్రశ్నలకు ఇసి దగ్గర సమాధానాలు లేవు. బీహార్‌లో ఎస్ఐఆర్ తర్వాత 1.2 లక్షల మంది నకిలీ ఓటర్లు ఎందుకు ఉన్నారు? దీన్ని బట్టి చూస్తే, ఇసి-బిజెపి కుమ్మక్కయ్యారని అర్థమవుతోంది. ఇసి ఎలా పూర్తిగా విరుద్ధమైన పనులు చేస్తున్నదో సాక్ష్యాధారాలతో చూపించాను. ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని ఎందుకు తొలగించారు? ఆ ప్యానెల్‌లో ఏకైక రాజకీయేతర సభ్యుడు ఆయన. అంటే ప్రధాన న్యాయమూర్తిపై నమ్మకం లేదా?" అంటూ రాహుల్‌గాంధీ ఎన్‌డిఏ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పోలింగ్ తర్వాత 45 రోజులకు సిసి ఫుటేజీ ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య నాశనం కోసం ఇసిని బీజేపీ వాడుకుంటోందని, పథకం ప్రకారమే ఇసి ఎంపిక ప్యానెల్ నుంచి సిజెఐను తొలగించారని వివరించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, అతని సహాయకులకు పదవిలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలకు చట్టపరమైన రోగనిరోధకశక్తిని ఇచ్చే చట్టంపై కూడా రాహుల్ బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. చింతించకండి, తాము అధికారంలోకి వచ్చి దానిని తిరిగి మారుస్తాం, మీ దుష్టపన్నాగాన్ని కనుగొంటాం అంటూ ఎన్నికల కమిషన్‌పై పరోక్షంగా హెచ్చరికలు చేశారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి మూడు ప్రశ్నలు వేశారు. ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా? సర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో.. ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఇసి నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా? నిజాలు మాట్లాడుతుంటే బిజెపి ఎంపిలు జీర్ణించుకోలేకపోతున్నారు" అని రాహుల్‌గాంధీ మండిపడ్డారు.

**ఆ పని చేసేందుకు ఇసికి చట్టబద్ధమైన హక్కు లేదు: కాంగ్రెస్:** ఎన్నికల సంస్కరణల పై చర్చలో ఎంపి మనీశ్ తివారీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎదురుదాడికి దిగింది. ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ చేసే హక్కు ఎన్నికల సంఘానికి లేదని మనీశ్ తివారీ వ్యాఖ్యానించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం నిష్పక్షపాత వైఖరి, చట్టబద్ధమైన అధికారాలపై మనీశ్ తివారీ ప్రశ్నలు లేవనెత్తారు. కేంద్ర ఎన్నికల సంఘం నిష్పక్షపాత వైఖరిని అవలంభిస్తున్నదా..? అనే విషయంలో చాలామంది సభ్యులు ప్రశ్నలు లేవనెత్తుతుండటం దురదృష్టకరమని అన్నారు.

**ఇవిఎంలు వద్దు... బ్యాలెట్ పేపర్లే ప్రవేశపెట్టండి: అఖిలేష్:** ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ఎన్నికల సంస్కరణలు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ అభిప్రాయపడ్డారు. ఇవిఎంలు ట్యాంపరింగ్‌కు గురవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ప్రయాణికుల మనసు దోచుకున్న ఇండిగో పైలట్!



**కోయంబత్తూరు, డిసెంబరు 9:** దేశవ్యాప్తంగా ఇండిగో విమానాలు భారీగా రద్దవుతూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వేళ, ఆ సంస్థకు చెందిన ఓ పైలట్ చూపిన చొరవ అందరి మనసులను గెలుచుకుంది. విమానంలో ప్రయాణికులకు తమిళంలో క్షమాపణ చెబుతూ ఆయన ఓ వీడియోను పోస్ట్ చేశాడు. ఇండిగో పైలట్ కెప్టెన్ ప్రదీప్ కృష్ణన్ తాను నడుపుతున్న విమానంలో ప్రయాణికుల వద్దకు వచ్చి ఆలస్యానికి క్షమాపణలు తెలిపారు. మీకు కలిగిన అసౌకర్యానికి మమ్మల్ని క్షమించండి. తదుపరి సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీకు అందిస్తామని ఆయన తమిళంలో వినమ్రంగా చెప్పారు. ఆయన నిజాయతీకి ముగ్ధులైన ప్రయాణికులు చప్పట్లతో అభినందనలు తెలిపారు. ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన కెప్టెన్ ప్రదీప్, ఒక భావోద్వేగపూరిత క్యాప్షన్ కూడా జతచేశారు. నన్ను క్షమించండి. విమానం ఆలస్యం కారణంగా ముఖ్యమైన పనులు కోల్పోతే ఎంత బాధ ఉంటుందో నాకు తెలుసు. మేమేమీ సమ్మె చేయడం లేదు. పైలట్లుగా మేం మా వంతు కృషి చేస్తున్నాం. మేం కూడా మా ఇళ్లకు వెళ్లాలనుకుంటున్నామని పేర్కొన్నారు. కోయంబత్తూర్‌కు వెళ్తున్న తన విమానం కూడా ఆలస్యమైందని, ప్రయాణికులు ఎంతో ఓపికగా సహకరించారని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో విమానాశ్రయాల్లోని తమ గ్రౌండ్ స్టాఫ్‌తో దయతో మెలగాలని ఆయన ప్రయాణికులను కోరారు. ఈ పోస్ట్‌పై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

క్లిష్ట సమయంలో పైలట్ చూపిన మానవత్వం, వినయం అభినందనీయమని కామెంట్లు చేస్తున్నారు. కొత్త పైలట్ విశ్రాంతి నిబంధనల కారణంగా సిబ్బంది కొరత ఏర్పడటంతో ఇండిగోలో సంక్షోభం ఏడో రోజుకు చేరింది. సోమవారం 150కి పైగా, ఆదివారం 650కి పైగా విమానాలను సంస్థ రద్దు చేసిన విషయం తెలిసిందే.

## భారత్ బియ్యం ఎగుమతులపై ప్రత్యేక సుంకాలు!: ట్రంప్ మరోసారి హెచ్చరిక

**వాషింగ్టన్, డిసెంబరు 9:** భారత్‌తో సహా పలు దేశాల నుంచి దిగుమతి అయ్యే బియ్యంపై అదనపు సుంకాలు విధించవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలు కలకలం రేపుతున్నాయి. భారత్ నుంచి దిగుమతి అవుతున్న బియ్యం, కెనడా నుంచి వస్తున్న ఎరువులపై కొత్తగా సుంకాలు విధించే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు. వైట్‌హౌస్‌లో అమెరికా రైతులకు 12 బిలియన్ డాలర్ల భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్, కెనడాలతో వాణిజ్య చర్చల్లో ఆశించిన పురోగతి లేకపోవడంతో ట్రంప్ ఈ నిర్ణయం వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా భారత్ బియ్యం దిగుమతుల వల్ల అమెరికాలోని స్థానిక రైతులు నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు. సమావేశంలో ఒక రైతు మాట్లాడుతూ అమెరికా రిటైల్ మార్కెట్లో రెండు అతిపెద్ద రైస్ బ్రాండ్లు భారత్ కంపెనీలవేనని చెప్పగా, ట్రంప్ వెంటనే స్పందించారు. సరే, ఆ సంగతి మేం చూస్తాం. సుంకాలు విధిస్తే రెండు నిమిషాల్లో సమస్య పరిష్కారమవుతుందని ఆయన అన్నారు. భారత్ కంపెనీలు తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో డంపింగ్ చేయకూడదని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే కెనడా నుంచి వస్తున్న ఎరువులపైనా కఠిన సుంకాలు విధించి స్థానిక ఉత్పత్తిని ప్రోత్సహిస్తామని ట్రంప్ తెలిపారు. అమెరికా రైతులను దేశానికి వెన్నెముకగా అభివర్ణించిన ఆయన, వారిని ఆదుకునేందుకే 12 బిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించారు. ఈ నిధులను ఇతర దేశాలపై విధించిన సుంకాల ద్వారా వచ్చిన ఆదాయంతోనే సమకూరుస్తున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా భారత్‌అమెరికా మధ్య వ్యవసాయ వాణిజ్యం గణనీయంగా పెరిగింది. భారత్ నుంచి బాస్మతి బియ్యం, సుగంధ ద్రవ్యాలు ఎగుమతి అవుతుండగా, అమెరికా నుంచి బాదం, పత్తి వంటివి దిగుమతి అవుతున్నాయి. అయితే సబ్సిడీలు, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాలపై ఇరు దేశాల మధ్య ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) వేదికగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, ఈ హెచ్చరికల వల్ల భారత బియ్యం ఎగుమతులపై, ముఖ్యంగా బాస్మతిపై పెద్దగా ప్రభావం ఉండదని, అంతిమంగా ఈ భారం అమెరికా వినియోగదారులపైనే పడుతుందని భారత బియ్యం ఎగుమతిదారులు ధీమాతో ఉన్నారు. ట్రంప్ ప్రకటనలో భారత్‌తో పాటు వియత్నాం, థాయ్‌లాండ్ పేర్లను కూడా ప్రస్తావించారని, ఆ దేశాలు కేవలం నాన్‌బాస్మతి బియ్యాన్ని



మాత్రమే అమెరికాకు ఎగుమతి చేస్తాయని ఆల్ ఇండియా రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అజయ్ భల్లోటియా గుర్తుచేశారు. ట్రంప్ ప్రధానంగా నాన్‌బాస్మతి బియ్యం గురించే మాట్లాడుతున్నట్లు స్పష్టమవుతోందని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు భారత్ నుంచి సుమారు 2.74 లక్షల టన్నుల బాస్మతి బియ్యం ఎగుమతి కాగా, నాన్‌బాస్మతి బియ్యం ఎగుమతులు కేవలం 61 వేల టన్నులు మాత్రమే ఉన్నాయి. ఇప్పటికే భారత బియ్యంపై అమెరికాలో 40 శాతం వరకు సుంకం ఉందని, అయినా ఎగుమతులు తగ్గలేదని ఇండియన్ రైస్ ఎక్స్‌పోర్టర్స్ ఫెడరేషన్ తెలిపింది.

## సోనియా గాంధీకి ప్రధానిమోడీ జన్మదిన శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్, సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ ఈరోజు తన జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సోనియా గాంధీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. 1946 డిసెంబర్ 9న ఇటలీలో జన్మించిన సోనియా, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్నారు. రాజీవ్ మరణానంతరం ఆమె భారత రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా ఆమె రికార్డు సృష్టించారు. 1998లో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఆమె, తన నాయకత్వ పటిమతో పార్టీకి కొత్త ఊపిరి పోశారు. ఆమె సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండుసార్లు (2004, 2009) కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకుంది. ఒకానొక దశలో దేశంలోని 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడటంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆమె విదేశీ మూలాల అంశంపై శరద్ పవార్, పి.ఎ. సంగ్మా వంటి నేతల నుంచి వ్యతిరేకత ఎదురైనప్పటికీ, పార్టీ శ్రేణుల మద్దతుతో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు 8వ వేతన సంఘం వల్ల ఎంతోమేలు
### పార్లమెంటుకు తెలియజేసిన ఆర్థిక మంత్రి



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం ఏర్పాటువల్ల దేశవ్యాప్తంగా 50 లక్షల మందికి పైగా ఉద్యోగులు, దాదాపు 69 లక్షల మంది పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారని పార్లమెంటుకు తెలియజేసింది. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. 8వ వేతన సంఘం అమలు ఎప్పటి నుంచి ఉంటుంది, దాని విధివిధానాలు, 2026-27 బడ్జెట్‌లో నిధుల కేటాయింపు వంటి అంశాలపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, పే కమిషన్ అమలు తేదీని ప్రభుత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. వేతన సంఘం ఏర్పాటైన నాటి నుంచి 18 నెలల్లోగా తన సిఫార్సులను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వేతన సంఘం సిఫార్సులను పరిశీలించి, ఆమోదించిన తర్వాత వాటి అమలుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందని పంకజ్ చౌధరి హామీ ఇచ్చారు. ఆమోదించిన సిఫార్సుల అమలుకు ప్రభుత్వం తగినన్ని నిధులను అందుబాటులో ఉంచుతుంది. సిఫార్సుల రూపకల్పనకు సంబంధించిన పద్ధతులు, విధివిధానాలను కమిషనే రూపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 3న 8వ వేతన సంఘాన్ని అధికారికంగా ఏర్పాటు చేసినట్లు, దాని విధివిధానాలను కూడా ఖరారు చేసినట్లు ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు, ఇతర సేవా నిబంధనలకు సంబంధించిన అన్ని అంశాలను ఈ కమిషన్ పరిశీలించి, సిఫార్సులు చేస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ గతంలోనే స్పష్టం చేసింది. ఈ తాజా ప్రకటనతో ఉద్యోగులు, పెన్షనర్లలో నెలకొన్న పలు సందేహాలకు తెరపడినట్లయింది.

## సంక్షిప్తంగా..

### మద్యం కొనుగోళ్లలో విదేశీయులకు సౌదీ సడలింపులు



**దుబాయి, డిసెంబరు 9:** సౌదీ అరేబియా ప్రభుత్వం మద్యం అమ్మకాల పరంగా దేశంలో నివసిస్తున్న ముస్లిమేతర విదేశీయులకు మద్యం కొనుగోలు చేసేందుకు మరిన్ని సడలింపులు ఇచ్చింది. నెలకు 50,000 రియాళ్లు (సుమారు 13,300 డాలర్లు) లేదా అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు ఇప్పుడు మద్యం కొనుగోలు చేయవచ్చు. ఈ నిబంధన ప్రకారం, అర్హులైన విదేశీయులు తమ జీతం వివరాలను ధ్రువీకరించే సర్టిఫికెట్‌ను చూపించి, రాజధాని రియాద్‌లో ఉన్న ఏకైక మద్యం విక్రయ కేంద్రంలోకి ప్రవేశం పొందాల్సి ఉంటుంది. గత ఏడాది విదేశీ దౌత్యవేత్తల కోసం ప్రారంభమైన ఈ స్టోర్‌లోకి, ఇప్పుడు ప్రీమియం రెసిడెన్సీ హోదా కలిగిన ముస్లిమేతరులకు కూడా ప్రవేశం కల్పించారు. నెలవారీ పాయింట్ల ఆధారిత కోటా పద్ధతిలో ఇక్కడ అమ్మకాలు జరుగుతాయి. విదేశీ నిపుణులను, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సౌదీ ప్రభుత్వం ఈ సామాజిక సంస్కరణలను చేపడుతోంది.

### ఆస్ట్రేలియాలో మైనర్లకు సోషల్‌మీడియా బ్యాన్



**కాన్‌బెర్రా, డిసెంబరు 9:** దేశంలో 16 ఏళ్లలోపు చిన్నారులు సోషల్‌మీడియా వినియోగించకుడా ఆస్ట్రేలియా ప్రభుత్వం విధించిన ఆంక్షలు బుధవారంనుంచి అమలులోకి వచ్చాయి. ఈ సంస్కరణ ద్వారా పిల్లలకు వారి బాల్యం పోకుండా చూడచ్చని, తల్లిదండ్రులకు మరింత భరోసా ఇవ్వవచ్చని ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్ అన్నారు. 2024 నవంబర్‌లో పార్లమెంట్ ఆమోదించిన చట్టాల ప్రకారం, 16 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలు ఖాతాలు కలిగి ఉండకుండా నిరోధించడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, టిక్‌టాక్, ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్ సహా మొత్తం 10 ప్రముఖ ప్లాట్‌ఫామ్‌లకు ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ చట్టంలోని కీలక అంశం ఏమిటంటే, నిషేధాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా సోషల్ మీడియా సంస్థలదే. ఒకవేళ పిల్లలు నిబంధనలు ఉల్లంఘించినా, వారికి గానీ వారి తల్లిదండ్రులకు గానీ ఎలాంటి శిక్షలు ఉండవు.

### మహారాష్ట్రలో రూ.192 కోట్ల డ్రగ్స్ సీజ్



**ముంబై, డిసెంబరు 9:** మహారాష్ట్రలోని వార్ధాలో మెఫిడ్రిన్ డ్రగ్స్ తయారు చేస్తున్న కేంద్రాన్ని డిఆర్ఐ అధికారులు గుర్తించారు. పక్కా సమాచారంతో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు డిసెంబర్ 7-8 తేదీలలో 'ఆపరేషన్ హింటర్‌ల్యాండ్ బ్రూ' పేరుతో సోదాలు నిర్వహించినట్లు అధికారులు మంగళవారంనాడొక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రూ.192 కోట్ల విలువైన 128 కిలోల మెఫిడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాంతోపాటు 245 కిలోల రసాయనాలు, ముడిపదార్థం, యంత్రాలు సీజ్ చేశారు. నిర్దిష్ట నిఘా సమాచారంతోనే డిఆర్ఐ అధికారులు వార్ధా నుంచి దాదాపు 60 కి.మీ. దూరంలోని మెఫిడ్రిన్ పరిశ్రమను గుర్తించినట్లు అధికారులు వివరించారు.

### మధ్యప్రదేశ్‌లో కుప్పకూలిన శిక్షణ విమానం




**శివాని(ఎంపి), డిసెంబరు 9:** మధ్యప్రదేశ్ లోని సివనీలో ఓ శిక్షణ విమానం నేల కూలింది. ల్యాండయ్యే క్రమంలో హైటెన్షన్ విద్యుత్ తీగలకు తాకడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పైలట్‌తోపాటు మరొకరికి గాయాలయ్యాయి. విమానం తాకడంతో విద్యుత్ వైర్లు తెగిపడి సుమారు 90 గ్రామాల్లో అంధకారం నెలకొంది. వివరాల్లోకి వెళితే రెడ్‌బర్డ్ ఏవియేషన్ సంస్థకు చెందిన ఓ శిక్షణ విమానం సుక్తరా ఎయిర్ స్ట్రిప్ లో ల్యాండయ్యే క్రమంలో ప్రమాదానికి గురైంది. రన్ వేకు దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలోని ఆమ్గావ్ గ్రామంలో 33కేవీ హైటెన్షన్ తీగలను తాకి నేలకూలింది. ఈ ప్రమాదంలో పైలట్ అజిత్ ఛావ్డాతో పాటు మరొకరు గాయపడ్డారని అధికారులు తెలిపారు. విమానం పడిపోవడం గమనించిన గ్రామస్థులు, విద్యుత్ సిబ్బంది సాయంతో పైలట్ ను రక్షించారు.

## కట్టుకున్న భర్తే కాలయముడు
### పోలీసులకు ఫిర్యాదుచేసిన మహిళా కానిస్టేబుల్

**ఫిలిబిత్, డిసెంబరు 9:** ఉత్తరప్రదేశ్‌లో దారుణ ఘటన వెలుగుచూసింది. కట్టుకున్న భర్తే ఓ మహిళా కానిస్టేబుల్ పాలిట కాలయముడయ్యాడు. అదనపు కట్నం కింద ఎస్‌యూవీ కారు తీసుకురాలేదన్న కారణంతో భర్త, అతడి కుటుంబ సభ్యులు ఏడుగురు కలిసి ఆమెను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేశారు. ఈ క్రమంలో బలవంతంగా శానిటైజర్ తాగించి, లైంగికంగా వేధించారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పిలిభిత్‌లో పనిచేస్తున్న 27 ఏళ్ల మహిళా కానిస్టేబుల్‌కు, గౌతమ్ బుద్ధ నగర్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్‌తో 2023 జనవరి 26న వివాహం జరిగింది. పెళ్లి సమయంలో బాధితురాలి తండ్రి రూ. 50 లక్షలు ఖర్చు చేసి కారు, నగలతో పాటు ఇతర బహుమతులు ఇచ్చారు. అయినా అత్తింటివారు ఎస్‌యూవీ కారు కోసం వేధించడం మొదలుపెట్టారు. ఈ వేధింపులు శ్రుతిమించడంతో బాధితురాలు ఆదివారం రాత్రి బిసల్‌పూర్ కొత్వాలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తన భర్త, అత్తమామలు, ఇద్దరు బావలు, వారి భార్యలపై కేసు నమోదు చేయాలని కోరింది. పోలీసులు నిందితులపై వరకట్న వేధింపులు, దాడి సహా పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఫిర్యాదులో బాధితురాలు పలు షాకింగ్ విషయాలు వెల్లడించింది. తన భర్త అన్న (బావ) అక్టోబర్ 5న తుపాకీతో బెదిరించి అత్యాచారం చేశాడని, ఈ ఘటనపై ఇప్పటికే మీరట్‌లోని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని పేర్కొంది.

## ఇకపై ఇంట్లోనుంచే ఆధార్‌తో అన్నీ!




**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఆధార్ కార్డు వినియోగదారులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆధార్ కార్డులోని వివరాలను సవరించుకోవడానికి ఇకపై సేవా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా, ఇంట్లో నుంచే మార్పులు చేసుకునేందుకు వీలుగా ఒక కొత్త మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఫేస్ అథెంటికేషన్ టెక్నాలజీతో పనిచేసే ఈ యాప్ ద్వారా కీలకమైన వివరాలను సులభంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ కొత్త యాప్‌లో మొబైల్ నంబర్‌ను మార్చుకునే సదుపాయాన్ని యూఐడీఏఐ లైవ్ చేసింది. వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్‌లో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని, ఫేస్ అథెంటికేషన్ ద్వారా తమ గుర్తింపును ధ్రువీకరించుకోవాలి. ఆ తర్వాత రూ. 75 ఫీజు చెల్లించి కొత్త మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ కోసం రిక్వెస్ట్ పంపవచ్చు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత సుమారు 30 రోజుల్లోగా కొత్త నంబర్ ఆధార్‌తో లింక్ అవుతుంది. ప్రభుత్వ పథకాల నుంచి బ్యాంకు సేవల వరకు ఆధార్ కార్డు అత్యంత కీలకమైన గుర్తింపు పత్రంగా మారింది. అందుకే అందులోని పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోన్ నంబర్ వంటి వివరాలు కచ్చితంగా ఉండటం తప్పనిసరి. యూఐడీఏఐ ఈ కొత్త యాప్‌ను తీసుకొచ్చింది.

## నటుడు విజయ్ సభలో తుపాకీ కలకలం

**పుదుచ్చేరి, డిసెంబరు 9:** పుదుచ్చేరిలో నటుడు విజయ్ పార్టీ ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) బహిరంగ సభ వద్ద కలకలం రేగింది. సభా ప్రాంగణంలోకి తుపాకీతో ప్రవేశించేందుకు యత్నించిన ఓ వ్యక్తిని భద్రతా సిబ్బంది




అడ్డుకున్నారు. అతడిని పార్టీ శివగంగై జిల్లా కార్యదర్శి ప్రభుకు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న డేవిడ్‌గా గుర్తించారు. ఈ ఘటనతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషాదం తర్వాత విజయ్ నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ ఇదే కావడంతో పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎక్స్‌పో గ్రౌండ్‌లో జరుగుతున్న

ఈ సభకు పార్టీ అభ్యర్థన మేరకు కేవలం 5,000 మందిని మాత్రమే అనుమతించినట్లు సీనియర్ ఎస్పీ ఆర్. కలైవానన్ తెలిపారు.

## రైతుల ఉత్పత్తులు పెంచడానికి

# ఎఐ, డీప్ టెక్ సాంకేతికత




### పెట్టుబడులకు ఆవిష్కరణలు తోడైతే 3 ట్రిలియన్ ఎకానమీ సాధ్యం

### ప్రొడక్టివిటీ ఫర్ త్రీ ట్రిలియన్ ఎకానమీ చర్చా గోష్టిలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, డిసెంబరు9 ప్రభాతవార్త:** పెట్టుబడులకు ఆవిష్కరణలు తోడైతే 3 ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధ్యమవుతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రైతుల ఉత్పత్తులు పెంచుకునేందుకు ఏఐ, డీప్ టెక్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించునున్నట్టు తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా మంగళవారం ఏర్పాటుచేసిన క్యాపిటల్ అండ్ ప్రొడక్టివిటీ ఫర్ త్రీ ట్రిలియన్ డాలర్ ఎకానమీ చర్చా గోష్టిలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాబోయే 22 ఏళ్లలో నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం లెక్కిస్తే 16 రెట్లు ఆర్థిక వృద్ధిని సాధించాల్సి ఉంటుందన్నారు. తాము 'తెలంగాణ రైజింగ్-2047'ను ఆవిష్కరించామని, ఇది కేవలం ఒక పత్రం కాదని, ఇది తెలంగాణ భవిష్యత్తుకి ఇచ్చిన ప్రతిజ్ఞ అన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలపడం అనే మహత్తర లక్ష్యాన్ని నిర్ణయించుకున్నామన్నారు. ఎక్కువగా పనిచేస్తేనే 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను చేరుకోలేమని, మరిన్ని రోడ్లు, పెద్ద సంఖ్యలో భవనాలు నిర్మిస్తే సరిపోదన్నారు. ఈ విప్లవాత్మక వృద్ధిని సాధించాలంటే, మన ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రాథమిక సమీకరణాన్ని మార్చాల్సిందేనని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ప్రపంచం చాలా వేగంగా మారింది, డీప్‌టెక్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ యుగంలో 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనేది కేవలం కనీస అర్హత, అని అది ఒక బేస్‌లైన్ మాత్రమేనని అన్నారు. ఆసియాలో ఇన్నోవేషన్ క్యాపిటల్ కావాలంటే, 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుండి 'ఈజ్ ఆఫ్ ఇన్నోవేటింగ్' వైపు సాగాలన్నారు. మన విజన్ డాక్యుమెంట్ క్యూర్(అర్బన్), ప్యూర్ (పెరిఅర్బన్), రేర్(రూరల్) అనే స్పేషియల్ స్ట్రాటజీని ప్రతిపాదించామన్నారు. ఇంటర్నెట్ నుండి స్పేస్ ట్రావెల్ వరకుఅత్యంత పెద్ద బ్రేక్‌త్రూలు దశాబ్దాల పాటు లాభం లేకపోయినా, ఎవరైనా ఒక రిస్క్ తీసుకున్నప్పుడు మాత్రమే సాధ్యమయ్యాయి అని ప్రపంచ చరిత్ర చెబుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. రెగ్యులేటర్‌గా కాకుండా, రిస్క్‌ను పంచుకునే 'క్యాటలిస్ట్'గా మారడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ప్రజల కోసం రివార్డులు పొందే భాగస్వామిగా మారడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఉత్పాదకత వర్సెస్ ఉద్యోగాలు అనే పరస్పర విరుద్ధ భావ ఉత్పాదకత పెరుగుదల అంటే ఆటోమేషన్ వల్ల ఉద్యోగాలు తగ్గిపోతాయనే భయం ఉందన్నారు. దీన్ని ఎలా ఎదుర్కొంటామని ప్రశ్నించారు. ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించడంలో ప్రభుత్వ పాత్రఏమిటి? తాము 'స్లోమూవింగ్' వ్యవస్థగా విమర్శలు ఎదుర్కొంటున్నామన్నారు. అసలు ప్రభుత్వం దూరం గా ఉండాలా? లేక ఇన్నోవేషన్‌లో భాగస్వామి కావాలా?అనేది ప్రశ్నగా మారిందన్నారు. ఏఐ,డీప్‌టెక్ అంటే మనం ఎక్కువగా సాఫ్ట్‌వేర్‌ను మాత్రమే ఊహిస్తామని, కానీ మన విజన్‌లో రేర్(రూరల్) జోన్‌కు ముఖ్యస్థానంఉందన్నారు. డీప్‌టెక్ సైబరాబాద్‌లోనే కాకుండా, వరంగల్, నిజామాబాద్ రైతుల ఉత్పాదకత పెంచే 'బోరింగ్ ప్రాబ్లమ్స్'ను కూడా ఎలా పరిష్కరించేలా చేసుకోవాలి? ఈ రంగాల్లో క్యాపిటల్‌ను ఎలా ఆకర్షించాలి? అన్న అంశాలపై దృష్టి పెట్టాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సూచించారు. చర్చా గోష్టి లో సెంటర్ ఫర్ ఎనలైటికల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసన్న తంత్రి, యువ పారిశ్రామికవేత్త పరశురాం, ట్రాన్స్ కో సిఎండి కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి సొంతిల్లు ప్రభుత్వ సంకల్పం



### గృహ నిర్మాణ విధానం-2047 రూపకల్పన

### గ్లోబల్ సమ్మిట్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**హైదరాబాద్, డిసెంబరు9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఉన్నతమైన ప్రమాణాలతో నివసించేందుకు అనువైన సొంత ఇంటి వసతిని కల్పించాలన్నది ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అనువుగా ఉండే ధరల్లో ఇళ్ల నిర్మాణం ఉండేట్లుగా సమగ్ర విధాన రూపకల్పనకు తెలంగాణా రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047 చక్కటి వేదిక అని మంత్రి పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా రెండోరోజైన మంగళవారం 'అఫర్డ్ బుల్ హౌసింగ్ పాలసీ ఫర్ అర్బన్ ఫ్యూచర్-తెలంగాణ మోడల్ 2047' అనే అంశంపై జరిగిన సదస్సులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కీలక ఉపన్యాసం చేశారు. పెరుగుతున్న పట్టణీకరణతో పాటు, విస్తృతమవుతున్న గృహ అవసరాలను దృష్టిలో ఉంచుకుని దేశానికి ఆదర్శంగా ఉండేలా ఆర్థికంగా సాధ్యమైన, పర్యావరణ పరిరక్షణకు అనుగుణమైన, సాంకేతికత ఆధారిత అంశాలు ఉండేలా సమగ్రమైన గృహ నిర్మాణ పాలసీని రూపొందిస్తున్నామన్నారు. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించనున్న విధానాలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రోల్ మోడల్‌గా నిలుస్తాయనే విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఇప్పటివరకు అమలైన గృహ కార్యక్రమాల ద్వారా సాధించిన పురోగతిని వివరిస్తూ గతంలో ఇందిరమ్మ పథకం ద్వారా సుమారు 42 లక్షల ఇండ్లను నిర్మించగా, ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో సుమారు 3.5 లక్షల ఇళ్ల నిర్మాణాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని మంత్రి తెలిపారు. మధ్య తరగతి కుటుంబాల కోసం హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ తదితర సంస్థల ద్వారా సుమారు ఒక లక్ష ఇళ్లు నిర్మించినట్లు వివరించారు. అయినప్పటికీ రాష్ట్రంలో గృహాల డిమాండ్, సరఫరా మధ్య భారీ అంతరం ఉందని, ఈ అంతరాన్ని పూడ్చడానికి, వ్యక్తిగత పథకాలకు పరిమితం కాకుండా, ప్రభుత్వ లక్ష్యానికి మూలస్తంభం లాంటి తెలంగాణ 2047ను ఆదాయంతో సంబంధం లేకుండా ఒక సమగ్ర గృహ నిర్మాణ విధానాన్ని రూపొందిస్తున్నామని ప్రకటించారు.

పట్టణ ప్రాంతాల అవసరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, సమతుల్యతతో కూడిన "గృహ నిర్మాణ తెలంగాణ నమూనా 2047" వైపు చారిత్రక అడుగు వేస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ నమూనా తప్పనిసరిగా ఆర్థికంగా లాభదాయకంగా, సామాజికంగా సమ్మిళితంగా, పర్యావరణపరంగా బాధ్యతాయుతంగా, సాంకేతికత ఆధారితంగా ఉండాలని తమ ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగ్యస్వామ్యంతో ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలో పేద మధ్యతరగతి ప్రజల కోసం కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ తరహాలో ఇళ్ల ను నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నాము. తెలంగాణను మూడు ప్రధాన ప్రాంతాలుగా విభజించి వ్యూహాలను రూపొందించామని తెలిపారు. తెలంగాణ కోర్ అర్బన్ ప్రాంతం (టిసియుఆర్)మురికివాడల యథాస్థితి పునరాభివృద్ధి, ఐటీ కారిడార్లలో అందుబాటు అద్దె గృహ నిర్మాణం, రవాణా కారిడార్ల వెంబడి గృహాల ఏర్పాటు. పెరి-అర్బన్ ప్రాంతం (పియుఆర్)ప్లాన్డ్ టౌన్‌షిప్‌లు, భారత్ సిటీ వంటి గ్రీన్‌ఫీల్డ్ శాటిలైట్ టౌన్‌లు, పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికుల గృహవసతి, రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు (ఆర్‌వోఎస్) చిన్న/మధ్య తరహా టౌన్‌షిప్‌లు, పారిశ్రామిక పార్కులు, లాజి స్టిక్స్ హబ్‌లతో అనుసంధానించబడిన అద్దె/కార్మికుల గృహనిర్మాణం ప్రధాన వ్యూహాలుగా తయారుచేశామన్నారు. అన్నివర్గాల ఆకాంక్షలకు అనుగుణం గా సమగ్రమైన అఫర్డబుల్ హౌజింగ్ పాలసీ ఆవశ్యకత చాలా ఉన్నదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

కొత్తగా రూపొందించనున్న అఫర్డబుల్ హౌసింగ్ పాలసీలో ఇటీవల ప్రకటించిన క్యూర్, ప్యూర్, రేర్‌జోన్లకుఅనుగుణంగా అనుసరించాల్సిన విధానాలను నిర్దేశించనున్నామని మంత్రి వెల్ల డించారు. సెమినార్‌లో ప్రపంచ బ్యాంకు ప్రతినిధి అభిజిత్ శంకర్‌రే, రాంకీ సిఎ డి నంద కిషోర్, హడ్‌కోఎండి వి.సురేష్, క్రెడాయ్ ప్రెసిడెంట్ జి.రామ్‌రెడ్డి, ఏఎస్‌బిఎల్ సీఈఓ అజితేష్, సిబిఆర్‌ఈ ప్రతినిధి ప్రీతం మెహెరా పాల్గొన్నారు.

## గ్లోబల్ సమ్మిట్‌లో పోలీస్ స్టాల్‌ను సందర్శించిన డిజిపి




**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** నగర శివార్లలోని కందుకూరులో ఏర్పాటవుతున్న ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌లో పోలీసు శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌ను డిజిపి శివధర్ రెడ్డి మంగళవారం సందర్శించారు. సోమవారం ఈ స్టాల్ ఏర్పాటవడం తెలిసిందే. స్టాల్‌ను సందర్శించిన సందర్భంగా డిజిపి మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతల నిర్వహణకు సాంకేతిక విజ్ఞానం అవశ్యకతపై అవగాహన కలిగించేందుకు పోలీసు స్టాల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీసు విధుల్లో డ్రోన్లు కీలకపాత్ర వహిస్తున్నందున వాటి వినియోగాన్ని మరింత పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. భారీ స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తుండడంతో డ్రోన్ల వాడకం తప్పనిసరిగా మారిందని డిజిపి తెలిపారు. నేరాల నియంత్రణ, విఐపిల బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, తీవ్రవాద కార్యకలాపాలపై నిఘాకు డ్రోన్ల వాడకం అవసరంగా మారిందని డిజిపి తెలిపారు. పోలీసు వి ధుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం తప్పనిసరి చేస్తూ స్టాల్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దినందుకు అధికారులను డిజిపి అభినందించారు. భవి ష్యత్తులో డ్రోన్ల సహాయంతో భద్రతా చర్యలతో పాటు నిఘా వ్యవస్థను మరింత పటిష్టం చేస్తామని ఆయన అన్నారు. అనుమానాస్పద ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాలలో అతి తక్కువ సమయంలో డ్రోన్ల ద్వారా పరిస్థితులను చక్కదిద్ద వచ్చని డిజిపి తెలిపారు. కీలక కేసుల విచారణలో దర్యాప్తు అధికారులకు డ్రోన్ల ద్వారా ముందుగానే కచ్చితమైన సమాచారం అందుతుందని ఆయన తెలిపారు.

ఇదే సమయంలో సమ్మిట్‌లో ఏర్పాటు చేసిన క మాండ్ కంట్రోల్ సెంటర్‌ను, డ్రోన్ల పనితీరును కూడా డిజిపి పరిశీలించారు. సమ్మిట్ పరిసరాలలో పోలీసులకు సహకరించేందుకు పది డ్రోన్లను వా డినట్లు ఆయన తెలిపారు. రాబోయే సమ్మక్క, సారక్క జాతరలో పెద్ద సంఖ్యలో డ్రోన్లను వాడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతి భద్రతల అదనపు డిజి మహేష్ భగవత్ సహా ఇతర అధికారు లు వున్నారు. అనంతరం జరిగిన మరో కార్యక్ర మంలో డిజిపి సమ్మిట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసినమీడియా సెంటర్‌ను కూడా సందర్శించారు.

## భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలి

### ఇన్నోవేటివ్‌కి ప్రాధాన్యత కల్పిస్తాం

### సంక్షేమ శాఖల సెమినార్‌లో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్



**హైదరాబాద్, డిసెంబరు9 ప్రభాతవార్త:** ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తుందని రేపటి భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దాలంటే ఇప్పుడు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ కర్తవ్యమని సంక్షేమ శాఖల మంత్రులు ప్రకటించారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా తెలంగాణ రైజింగ్ విజన్ -2047లో సంక్షేమ శాఖలపై జరిగిన చర్చలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ పాల్గొన్నారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ శాఖ లపై ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ శాఖల విజన్ -2047లో మంచి విద్య, స్కిల్ డెవలప్మెంట్‌పై ప్రత్యేక ప్రణాళికల ద్వారా ముందుకు సాగుతున్నామన్నారు. తెలంగాణ ప్రజాపాలన ప్రభుత్వం విజన్- 2047లో 80శాతంకు పైగా ఉన్న జనాభా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమం లేకుండా అభివృద్ధి అనేది అసాధ్యమని భావిస్తుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మంచి నాణ్యమైన విద్య, నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం, రిజర్వేషన్స్ అమలు, ఉన్నత విద్య, విదేశీ విద్యలకు భవిష్యత్తులో అన్ని రకాల ప్రాధాన్యత ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న మేధావుల సలహాలు సూచనలు స్వీకరించి వాటిని కార్యాచరణలో అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పరిశ్రమలు ఐటి ఫార్మా టూరిజంలలో ఇన్ క్లూజివ్ గ్రోత్ కనబడేలా సంక్షేమ శాఖలకు ప్రాథమిక కల్పిస్తున్నారని, విద్యార్థులకు ఇన్నోవేటివ్‌కి ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. నాణ్యమైన విద్య అందించినప్పుడే ఆ సమాజం మరింత ఉన్నత శిఖరాలకు చేరుతుందన్నారు. ప్యానల్ డిస్కర్షన్‌లో అనితా రామచంద్రన్, విమెన్ అండ్ చైల్డ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ, రిటైర్డ్ ఐఏఎస్ రెడ్డి సుబ్రమణ్యం, ప్రొఫెసర్ సుఖదేవ్ తోరట్, మాజీ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌చైర్మన్, ప్రొఫెసర్ కాశీం, బుర్ర వెంకటేశం టీజీపీఎస్సీ చైర్మన్, ప్రొఫెసర్ సూర్య ధనుంజయ్, మహిళా యూనివర్సిటీ వీసీ పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీలో చిత్రపరిశ్రమకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం

### స్క్రిప్ట్‌తో వస్తే సినిమాలు పూర్తి చేసుకొని వెళ్లేలా ప్రోత్సహిస్తాం, చిరంజీవి, సురేశ్‌బాబు సహా సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ, ఫ్యూచర్ సిటీలో స్టూడియో నిర్మాణానికి ముందుకొచ్చిన అజయ్ దేవగణ్



మంగళవారం సినీప్రముఖులతో సమావేశమైన సిఎం రేవంత్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు9:** భారత్ ఫ్యూచర్ సిటీలో సినిమా స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమిట్‌లో భాగంగా సినీ ప్రముఖులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సెషన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నిర్మాతలు అల్లు అరవింద్, దగ్గుబాటి సురేష్ బాబు, ఎఫడిసి ఛైర్మన్ దిల్ రాజు, శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, నటులు జెనీలియా, అక్కినేని అమల, డైరెక్టర్ రాహుల్ రవిచంద్రన్, పలువురు తెలుగు, హిందీ ప్రముఖులు పాల్గొన్నారు. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని సినీ ప్రముఖులకు వివరించారు. 24 క్రాఫ్ట్స్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని వారికి సీఎం సూచించారు. స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు సీఎం రేవంత్‌రెడ్డిని తెలుగు అగ్ర కథానాయకుడు చిరంజీవి కలిశారు. ఆయన గ్లోబల్ సమిట్ వద్దకు హెలికాప్టర్‌లో వచ్చారు.

ఫ్యూచర్ సిటీలో సినిమా స్టూడియో నిర్మాణానికి బాలీవుడ్ నటుడు అజయ్ దేవగణ్ ముందుకు వచ్చారని కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ప్రపంచస్థాయి సినిమా స్టూడియో నిర్మాణానికి ప్రభుత్వంతో చర్చలు జరిపారని వెల్లడించారు. ఆలోచనలు, ఆవిష్కరణలతో వచ్చే వారిని తెలంగాణ ప్రభుత్వం సాదరంగా ఆహ్వానిస్తోందన్న మంత్రి కోమటిరెడ్డి చిత్ర పరిశ్రమ గురించి చర్చించేందుకు వచ్చిన సినీ ప్రముఖులకు ధన్యవాదాలు తెలిపారు.

## 2036 ఒలంపిక్స్‌లో ఎక్కువ పథకాలు సాధించడమే లక్ష్యం



### గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ ఒలంపిక్ గోల్డ్ క్వెస్ట్ సదస్సులో మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్, డిసెంబరు9 ప్రభాతవార్త:** 2036లో జరగనున్న ఒలంపిక్స్‌లో ఎక్కువ పథకాలను సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్టు క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. ఫ్యూచర్‌సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు తెలంగాణ ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్‌పై జరిగిన సదస్సులో మంత్రి వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రీడా విధానంలో సంస్కరణలు తీసుకొస్తూ క్రీడా పాలసీని ప్రకటించడం జరిగిందన్నారు. 2036 ఒలంపిక్స్‌లో, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణక్రీడాకారుల ప్రాతినిధ్యం పెంచే లక్ష్యంగా పాలసీని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. క్రీడాకారులు,పారిశ్రామికవేత్తలు ప్రభుత్వ పెద్దలతో కమిటీ సభ్యులుగా తెలంగాణ స్పోర్ట్స్ హబ్‌ను ఏర్పాటు చేశామని, తెలంగాణ క్రీడా వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా నిధుల సమీకరణ కోసం స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ ఫండ్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ అథారిటీని నూతనంగా ఏర్పాటు చేశామన్నారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ద్వారా పాఠశాల స్థాయి నుండే క్రీడా వ్యవస్థ బలోపేతానికి కృషిచేస్తున్నామని, బాలికలకు,పారా అథ్లెట్‌ల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్పోర్ట్స్ స్కూల్లోని క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు లౌబరో యూనివర్సిటీ, కొరియా నేషనల్ స్పోర్ట్ యూనివర్సిటీ వంటి సంస్థలను భాగస్వాములుగా చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో మినీ స్టేడియాలు, గ్రామాల్లో క్రీడా మైదానాల ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వెయ్యి ఎకరాల్లో శాటిలైట్ స్పోర్ట్స్ సిటీని ఏర్పాటు చేసి తద్వారా ఒలంపిక్, అంతర్జాతీయ స్థాయి క్రీడా ఈవెంట్లకు ఆతిథ్య కేంద్రంగా హైదరాబాదును తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని మంత్రి ప్రకటించారు. స్పోర్ట్స్ టెక్ స్టార్టప్‌లు టూరిజం లాంటివి అన్నీ టీ హబ్, టిఎస్ ఐపాస్ భాగస్వామ్యంతో ముందుకుసాగుతున్నాయన్నారు. అథ్లెట్‌ల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని, వారికోసం గ్రేడెడ్ ఇంటె న్సివ్‌లు, ఇన్సూరెన్సు, గురువందనం లాంటి స్కీములు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. క్రీడావ్యవస్థను బలోపేతం చేయడం కోసం కోచింగ్ మౌలిక సదుపాయాలు, ఇన్నోవేషన్ అథ్లెట్‌డెవలప్మెంట్ రంగాల్లో తోడ్పాటుకు భాగస్వాములు కావడానికి ఈ వేదిక ద్వారా ఆహ్వానిస్తున్నట్టు మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు. సదస్సులో మైనారిటీశాఖమంత్రి, ఇండియన్ క్రికెట్‌టీంమాజీ కెప్టెన్ అజారుద్దీన్, తెలంగాణ ఒలంపిక్‌అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏ.పీ జితేందర్ రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్, మాజీ క్రికెటర్లు అనిల్ కుంబ్లే, అంబటి రాయుడు, బ్యాడ్మింటన్ క్రీడాకారులు పుల్లెల గోపీచంద్, పీ.వీ సింధు, జ్వాలా గుత్తా, స్పోర్ట్స్ సీనియర్ జర్నలిస్ట్ బాలా మజుం దార్, స్పోర్ట్స్ హబ్ మెంబర్ వితాదాని పాల్గొన్నారు.



## అపోలో గ్రూప్ భారీ పెట్టుబడులకు సిద్ధం

### రానున్న మూడేళ్లలో రూ.1700 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఉపాసన ప్రకటన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు 9:** తెలంగాణలో ఆరోగ్య సంరక్షణ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు అపోలో గ్రూప్ ముందుకొచ్చింది. రాష్ట్రంలో రాబోయే మూడేళ్లలో రూ.1,700 కోట్ల భారీ పెట్టుబడి పెట్టనున్నట్లు ఆ సంస్థ సీఎస్ఆర్ వైస్ ఛైర్‌పర్సన్ ఉపాసన కొణిదెల ప్రకటించారు. ఈ పెట్టుబడి ద్వారా 24 వేలకు పైగా ఉద్యోగాలను సృష్టించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ మేరకు ఉపాసన తన సోషల్ మీడియా ఖాతాలో ఓ వీడియోను పోస్ట్ చేశారు. తెలంగాణలో ఆరోగ్య సంరక్షణకు తమ అపోలో కుటుంబం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, యువత సాధికారతే లక్ష్యంగా ఈ ఉద్యోగాల కల్పన ఉంటుందని ఆమె వివరించారు. తమ గ్రూప్‌కు చెందిన వెయ్యికి పైగా ఫార్మసీల ద్వారా ఇప్పటికే ఏటా 2,62,749 కుటుంబాలకు అండగా నిలుస్తున్నామని ఉపాసన తెలిపారు. ఈ కొత్త పెట్టుబడులతో రాష్ట్రంలో ఆరోగ్య సేవలను మరింత విస్తృతం చేయాలనేది తమ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. తాజా పెట్టుబడి ప్రకటనతో తెలంగాణ ఆరోగ్య రంగంలో మరిన్ని అవకాశాలు

## రైజింగ్ తెలంగాణ రోడ్ డెవలప్‌మెంట్‌కు పునాది

### అత్యాధునిక డ్రైపోర్ట్ ఏర్పాటు: మంత్రి కోమటి రెడ్డి



**హైదరాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా రైజింగ్ తెలంగాణ రోడ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌కు పునాది వేస్తున్నట్టు రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ల్యాండ్‌లాక్డ్ రాష్ట్రమని పరిమితిని అధిగమిస్తూ, అత్యాధునిక డ్రై పోర్ట్‌ను కూడా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రాన్ని బలమైన ఆర్థిక కేంద్రంగా మార్చడానికి ఇది కీలకంగా మారుతుందన్నారు. గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా మంగళవారం తెలంగాణ ఇంటిగ్రేటెడ్ టాన్స్‌ఫోర్ట్ అండ్ అర్బన్ రూరల్ కనెక్టివిటీ అనే అంశంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర మొత్తం సమగ్రంగా అభివృద్ధి చెందేలా అనేక కొత్త సంస్కరణలు, పెద్ద ప్రాజెక్టులు ప్రారంభించామన్నారు. వేగంగా పారిశ్రామికీకరణ జరగాలంటే కనెక్టివిటీ అన్ని వైపులా మెరుగుపడాలిలని మానవాభివృద్ధి సూచీలు పెరగాలని, ,భవిష్యత్తు మొబిలిటీకి సరిపోయే మౌలిక వసతులు రావాలని అందుకే అన్నీ కలిపి ఒక సమగ్ర వ్యవస్థను నిర్మిస్తున్నామన్నారు. రెండు తెలుగు రాష్ట్ర రాజధానులను కలిపే 8లేన్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పవిత్ర శ్రీశైలం దేవస్థానానికి ఎలివేటెడ్ కారిడార్‌వంటి ప్రాజెక్టులను కూడా తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటోందని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. ప్రతి పౌరుడికి ప్రపంచస్థాయి ఉచిత వైద్యం అందించడానికి టిమ్స్ నమూనాపై ఆధారంగా పలు మెగాహాస్పిటల్‌లను నిర్మిస్తున్నామన్నారు. చైనా, జపాన్, జర్మనీ, కొరియా, సింగపూర్ వంటి అభివృద్ధి చెందిన దేశాలను ఆదర్శంగా తీసుకుంటున్నామన్నారు. రోడ్లు, రైల్వేలు, విమాన మార్గాలు ఇవే రవాణా మొబిలిటీకి పునాదని. అందుకే అందరి చురుకైన సహకారం, భాగస్వామ్యం కోరుకుంటున్నట్టు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.

## గ్లోబల్ సమ్మిట్‌కు నేడు పాఠశాలల విద్యార్థులు

**హైదరాబాద్, డిసెంబరు 9ప్రభాతవార్త!** గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా నేడు(బుధవారం) గోబల్ సమ్మిట్‌కు ఎంపిక చేసిన పాఠశాలల విద్యార్థులను అనుమతించనున్నారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సందర్శించడానికి ప్రత్యేకంగా ఎంపిక చేసిన కొన్ని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు మాత్రమే అనుమతిస్తున్నట్లు ప్రభుత్వం తెలిపింది. కేవలం ఎంపిక చేసిన ఆయా పాఠశాలల విద్యార్థులకు మాత్రమే నేడు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు అనుమతిస్తున్నట్లు తెలిపారు. గురువారం నుండి మిగిలిన రోజుల్లో ఎవరెవరికి ప్రవేశఉంటుందనే విషయమై నేడు ప్రకటించనున్నట్టు ప్రభుత్వం ప్రకటనలో తెలిపింది.

## బ్లూ గ్రీన్ ఎకానమీ క్యాపిటల్‌గా తెలంగాణ

### భావితరాల కోసమే మూసీ ప్రక్షాళనకు శ్రీకారం

### సమ్మిట్ చర్చా గోష్ఠిలో మంత్రి శ్రీధర్ బాబు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు 9:** తెలంగాణను బ్లూ గ్రీన్ ఎకానమీ క్యాపిటల్‌గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా ఓ వైపు బ్లూ, గ్రీన్ ఎకానమీకి ఊతమిచ్చేలా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తూనే మరోవైపు మూసీ పునరుజ్జీవనం, హైడ్రా, నెట్ జీరో సిటీ భారత్ ఫ్యూచర్ సిటీ లాంటి దార్శనికతతో కూడిన విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టామన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో భాగంగా రెండో రోజు(మంగళవారం) మూసీ పునరుజ్జీవనం బ్లూ-గ్రీన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఇన్ హైదరాబాద్ అనే అంశంపై నిర్వహించిన చర్చాగోష్ఠిలో ఆయన పాల్గొన్నారు. కేవలం మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తేనే సరిపోదని, ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు, పర్యావరణాన్ని కూడా అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. అందుకోసం ప్రభుత్వాలు అప్పుడప్పుడు కొన్ని కఠిన నిర్ణయాలను కూడా తీసుకోవాల్సి వస్తుందన్నారు. భావితరాల కోసమే కాలుష్యంతో కంపు కొడుతున్న మూసీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామన్నారు. గోదావరి నీటిని మూసీకి తరలించి గొప్ప జీవనదిగా మార్చేలా బృహత్తర ప్రణాళికలు రూపొందించామన్నారు. చెరువులు, కుంటలను కబ్జా కోరల్లో నుంచి రక్షి ంచి వాటికి పునరుజ్జీవనం కల్పిం చాలనే సంకల్పంతోనే హైడ్రాకు శ్రీకారం చుట్టామన్నారు. మొదట్లో హైడ్రాపై అను మానాలు వ్యక్తం చేసిన వారే ఇప్పుడు మమ్మల్ని అభినందిస్తున్నారన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలిచేలా అర్బన్ ఫారెస్ట్ బ్లాకులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. "కొత్వాల్ గూడ"లో 85 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఎకో పార్కు అరుదైన 19 రకాలకు చెందిన 8 వేల పక్షులకు ఆవాసంగా మారిందన్నారు. విజన్ 2047 డాక్యుమెంట్ లో "బ్లూ గ్రీన్ ఎకానమీ"కి అత్యంత ప్రాధాన్యం ఇచ్చామన్నారు.

# 5.75 లక్షల కోట్లు దాటిన పెట్టుబడులు

**రెండో రోజునా రంగంలోకి భారీ ప్రాజెక్టులు**

**ఫుడ్‌ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఫార్మా సెక్టార్‌లో అధికం**

**పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల పెట్టుబడులు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు 9:** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి.వారితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడ నున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఇప్పటి వరకు(మొదటి రోజు రూ.2,43,000కోట్లు) రెండు రోజులు కలిపి రూ.5లక్షల 75వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. 2వ రోజు కుదిరిన ఎంఓయుల ప్రకారం విద్యుత్ రంగంలో రూ.3,24,698 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ఇన్‌ఫ్రాకీ డిసి పార్క్స్ 150 ఎకరాల్లో 1 గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టేందుకు రూ.70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది. జెసికె ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్ల పెట్టుబడితో పెద్ద స్థాయి డేటా సెంటర్ల నిర్మాణం చేపడుతోంది. దీంతో సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఏజీపీ గ్రూప్ మొత్తం రూ.6,750 కోట్ల పెట్టుబడితో 1 గిగా వాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన-అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ.3,500 కోట్ల కొత్త పెట్టుబడి ప్రకటించింది. గత పెట్టుబడితో కలిపి మొత్తం రూ.4 వేల కోట్లు అవుతుంది. 3 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి.ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అధునాతన ఆహారం-వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. దీంతో 800 పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. స్థిర వ్యవసాయానికి అవసరమైన పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ.200కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు.విబెరేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్-డ్రైడ్ కాఫీ ప్లాంట్ స్థాపనకు రూ.1,100కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా వెయ్యి మంది వరకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే యూనిట్ ద్వారా వెయ్యిమందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ సేవల విస్తరణలో కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది.ఆర్సీ సీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 1,600 కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. పర్ల్యూ గ్రూప్ 50 మెగావాట్ల సామర్థ్యం గల గ్లోబల్ కెపాసిటీ, ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది. అరబిందో ఫార్మా రూ.2వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు. హెటిరో సంస్థ మందుల తయారీ యూనిట్ల విస్తరణకు రూ.1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9వేలకి పైగా ప్రత్యక్ష-పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు. గ్రాన్యూల్స్ ఇండియా రూ.1,200కోట్ల పెట్టుబడితో 2,500-3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. భారత్ బయోటెక్ రూ.1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల కోసం ఆధునిక కేంద్రంఏర్పాటు చేస్తోంది. దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఆహార-పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా 300మందికి ఉద్యోగావ కాశాలు రానున్నాయి. ఆక్వెలాన్ నెక్సస్ లిమిటెడ్ తెలంగాణలో క్లీన్ ఎనర్జీ ఆధారంగా 50 మెగావాట్ల నెట్ జీరో ఉద్గారాల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది.

ఫుడ్ లింక్ ఎఫ్అండ్‌బీ హోల్డింగ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్–రూ.3,000 కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది. డ్రీమ్‌వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్– రూ.1,000 కోట్లతో నిర్మించనున్నారు. సారస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.1,000 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అట్మాస్ఫియర్ కోర్ హోటల్స్ (మాల్దీవులు) – రూ.800 కోట్లు, కేఈఐ గ్రూప్ (కామినేని గ్రూప్) – రూ.200 కోట్లు, పోలిన్ గ్రూప్ (టర్కీ), మల్టీవర్స్ హోటల్స్ – రూ.300 కోట్లు, ఫ్లుడ్రా ఇండియా (స్పెయిన్) – రూ.300 కోట్లు, శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ – రూ.300 కోట్లు, రిధిరా గ్రూప్ – రూ.120 కోట్లు,సలామ్ నమస్తే దోసా హట్ (ఆస్ట్రేలియా), విశాఖ రిక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ – రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ యానిమేషన్ – ఐఫా ఉత్సవం, ఏథెన్స్ ఈవెంట్ల భాగస్వామ్యం ద్వారా రాష్ట్రానికి రూ.550–600 కోట్ల ఆర్థిక లాభం చేకూరనుంది. టిడబ్ల్యూఐ గ్రూప్ ప్రపంచంలోనే తొలి ప్లగ్‌ఇన్ హైబ్రిడ్ మోటార్‌బైక్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏర్పాటు. రూ.1,100 కోట్ల పెట్టుబడితో 500 మందికి ఉద్యోగాల కల్పన అవకాశాలు రానున్నాయి.మహీంద్రా అండ్ మహీంద్ర జహీరాబాద్ యూనిట్ విస్తరణకు నాలుగేళ్లలో రూ.500కోట్లకు పైగా పెట్టుబడికిముందుకొచ్చింది. ఇండియా ఎక్స్ ట్రీమ్ అడ్వెంచర్ 20 ఎకరాల్లో ఎక్స్ ట్రీమ్ స్పోర్ట్స్, అడ్వెంచర్, ఈ స్పోర్ట్స్ అరేనా. మొత్తంగా రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టింది.బయోవరం టిష్యూ ఇంజినీరింగ్, రెజెనరేటివ్ మెడిసిన్, సెల్–జీన్ థెరపీకి ప్రత్యేక కేంద్రం రూ. 250 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది.జ్యూరిక్ ఇన్సూరెన్స్ ఇండియాలో తొలి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (బిదిది) కోసం హైదరాబాద్‌ను ఎంపిక చేసుకుంది. మూడేండ్లలో దశలవారీగా విస్తరించనున్నారు. కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ (దిఐదిది) తమ తొలి భారతీయ బిదిదిని హైదరాబాద్‌లో స్థాపించనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇంజినీరింగ్–సైబర్ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పేర్కొంది.మాక్సిమస్ (అమెరికా) గ్లోబల్ పబ్లిక్ సెక్టార్ టెక్నాలజీ–ఆపరేషన్స్ హబ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. జీఎంఆర్ స్పోర్ట్స్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా శాటిలైట్ స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి చేయనున్నారు. అనలాగ్ ఏఐ (అలెక్స్ కిప్‌మాన్) హైదరాబాద్‌లో గ్లోబల్ పరిశోధన–ప్రోటోటైపింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది.ఆల్ట్ మిన్ బ్యాటరీ ముడి పదార్థాల తయారీ కేంద్రం ప్రతిపాదించారు.అజయ్ దేవగన్ ఫిల్మ్ స్టూడియో లో స్టూడియోలు, వీఎఫ్ ఎక్స్, వర్క్ షాప్‌లు వంటి ఫిల్మ్ ఎకోసిస్టమ్‌ను పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. దీంతో యువతకు ఉపాధి అవకాశాలు పెరగనున్నాయి.

తెలంగాణ– యూఏఈ– ఆఫ్రికా పెట్టుబడి భాగస్వామ్యాల కోసం చర్చించారు. బహుళరంగ పెట్టుబడి డెస్క్ ఏర్పాటుకు ఎంఓయూ చేసుకునేందుకు పరిశీలించారు. బ్లాక్‌స్టోన్ ఆసియా డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ పార్కులు, కమర్షియల్ స్పేస్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. సత్త్వ గ్రూప్ సమగ్ర పట్టణ అభివృద్ధి, స్టూడెంట్– సీనియర్ లివింగ్ ప్రాజెక్టులపై చర్చించారు.బ్రిగేడ్ గ్రూప్ సమగ్ర టౌన్‌షిప్ ప్రతిపాదనపై చర్చ. ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్‌పై ప్రభుత్వం ఆసక్తి కనబరిచింది. సుమధుర గ్రూప్ కొత్త టౌన్‌షిప్, మధ్యతరగతి నివాస సముదాయాల ప్రతిపాదించారు. విజ్జీ హోల్డింగ్స్ మల్టీ–ఒమిక్స్, డిజిటల్ ట్విన్, ప్రిసిషన్ హెల్త్ పరిశోధన కోసం ఆధునిక కేంద్రం ప్రతిపాదించారు.



దివ్యాంగ వృద్ధురాలి సమస్యను అడిగి తెలుసుకుంటున్న చిన్నారెడ్డి

## ప్రజావాణికి 336 దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట), డిసెంబరు 9,ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 336 దరఖాస్తులు అందాయి, వాటిలో పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 102 దరఖాస్తులు,రెవెన్యూ శాఖకు సంబంధించి 29దరఖాస్తులు,ఇందిరమ్మ ఇండ్లకోసం 136దరఖాస్తులు, మున్సిపల్‌శాఖకు సంబంధించి 15దరఖాస్తులు,ప్రవాసీ ప్రజావాణీకి 3దరఖాస్తులు వచ్చాయి.ఇతర శాఖలకు సంబంధించి 51దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

సీఎం ప్రజావాణీ ఇంచార్జి ,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి ,స్టేట్‌నోడల్ అధికారి దివ్య దేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజలసమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలు పరిష్కరించారు.

## రూ.200కోట్ల ఆస్తి వివాదమే రియల్టర్ వెంకటరత్నం హత్యకు కారణం

**హైదరాబాద్ (జవహర్‌నగర్), డిసెంబరు 9 ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా జవహర్‌నగర్ పరిధిలో జరిగిన రియల్టర్ వెంకటరత్నం హత్యకు భారీ స్థాయి ఆస్తి వివాదమే కేంద్రబిందువుగా నిలిచిందని దర్యాప్తు ద్వారా వెల్లడైంది. దాదాపు 200 కోట్ల విలువ చేసే భూములపై నెలకొన్న స్వామ్య హక్కుల గొడవ, పాత వైరం, ప్రతీకార భావం కలిసి ఈ హత్యకు దారితీశాయని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. ధూల్‌పేటకు చెందిన సుధేశ్ సింగ్ కారు డ్రైవర్‌గా 1996లో పనిచేసిన వెంకటరత్నం, 2000లో పోలీసులకు అప్రూవర్‌గా మారిన తరువాత సుధేశ్ సింగ్ ఎన్‌కౌంటర్‌కు కారణమయ్యాడని ప్రచారంలో ఉంది. ఆ సంఘటన తరువాత అనంత్యక్రియలకు వెళ్లకుండానే అతను సింగ్ కుటుంబం నుంచి దూరంగా ఉండి ప్రాంతాలు మార్చుకుంటూ జీవితం కొనసాగించాడు.ఈ వ్యవధిలో సుధేశ్ సింగ్ నమ్మకంతో అప్పటి ఖరీదైన నానక్రాంగూడ, ఖాజాగూడ, కొల్లూరు, గచ్చిబౌలి తదితర ప్రాంతాల్లో ఉన్న పదుల సంఖ్యలో భూములను వెంకటరత్నం పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించినట్టు విచారణలో తెలిసింది. ప్రస్తుతం వాటి విలువ ..200 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఇటీవల సుధేశ్ సింగ్‌కు సంబంధించిన భూములలో ఒకటి బ్యాంక్ ఆక్షన్‌కు వెళ్లడంతో చందన్ సింగ్ (సుధేశ్ సింగ్ కుమారుడు) ఆ వ్యవహారంపై విచారణ చేపట్టాడు. ఆ ఆస్తి పత్రాలు వెంకటరత్నం పేరుమీద ఉండటం, తన తండ్రి ఎన్‌కౌంటర్‌కు ఆయన సమాచారం కారణమని తెలుసుకోవడంతో చందన్ సింగ్ అతనిపై తీవ్రమైన అసహనం పెంచుకున్నాడు. తన తండ్రి ఆస్తులన్నీ తిరిగి ఇవ్వాలని చందన్ సింగ్ అడగడంతో ఇద్దరి మధ్య ఘర్షణ ఎక్కువైంది. "నీ తండ్రిని ఎలా చేయించానో.. నిన్ను కూడా అదే పరిస్థితి చేస్తా" అని వెంకటరత్నం బెదిరించడంతో పరిస్థితి మరింత విషమించినట్టు సమాచారం. వెంకటరత్నం కదలికలను గమనించేందుకు చందన్ సింగ్ మరో నలుగురితో కలిసి పథకం రచించాడు. ఏడు నెలలుగా సాకేత్ కాలనీలో నివసిస్తున్నట్లు తెలుసుకుని, దాదాపు 15 రోజుల పాటు స్విగ్గీ, జొమాటో బాయ్స్ వేషంలో ఉదయం నుంచి రాత్రి వరకు రెక్కీ చేశారు.ఉదయం 7.30 గంటలకు వెంకటరత్నం పిల్లలను స్కూలుకు వదిలి ఒంటరిగా తిరిగి వస్తాడని గుర్తించి ఉదయం వెంకటరత్నం ఇంటికి చేరుకున్న సమయంలో, ముందే వేచిచూసిన ఐదుగురు దుండగులు అతనిపై దాడి చేశారు. కత్తులతో నరకడమే కాకుండా తుపాకీతో కాల్చి అక్కడికక్కడే హత్య చేశారు. దాడి అనంతరం నిందితులు షాయినాత్ గంజ్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయినట్టు సమాచారం వచ్చినా, రాచకొండ పోలీసులు మాత్రం దీనిని అధికారికంగా ధ్రువీకరించలేదు. ప్రస్తుతం నిందితులు పరారీలోనే ఉన్నారని తెలుస్తోంది. పూర్తి వివరాలు ఒకటి రెండు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉంది.

# వన్డే సిరీస్‌లో టీమిండియా బోణీ

**74 పరుగులకే కుప్పకూలిన దక్షిణాఫ్రికా**

**101 పరుగుల తేడాతో భారత్ విక్టరీ**





**కటక్, డిసెంబరు 9:** వన్డే సిరీస్ విజయోత్సాహాన్ని టీ20లోనూ కొనసాగిస్తూ ఘనంగా బోణీ కొట్టింది భారత్. కటక్ స్టేడియంలో దక్షిణాఫ్రికాను 101 పరుగుల తేడాతో చిత్తుచిత్తుగా ఓడించింది. హార్దిక్ పాండ్యా(59 నాటౌట్, 116) ఆల్‌రౌండ్ షోకు అక్షర్ పటేల్(23, 27) మెరుపులు తోడవ్వగా సఫారీ టీమ్ 74కే ఆలౌటయ్యింది. పొట్టి క్రికెట్‌లో ప్రొటీస్‌కు ఇదే అత్యల్ప స్కోర్ కావడం విశేషం. టీ20ల్లో తమకు తిరుగులేదని నిరూపించిన సూర్యకుమార్ బృందం ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. టీ20 ప్రపంచకప్ ఛాంపియన్ భారత జట్టు జోరు కొనసాగుతోంది. ఇటీవలే ఆస్ట్రేలియా గడ్డపై సిరీస్ గెలుపొందిన సూర్యకుమార్ సేన స్వదేశంలోనూ వేట మొదలెట్టింది. మంగళవారం బరాబతి స్టేడియంలో దక్షిణాఫ్రికాను బెంబేలెత్తించిన టీమిండియా 101 పరుగుల తేడాతో జయకేతనం ఎగురవేసింది. ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టిన భారత్ 12.3 ఓవర్లలోనే మ్యాచ్ ముగించి సిరీస్‌లోముందంజ వేసింది. అర్ష్‌దీప్ మొదలెట్టగా కటక్ బరాబతి స్టేడియంలో భారీ స్కోర్ చేసిన భారత జట్టు ప్రత్యర్థిని వణికించింది. తొలి ఓవర్లోనే వికెట్ తీసిన పేసర్ అర్ష్‌దీప్ సింగ్(214) తన రెండో ఓవర్లోనూ వికెట్ అందించాడు. ఫామ్‌లో ఉన్న క్వింటన్ డికాక్(0)ను డకౌట్ చేశాడు అర్ష్‌దీప్. డికాక్ ఆడిన బంతి ఎడ్జ్ తీసుకోగా స్లిప్‌లో అభిషేక్ క్యాచ్ అందుకున్నాడు. అనంతరం రెండు ఫోర్లు బాదిన ట్రిస్టన్ స్టబ్స్(14)ను సైతం ఔట్ చేసి సఫారీలను దెబ్బతీశాడీ యంగ్‌స్టర్. 16 పరుగులకే రెండు బిగ్ వికెట్లు కోల్పోయింది సఫారీ జట్టు. అంతకుముందు బుమ్రా ఓవర్లో మర్క్‌రమ్(14)కు లైఫ్ లభించింది. అతడు సిక్సర్ కొట్టాలనుకున్న బంతిని బౌండరీ వద్ద శివం దూబే పైకెగిరి అందుకొని రోప్ తగిలేలోపు బయటకు విసిరేశాడు. స్టబ్స్ వికెట్ పడడంతో క్రీజులోకి వచ్చిన డెవాల్డ్ బ్రెవిస్ (22) తనస్టయిల్లో చెలరేగాడు. వరుణ్ చక్రవర్తి ఓవర్లో 4,6 బాదిన బ్రెవిస్ స్కోర్ 40 దాటించాడు. ఆరో ఓవర్లో తొలి బంతికే మర్క్‌రమ్ లెగ్ స్టంప్‌ను ఎగరేశాడు అక్షర్ పటేల్. పవర్ ప్లేలో 3 వికెట్ల నష్టానికి సఫారీ టీమ్ 45 రన్స్ చేసింది. పాండ్యా మొదటి బంతికే డెవిడ్ మిల్లర్(1)ను డొనోవాన్ ఫెరీరా(5)ను వరుణ్ ఔట్ చేయగా 50కే ఐదు వికెట్లు కోల్పోయింది. తన ఓవరలో సిక్సర్ బాదిన మార్కో యాన్సెన్‌ను వరుణ్ బౌల్డ్ చేయగా మ్యాచ్ పూర్తిగా టీమిండియా చేతుల్లోకి వచ్చింది. బుమ్రా ఓవర్లో బ్రెవిస్ మిడాన్‌లో సూర్యకు దొరికిపోగా సఫారీల ఓటమి ఖాయమైంది. చివరి బ్యాటర్ మహారాజ్‌ను దూబే ఔట్ చేయగా సఫారీ టీమ్ 74కే కుప్పకూలింది. పునరాగమనం మ్యాచ్‌లో హార్దిక్ పాండ్యా(59 నాటౌట్) రెచ్చిపోయాడు. తొలి టీ20లో దక్షిణాఫ్రికాపై చెలరేగాడు. క్రీజులోకి వచ్చీరాగానే ఈ ఆల్‌రౌండర్ ఫోర్లు, సిక్సర్లు బాదేయగా టీమిండియా భారీస్కోర్ చేసింది. పవర్ ప్లేలో లుంగి ఎంగిడి(331) విజృంభణతో కష్టాల్లో పడిన జట్టును ఓపెనర్ అభిషేక్ శర్మ(17), తిలక్ వర్మ(26)లు ఆదుకున్నారు. వీరిద్దరి తర్వాత అక్షర్ పటేల్(23) జతగా పాండ్యా చితక్కొట్టాడు. చివరి ఓవర్లో 12 రన్స్ పిండుకోవడంతో ప్రత్యర్థికి 176 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది టీమిండియా.

## పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలన్నదే మా ఆకాంక్ష

### గ్లోబల్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో సిఎం రేవంత్ ప్రసంగం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్9:** తెలంగాణ మట్టికి గొప్ప చైతన్యం ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. జల్, జంగిల్, జమీన్ అని కొమురం భీమ్ పోరాడిన గడ్డ ఇది భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం సాయుధ రైతాంగ పోరాటంలో ఎంతో మంది నేలకొరిగిన చరిత్ర ఈ ప్రాంతానిదని తెలిపారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ముగింపు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం తెలంగాణ ఎదురుచూస్తోంది తెలంగా ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు అందించేందుకు తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను తీసుకొచ్చామని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్ ను రూపొందించాం ఇది నాలుగు గోడల మధ్య కూర్చుని తయారు చేసింది కాదు.. నాలుగు కోట్ల ప్రజల అభిప్రాయాలు తీసుకుని తయారు చేసిందని వివరించారు. ఆనాడు ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు జవహర్ లాల్ నెహ్రూ ప్రాధాన్యత ఇచ్చారు. ఇప్పుడు మేం ఎడ్యుకేషన్, ఇరిగేషన్, కమ్యూనికేషన్ నినాదంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. పేదరిక నిర్మూలన, నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి అందించాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం పేదలకు సంక్షేమ ఫలాలు అందించాలన్నదే మా ఆకాంక్ష అని పేర్కొన్నారు. కొందరికి పేదరికం ఎక్స్‌కర్షన్ లాంటిది.. కానీ నాకు పేదరికం ఏంటో తెలుసు నేను గ్రామీణ ప్రాంతం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోచదువుకుని వచ్చా.. నాకు పేదలు, దళితులు, ఆదివాసీలతో మంచి అనుబంధం ఉందన్నారు. పేదల కష్టాలు తెలిసినవాడిగా ప్రతీ పేదవాడికి సంక్షేమం అందించాలన్నదే నా తపన అని పేర్కొన్నారు.పేదలు,రైతుల చుట్టే నా ఆలోచనలు తిరుగుతాయన్నారు. విద్యార్థి దశలోనే కులవివక్షను నిర్మూలించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ,ఓసీ, మైనార్టీలకు ఒకే చోట విద్యను అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ఇది మేం ఖర్చుగా భావించడంలేదు.. ఇది తెలంగాణ భవిష్యత్ కు పెట్టుబడిగా భావిస్తున్నామన్నారు, నాణ్యమైన విద్య, స్కిల్స్ లేకపోవడంతో నిరుద్యోగం పెరుగుతోంది అందుకే యువతలో నైపుణ్యం పెంపొందించేందుకు స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఒలంపిక్స్ లక్ష్యంగా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నాం అట్టడుగు వర్గాల, పేదల అభివృద్ధి కోసమే ఈ తెలంగాణ రైజింగ్2047 విజన్ డాక్యుమెంట్ అని పేర్కొన్నారు. చైనా,జపాన్,దక్షిణ కొరియా,సింగపూర్ మాకు రోల్ మోడల్స్,అభివృద్ధిలో వాటితో పోటీ పడతామన్నారు.

## విజన్ డాక్యుమెంట్ సకల వర్గాల సమష్టి కృషి, తెలంగాణ జీవ పత్రం: డిప్యూటీ సిఎం భట్టి

**ప్రభాతవార్తప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్9:** తెలంగాణ రైజింగ్ 2047 విజన్ రూపకల్పన ఇది కొద్ది మంది గదిలో కూర్చొని చేసిన పని కాదు, విస్తృతమైన, వైవిధ్యమైన వర్గాల జ్ఞానం, ఆశయాలు కలిసిన సమిష్టి సృష్టి, ఈ విజన్ పత్రం ఒక శాఖ పని కాదు, ఒక నిపుణుల బృందం రాసింది కాదు. నెలల తరబడి ఫీల్డ్ పర్యటనలు, ప్రజా చర్చలు, స్థానికుల అభిప్రాయాలు ఇవన్నీ కలసి రూపొందిన జీవ పత్రం ఇది అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

గ్లోబల్ సమ్మిట్ ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతూరాష్ట్ర మంత్రులు లక్ష్యాన్ని స్పష్టంగా చెప్పారు,అధికారులు భూమ్మీదున్న వాస్తవాలను తీసుకొచ్చారు,చింతన నాయకులు, విద్యావేత్తలు మేధోపరమైన లోతు అంశాలను జోడించారు, అత్యంత ముఖ్యంగా రైతులు, యువత, వ్యాపారులు, కూలీలు వేలా దిగా తమ భవిష్యత్తు గురించి ఆశలు, సూచనలు పంచుకున్నారు అని పేర్కొన్నారు.

అలాగే ఈ పత్రాన్ని తుది రూపంలోకి తీసుకురావడంలో సహకరించిన నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు డా. సుమన్ బెర్రీకి, సీఈఓకి, నీతిఆయోగ్ అధికారు లకు,అలాగే ఈ పత్రాన్ని మెరుగుపర్చ డంలో ఎంతో కృషిచేసిన ఐఎస్బీ డీన్ మదన్ బృందానికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు పేర్కొన్నారు.

## భారత్ ఫ్యూచర్ సిటీతో 13 లక్షల మందికి ఉద్యోగాలు: మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్, డిసెంబరు 9 ప్రభాతవార్త:** దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే ప్రపంచ స్థాయి నగరంగా భారత్ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయనున్నట్టు ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. అద్భుతమైన మౌలిక వసతులతో ఏర్పాటయ్యే ఈ నగరాన్ని 13,500 ఎకరాలల్లో జీరో కార్బన్ సిటీగా రూపొందించనున్నట్టు తెలిపారు. 'భారత్ ఫ్యూచర్ సిటీ, యాజ్ ఏ మ్యాగ్నెట్ ఫర్ 3 ట్రిలియన్ డాలర్స్ తెలంగాణా' అనే అంశంపై ప్రభుత్వ ప్రణాళికలు అనే అంశంపై మంగవారం గ్లోబల్ సమ్మిట్‌లో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. భారత్ ఫ్యూచర్ సిటీని ఆరు అర్బన్ జిల్లాలుగా అభివృద్ధి చేయనున్నట్టు మంత్రి తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హెల్త్ సిటీ, ఎంటర్ టెయిన్ మెంట్, క్రీడలు, డేటా సెంటర్స్, అంతర్జాతీయ స్థాయి ఉన్నత విద్యా సంస్థల జిల్లాలుగా మొత్తం ఆరింటిని నెలకొల్పనున్నట్టు శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. అక్కడ ఏర్పాటయ్యే వివిధ పరిశోధన సంస్థలు, గ్రీన్ ఫార్మా, మ్యాన్యుఫాక్చరింగ్, ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ల ద్వారా మొత్తం 13 లక్షల మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. 9 లక్షల జనాభా కోసం నివాస గృహాల సముదాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. నిర్మాణ రంగంలో ఉన్నవారు వాటిని అభివృద్ధి చేస్తారని తెలిపారు. మరో నెల రోజుల్లో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని మంత్రి తెలిపారు. డేటా సెంటర్ల కోసం 400 ఎకరాలు కేటాయిస్తున్నా మని, వచ్చే ఏడాది ఫిబ్రవరి చివరలో ఇక్కడ నిర్మాణాలు మొదలవుతాయన్నారు. ఎంటర్ టెయిన్ మెంట్ జోన్ (డిస్ట్రిక్ట్)లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన కన్‌వెన్షన్ సెంటర్లు ఏర్పాటు చేస్తామన్నారు. అడ్వెంచర్ కేంద్రాలు, స్టార్ హోటళ్లు నిర్మిస్తామని చెప్పారు. ఫ్యూచర్ సిటీ అంతా ఒక ఆర్కిటెక్చరల్ అద్భుతంగా నిలుస్తుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. భవిష్యత్తు అవసరాలకు సరిపోయే అత్యాధునిక రవాణా వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు.

## కెసిఆర్ దీక్ష లేకపోతే తెలంగాణ ప్రకటనే రాదు

**తెలంగాణ భవన్‌లో విజయ్‌దివస్**

**మాజీ మంత్రి హరీశ్‌రావు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్9:** కేసీఆర్ దీక్ష ఫలితంగానే డిసెంబర్ 9 ప్రకటన వచ్చిందని బిఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. కేసీఆర్ దీక్షనే లేకపోతే డిసెంబర్ 9 అర్ధరాత్రి చిదంబరం ప్రకటన వచ్చేదా అని ప్రశ్నించారు. దీక్ష చేయకపోతే ఢిల్లీ దిగి వచ్చేదా అని నిలదీశారు. కేసీఆర్ దీక్ష, అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అన్నారు. కేసీఆర్ అంటే పోరాటం.. కేసీఆర్ అంటే త్యాగం అని, రేవంత్ అంటే వెన్నుపోటు.. రేవంత్ అంటే ద్రోహం అని ధ్వజమెత్తారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర అంటూ రాస్తే రేవంత్‌కు ఉన్న స్థానం ద్రోహం, వెన్నుపోటు అని వ్యాఖ్యానించారు. మంగళవారం. తెలంగాణ భవన్‌లో విజయ్ దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హరీశ్ రావు తెలంగాణ తల్లివిగ్రహానికి పాలాభిషేకం చేశారు. అంబేద్కర్,ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## భారత్‌లో మైక్రోసాఫ్ట్ రూ.1.5 లక్షల కోట్ల పెట్టుబడులు

**ప్రధాని మోడీని కలిసిన ఫొటో షేర్‌చేసిన సిఇఒ సత్యా నాదెళ్ల**

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:**టెక్‌దిగ్గజం మైక్రోసాఫ్ట్ భారత్‌లో 17.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెడుతున్నట్లు సంస్థ సిఇఒ సత్యనాదెళ్ల ప్రకటించారు. భారత కరెన్సీలో ఈ విలువలు రూ.1.5 లక్షలకోట్లకుపైగాఉంటుంది. భారత్‌లో కృత్రిమ మేథ మౌలికవనరుల కల్పనకోసం భారీ ఎత్తున పెట్టుబడులు పెడుతున్న మైక్రోసాఫ్ట్ వచ్చే నాలుగేళ్లలో ఎఐ ఆధారిత టెక్నాలజీ వృద్ధికి ఈ నిధులు వినియోగిస్తామని ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోడీని కలిసిన ఫొటోను సోషల్‌మీడియా లో షేర్‌చేసిన ఫొటోతో సత్యనాదెళ్ల పోస్టు పెట్టారు. భారత్‌లో ఎఐ టెక్నాలజీ వృద్ధికి మైక్రోసాఫ్ట్ 17.5 బిలియన్ డాలర్ల పెట్టుబడులకు కట్టుబడి ఉందని, ఆసియాలోనే గతంలో ఎన్నడూలేనంతగా భారత్‌లో తాము పెట్టుబడులు పెడుతున్నట్లు వివరించారు.

## తెలంగాణలో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనున్న అక్షత్ గ్రీన్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్9:** భారతదేశ ఎలక్ట్రానిక్స్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలనే లక్ష్యంతో చేపట్టిన ఇండియా ఎలక్ట్రానిక్స్ మిషన్ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడంలో తెలంగాణ రాష్ట్రం కీలక పాత్ర పోషించనుంది. ఈ క్రమంలో, లండన్ తెలంగాణకు చెందిన కైలాస్ ఫ్యామిలీ నేతృత్వం వహిస్తున్న అక్షత్ గ్రీన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ రాష్ట్రంలో ఎలక్ట్రానిక్స్ తయారీ కోసం ఒక కీలకమైన ఒప్పందంపై సంతకం చేసింది.ఈ ఒప్పందం ద్వారా అక్షత్ గ్రీన్‌టెక్ సంస్థ తెలంగాణ రాష్ట్రంలోకి ప్రవేశిస్తూ, సుమారు 2,500 కోట్ల భారీ పెట్టుబడిని పెట్టనుంది. ఈ మొత్తాన్ని భారతదేశ ఎలక్ట్రానిక్స్ కాంపోనెంట్ తయారీ పథకం నిబంధనల ప్రకారం, దశలవారీగా ఖర్చు చేయనున్నారు. అక్షత్ గ్రీన్‌టెక్ సంస్థ ప్రధానంగా ఎలక్ట్రానిక్ విడిభాగాల తయారీపై దృష్టి పెడుతుంది. ఇందులో ముఖ్యంగా మల్టీలేయర్ పీసీబీలు (మల్టీలేయర్ పిసిబి), కాపర్ క్లాడ్ లామినేట్‌లు (సిసిఎల్), సెన్సార్లు, యాంటెనాలు, ట్రాన్స్‌డ్యూసర్‌లు వంటి అధునాతన ఉత్పత్తులను తయారు చేయనుంది. ఈ భారీ పెట్టుబడితో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్ తయారీ పరిశ్రమ మరింత బలోపేతం అవుతుందని, రాష్ట్ర యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ఈ ప్రాజెక్ట్ రాష్ట్రంలో హైఎండ్ ఎలక్ట్రానిక్ కాంపోనెంట్‌ల తయారీలో ఒక కొత్త శకానికి నాంది పలకనుంది.

## గోద్రెజ్ కంపెనీ ప్రతినిధులతో మంత్రి తుమ్మల భేటీ

**హైదరాబాద్, డిసెంబరు9 ప్రభాతవార్త:** రెండు రోజులపాటు జరిగిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2047లోభాగంగా రెండోరోజైన మంగళవారం గ్లోబల్ సమ్మిట్ ప్రాంగణంలో మంత్రి తుమ్మలతో గోద్రెజ్ కంపెనీ కార్పొరేట్ అఫైర్స్ ఎండీ రాకేష్ స్వామి ఇతర కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఖమ్మంలో ఇంటిగ్రేటెడ్ ఆయిల్‌ఫామ్ కాంప్లెక్స్ పురోగతిపై సమీక్ష చేశారు. పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు. భేటీలో గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆయిల్ ఫామ్ బిజినెస్ సీఈవో సౌగత్ నియోగి ఆయిల్ ఫామ్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ చావా వెంకటేశ్వరరావు,కార్పొరేట్ అఫైర్స్ ప్రతినిధి మిషికానాయర్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయికి తెలంగాణ క్రీడాకారులు

### గ్లోబల్ సమ్మిట్‌లో మైనార్టీ శాఖ మంత్రి అజారుద్దీన్

**హైదరాబాద్, డిసెంబరు 9, ప్రభాతవార్త:** అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ నుంచి వెళ్లిన అనేకమంది క్రీడాకారులు రాణిస్తున్నారని మైనార్టీ శాఖ మంత్రి మహ్మద్ అజారుద్దీన్ అన్నారు. రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు మంగళవారం ఒలింపిక్ గోల్డ్ క్వెస్ట్ అంశంపై చర్చ నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మంత్రి మాట్లాడుతూ క్రీడాభివృద్ధిలో మైదానాల పాత్ర చాలా కీలకం అన్నారు. ఫుట్ బాల్ ను కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని చెప్పారు. క్రీడాకారులకు ఆర్థిక సమస్యలు లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడాపాలసీతో అనేక ఉపయోగాలు ఉన్నాయని, క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి అండదండలు అవసరం ఉందని తెలిపారు. క్రీడాకారులకు ఆర్థిక సాయం, మంచి ఉద్యోగం ఇవ్వాలన్నారు. బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు మాట్లాడుతూ క్రీడాకారుల విజయానికి అనేక అంశాలు దోహదం చేస్తాయన్నారు. ప్రధానంగా మౌలిక వసతులు, కోచ్‌లు చాలా కీలకమని చెప్పారు. ప్రతి దశలోనూ క్రీడాకారులకు ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు. రాబోయే సంవత్సరాలు తెలంగాణ క్రీడాకారులకు ఎంతో ఆశాజనకంగా ఉండబోతున్నాయన్నారు.

క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ హైదరాబాద్ దేశంలోనే ఉత్తమ నగరాలలో ఒకటన్నారు. స్పోర్ట్స్ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ హబ్ ప్రకటన నుంచి పిల్లల్లో ఫిట్నెస్, క్రీడల్లో పాల్గొనడాన్ని చూస్తే రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సహించే విషయాలు నిదర్శనంగా ఉన్నాయని వెల్లడించారు. తెలంగాణ క్రీడల భవిష్యత్తుపై ఆశాభావం వ్యక్తం చేస్తూ ఈ సమ్మిట్లో భాగస్వామిగా ఉండటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇంకా ఇందులో క్రీడాకారులు అనిల్ కుంబ్లే, అంబటి రాయుడు, గుత్తా జ్వాల తదితరులు పాల్గొన్నారు.



పాత్రికేయ సంఘాల నుంచి వినతి పత్రం స్వీకరిస్తున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత

# హైపర్ కమిటీ త్వరలో నియమిస్తాం

### హోం మంత్రి వంగలపూడి అనిత

విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: జర్నలిస్టులపై దాడుల నివారణకు వీలుగా రాష్ట్రస్థాయిలో హైపర్ కమిటీని వీలైనంత త్వరలో నియామకం చేస్తామని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పాత్రికేయ సంఘాలకు హామీ ఇచ్చారు. సచివాలయంలో డిసెంబర్ 9వ తేదీ హోం మంత్రిని కలిసిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులుతో పాటుగా ఆ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలిమి శ్రీ, ఎంబీనాథన్, ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు ఆనంద్, చిన్న పత్రికల సంఘం నాయకులు హుస్సేన్ ఖాన్ జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు రాష్ట్రస్థాయిలో హైపర్ కమిటీ, జిల్లా స్థాయిలో దాడుల నివారణ కమిటీలను నియమించాలని అందుకు వీలుగా ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని వాటిని తక్షణమే అమలు చేయాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ వెంటనే కమిటీ నియామకంపై తగిన చర్యలు తీసుకోవాలని ఓఎస్డి అనిల్ కుమార్‌కి ఆదేశం ఇచ్చారు.

### సర్వీస్ ఉపాధ్యాయులకు

# టెట్ పరీక్షలేల?

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: డిఎస్‌సి ద్వారా ఎంపికై ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షల ముడిపెట్టడం దారుణమని యుటిఎఫ్ ధ్వజమెత్తింది. శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జిల్లా కార్యదర్శి విజయశ్రీ సారథ్యంలో ఆందోళనా కార్యక్రమాలను చేపట్టారు. డియస్‌సి ద్వారా సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలను నిర్వహించాలనుకోవటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూపిటిషన్ వేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేసారు. సుప్రీం కోర్టు తీర్పు కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్ష మంది సర్వీసు ఉపాధ్యాయుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. ఈ ధర్నాలో జిల్లా కోశాధికారి మోహన్‌బాబు, హేమంబరధర రావు, వెంకటకృష్ణయ్య, సూర్యప్రకాష్, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, దక్షిణామూర్తి, శివకుమార్, దీపిక, మునెయ్య, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

## పొలంబడిపై అవగాహన

తొట్టంబేడు, డిసెంబరు 9 ప్రభాతవార్త: రైతులు ప్రభుత్వం అందిస్తున్న వెసులుబాట్లను సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం నిర్వహించిన పొలం బడి కార్యక్రమంలో వ్యవసాయాధికారులు పిలుపు నిచ్చారు. పొలం బడి కార్యక్రమంలో ఏవో సురేంద్ర రెడ్డి సారథ్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని దాన్ని ఎలా నివారించాలో అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ పవన్ కుమార్, అయకట్టు చైర్మన్ దావులూరు శేఖర్ నాయుడు, ఈ సురేష్, ఏ రాజగోపాల్, ఎం మనోజ్,, పొల్లమ్మ, ఇలాగనూరు రైతులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తిలో ఉచిత కంటి వైద్యశిబిరం

శ్రీకాళహస్తిరూరల్, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం ఎగువవీధిలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సారథ్యంలో మంగళవారం తిరుపతిలోని అగర్వాల్ మెడికల్ ఆసుపత్రి సారథ్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. తిరుపతి రీజినల్ మేనేజర్ పి.ప్రకాశ్ రత్నబాబు ముఖ్యఅతిధిగా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ శిబిరంలో 80 మందికి వైద్యపరీక్షలు జరిపారు. ఉచితంగా మందులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమాలు ఎగువవీధి బ్రాంచి మేనేజర్ ఎస్ బాలనరసింహం పర్యవేక్షించారు.

## ఆర్‌టిసికి ఫస్ట్ ఎయిడ్ కిట్లు

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోలోని ఎర్రబస్సులకు ఫస్ట్ ఎయిడ్ కిట్లును ఓ దాత అందించారు. ప్రయాణీకుల భద్రత దృష్ట్యా శ్రీకాళ హస్తి మండలం తొండమనాడుకు చెందిన తిరపతిలో డిబిఆర్, ఎస్‌కె కార్పొరేట్ ఆసుపత్రిల నిర్వాహకులు ప్రయాణీకుల భద్రత దృష్ట్యా శ్రీకాళహస్తి డిపోలో ఉన్న 108 బస్సులకు ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకాళహస్తి డిపో మేనేజర్ రేవతి మాట్లాడుతూ డిబిఆర్ ఆసుపత్రి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ మేనేజర్ చిట్టెమ్మ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ చక్రవర్తి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో మంగళవారం మాజీ ఎఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే నిరుపేదలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకుడు దామోదర్‌రెడ్డితో పాటు సురేంద్రరెడ్డి, రాహుల్, గోపాల్‌రావు, నవీన్, నాగరాజు, మహేష్, సాయి, సారధి, బాబు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంలో సేవలు మెరుగుపడాలి

- నిరక్ష్య ధోరణి సరికాదు... జవాబుదారీతనం పెరగాలి
- పాడేరు వైద్య కళాశాలకు 100 ఎంబిబియస్ సీట్లు మంజూరు
- పిడుగురాళ్ల, మరో 4 కళాశాలల్లో ప్రవేశాలకు సిద్ధం కావాలి
- వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజా వైద్య రంగంలో సేవలు విస్తృతంగా జరగాలని ఏపీ హెల్త్ మినిస్టర్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి 18 నెలలు పూర్తయిన సందర్భంగా వైద్యారోగ్య శాఖ పనితీరు, ఫలితాలపై మంత్రి సుదీర్ఘంగా 3గంటల పాటు సమీక్షి ంచారు. 10మంది విభాగాధిపతులు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ప్రజారోగ్య రంగంలో గత ఏడాదిన్నర కాలంలో కొంత మేరకు మార్పు తీసుకురాగలిగామని, చేయా ల్సింది ఇంకా చాలా ఉందని మంత్రి వ్యాఖ్యానించారు. లక్ష మందికి పైగా ఉన్న వైద్యులు, ఇతర సిబ్బందిలో బాధ్యతతో కూడిన విధుల నిర్వహణ, జవాబుదారీతనాలను పెంచి ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని, దీనికి విభాగాధిపతులే బాధ్యత వహించాలని మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చర్యలతో ఈ ఏడాదిన్నర కాలంలో సిబ్బంది హాజరు, ఓపీ మరియు ఐపీ సేవలు, రోగ నిర్ధారణ పరీక్షల నిర్వహణ మెరుగుపడి, సేవల నాణ్యత పెరగడంతో స్పష్టమైన మార్పును తేగలిగామని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షల మేరకు ఇంకా సాధించాల్సింది చాలా ఉందని మంత్రి అన్నారు. ఈ లక్ష్య సాధనకు వివిధ స్థాయిల్లో అధికారులు, వైద్యులు, ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మంత్రి సత్యకుమార్ హితవు పలికారు. కూటమి ప్రభుత్వం సాధించిన మార్పు నేపథ్యంలో ఇటీవలి కాలంలో కొందరు ప్రభుత్వ వైద్యుల నిరక్ష్య ధోరణులపై వచ్చిన వార్తల పట్ల మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. పాడేరులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి (2026-27) పూర్తి స్థాయిలో 100 ఎంబిబియస్ ప్రవేశాలకు ముందస్తుగానే జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) అనుమతించిందని సమీక్ష సందర్భంగా మంత్రి వెల్లడించారు. పిడుగురాళ్లలో కేంద్ర ప్రాయోజిత పథకం (సియస్‌యస్) కింద చేపట్టిన వైద్య కళాశాలల్లో 2026-27లో ఎంబిబియస్ ప్రవేశాలు కల్పించేందుకు తగుచర్యల్ని చేపట్టాలని మంత్రి డిఎంఇని ఆదేశిం చారు. ఆ మేరకు అవసరమైన సిబ్బంది నియామకం, మౌలిక సదు పాయాల కల్పనను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం పిపిపి పద్ధతిలో చేపడు తున్న ఆదోని, మార్కాపురం, మదన పల్లి, పులివెందుల వైద్య కళాశాలల్లో 2026-27లో ఎంబిబియస్ ప్రవేశాలకు అవసరమైన చర్యల్ని ప్రణాళికా బద్ధంగా చేపటా ్టలని మంత్రి డిఎంఇ అధికారులను ఆదేశించారు.



### ప్రతి పనికీ లెక్క ఉండాలి

ఇప్పటి వరకు ఏమి చేశామో, ఇకముందు ఏమి సాధించాలో అన్న అంశాల పట్ల కొలమానం ఉండాలని, ఫలితాలను నిర్దిష్టంగా బేరీజు వేసుకోవాలని, అప్పుడే అనుకున్న మార్పును సాధించగలమని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులకు వివరించారు. నిర్దిష్టంగా కొలవలేని ఏ అంశంలో కూడా మార్పును తేలేమని ఆయన స్పష్టం చేశారు. జిల్లా స్థాయి అధికారులైన డిఎంహెచ్‌ఓలు, డిసి హెచ్‌యస్‌ల పనితీరును మంత్రి ఆక్షేపించారు. తమ బాధ్యతలు, వాటి నిర్వహణపట్ల అవగాహన లేనట్లు వీరు వ్యవహరిస్తున్నారని, దీనికి అడ్డుకట్ట వేయాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌ను మంత్రి ఆదేశించారు. ప్రాథమిక, సెకండరీ, బోధానాసుపత్రుల సూపరింటెండెంట్ల పనితీరు కూడా బాగా మెరుగుపడాలని, వీరి పనితీరును ఆయా విభాగాధిపతులు నిరంతరం సమీక్షించి ప్రణాళికా బద్ధంగా సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలందించాలని మంత్రి స్పష్టం చేశారు. జీజీహెచ్‌ల సూపరింటెండెంట్లు, అడ్మినిస్ట్రేటర్ల మధ్య సమన్వయ లోపం ఉండకూడదన్నారు

### స్క్రబ్ టైఫస్‌పై చర్చ

వివిధ జిల్లాల్లో బయటపడుతున్న స్క్రబ్ టైఫస్ గురించి మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరంగా ఆరా తీశారు. ఈ విషయంలో ఎటువంటి ప్రయత్న లోపం ఉండకూడదని, ఈ సమస్య గురించి ప్రజల్లో నివారణ మరియు చికిత్సా మార్గాల పట్ల సమగ్ర అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి సూచనలు వెల్లడై దాని నిర్ధారణ జరగడానికి సమయం పడుతున్నందున, వ్యాధి సూచనలు కనిపించిన వెంటనే డాక్సి సైక్లిన్ మందు వాడడం ద్వారా దానిని అరికట్టవచ్చని ఒక అభిప్రాయం సమీక్షలో వ్యక్తమైంది. ఈ విషయానికి సంబంధించి నిపుణులతో సమగ్రంగా చర్చించి తగు ప్రతిపాదనలను ప్రభుత్వ పరిశీలన కోసం అందజేయాలని మంత్రి సూచించారు. అయితే, 12 ఏళ్ల లోపువారికి ఈ మందు వాడరాదని డిఎంఇ తెలిపారు. మంగళగిరిలోని ఎపిఐఐసి టవర్స్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండియన్, ఎపిఎంఎస్‌డిసి ఎండి గిరీషా, డియస్‌హెచ్ చక్రధర్ బాబు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ సిఇఓ దినేష్ కుమార్, ఏపిశాక్స్ పిడి నీలకంఠారెడ్డి, డిఎంఇ డాక్టర్ రఘునందన్, డిహెచ్ డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

### మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా

# 66వేల సంతకాలు



శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: ఆంధ్ర రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణకు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని ఇందుకు నిదర్శనం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 66వేల సంతకాలు సేకరించామని మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. ప్రతి పేదవాడు మెడిసిన్ చదవాలని తమ ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలకు శ్రీకారం చుడితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు పెత్తందారులకు కట్టబెట్టడానికి ప్రయత్నించటం దారుణమన్నారు. కళాశాలలకు చంద్రబాబు బిడ్డల పేర్లు పెట్టుకోమనండి అంతేకాని పెద వారి చదువులకు చరమ గీతం పాడవద్ద న్నారు. దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వయ్యాల కృష్ణారెడ్డి, పఠాన్ ఫరీద్‌ఖాన్, షేక్ సిరాజ్‌బాషా, కోగిల సుబ్రమణ్యం, ఉత్తరాజి శరవణ్ కుమార్, కంఠా ఉదయ్ కుమార్ బుల్లెట్ జయశ్యాంరాయల్, సాగిరాబీ, సుమతి, హరినాయుడు, పులి రామచంద్రయ్య, చంద్ర, పసల కృష్ణయ్య, మునికృష్ణారెడ్డి, జుంలేషా, రవిబాబు, అస్లాం, నారాయణ, చెంగల్‌రాయులు, జివికే రెడ్డి, షరీఫ్, సాధిక్ మహాదేవ, సాయి, యుగంధర్, దినేష్, వాసు సురేష్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి- సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలు






తిరుపతి, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: పుణ్యక్షేత్రం తిరుపతి నుండి మహారాష్ట్ర షిర్డీకి సాయినగర్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభమైంది. ఈ రైలును మంగళవారం ఉదయం తిరుపతి రైల్వేస్టేషన్‌లో రాష్ట్ర రోడ్లుభవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ, టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కల్యాణచక్రవర్తి, ఎమ్మెల్యే శ్రీనివాసులు, రాష్ట్రపచ్చదనం సుందరీకరణ ఛైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మ, విజయవాడ ఆర్అండ్‌బి ఇఎన్‌సి ఎంవిఆర్ వివేకానందరెడ్డి, తిరుపతి రైల్వే మేనేజన్ సత్యనారాయణ కలసి జెండా ఊపి ప్రారంభించారు. తిరుపతి నుండి షిర్డీకి వెళ్ళే ప్రయాణీకులు, యాత్రికుల సౌలభ్యం కోసం ఈ రైలు నడపడం శుభపరిణా మమన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ ప్రత్యక్ష అనుసంధానమైన రైలును నడపడం యాత్రికులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కాగా ఈ రైలు ప్రారంభోత్సవంలో కేంద్ర రైల్వే శాఖ సహాయమంత్రి వి.సోమన్న, రాజ్యసభ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి వర్చువల్‌గా పాల్గొన్నారు.

# సక్రమమైన వ్యాపారాలు చేసుకోండి

### - షాపింగ్ కాంప్లెక్స్‌లో బోర్డు సభ్యురాలు అనుగోలు రంగశ్రీ



తిరుమల, డిసెంబరు 9 ప్రభాత వార్త ప్రతినిధి: యాత్రికులకు సేవలందించేందుకు టిటిడి ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్స్‌లో దుకాణాలు నడుపుకుంటున్న వాళ్ళు సక్రమంగా వ్యాపారాలు చేసుకోవాలని బోర్డు సభ్యురాలు అనుగోలు రంగశ్రీ తెలిపారు. మంగళవారం సాయంత్రం షాపింగ్ కాంప్లెక్స్‌లో రెవెన్యూ అధికారులతో కలసి షాపులను తనిఖీ చేశారు. దుకాణాల లైసెన్స్‌లు, లైసెన్స్‌ల మేరకు వ్యాపారం సాగిస్తున్నారా, హాకర్ లైసెన్స్‌తోనా, సక్రమంగా వ్యాపారాలు ఉన్నాయని తనిఖీ చేశారు.




## ఓబిసి రిజర్వేషన్ల కోసం 15న పార్లమెంటు ముట్టడి

విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త: ఈనెల 15,16 తేదీలలో ఢిల్లీలో జరుగు మహా ధర్నా, పార్లమెంటు ముట్టడి పోరాట కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని, అన్ని ఓబీసీ సంఘాల నాయకులకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలుచట్టసభలలో ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కేటాయించే బిల్లులను ఉభయ పాలకప్రతిపక్ష జాతీయ కూటములు ఈ శీతాకాల సమావేశాలలోనే పార్లమెంటులో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా చట్టాలు చేయాలని, ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం "హలో బిసి... చలో ఢిల్లీ" గోడపత్రికను పలువురు బీసీ నాయకులతో కలసి ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు పరిమితి అసంబద్ధమైనదని, దాన్ని అధిగమించేందుకు పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈనెల 15న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా ధర్నాతో పాటు పార్లమెంటు ముట్టడి కార్యక్రమం, ఆపై 16న ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రాజకీయ రిజర్వేషన్లతో పాటు మహిళా రిజర్వేషన్ చట్టసవరణ చేసి ఓబీసీ మహిళలకు సబ్‌కోటా కేటాయించాలని డిమాండ్ చేస్తూ, విజ్ఞాపన పత్రాలను ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలకు, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతోపాటు పార్లమెంటు సభ్యులందరికీ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వర రావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివరాం బాబాజీ, రాష్ట్ర కార్యదర్శి కోలా అశోక్, రాష్ట్ర నాయకులు మేకా వెంకటేశ్వరరావు, వాకా వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా నాయకులు జన్జనం వరప్రసాద్, ఆలా శివాజీ, ధనుంజయరావు, అడపా శ్రీనివాసరావు, సైదా పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## కరాటేకప్ పోటీల్లో విజయవాణి విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: తిరుపతిలో నిర్వహింన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో శ్రీకాళహస్తికి చెందిన విజయవాణి టెక్నోస్కూల్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను విజేతల య్యారు. రాష్ట్ర స్థాయిలో తల్లిదండ్రులు, పాఠశాల, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం పేరు ప్రతిష్టలను ఇనుమడింప జేసారని కరస్పాండెంట్ ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఆ విద్యార్థులను సత్కరించారు. పాఠశాలలో 3వ తరగతి చదివే హితిక, తొమ్మిదవ తరగతి చదివే ఎం.చంద్రమౌళి అత్యుత్తమ ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారని వివరించారు. చిన్నారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యయులకు అభినందించారు. చిన్నారులు రాబోవు రోజుల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

## బాడీ బిల్డర్ జావిద్‌బాషాకు ఘనసన్మానం

### జమీయత్ ఉలమ నిర్వహణ

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తికి చెందిన బాడీ బిల్డర్ జావిద్ బాషాను మంగళవారం తిరుపతి జమీయత్ ఉలమ సారథ్యంలో సన్మానం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ముఫ్తి నయిం సాహెబ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో జావిద్ ఇటీవల జరిగిన బాడీ బిల్డింగ్ పోటీల్లో విజేతగా బంగారు పతకాన్ని సాధించారు. అతని ప్రతిభకు సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో నెల్లూరు జిల్లాకు చెందిన మౌలాన ఇలియాస్ సాహెబ్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు లాలు, ముస్లిం నాయకులు మీర్జాన్ సాహెబ్ దివ్య ఖుర్‌ఆన్ హాఫీజ్ రేహాన్ సాహెబ్, మౌలాన అంజద్ సాహెబ్, హాఫీజే ఖుర్ ఆన్ అషరఫ్ అలి ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# వైభవంగా ఏడు గంగమ్మలకు సారె!

### ఇంటింటా పసుపు నీళ్ళు సమర్పణ

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు సంబంధించి మంగళవారం మధ్యాహ్నం ఐదు గంటలకు అంగరంగ వైభవంగా సారె బహూకరణ నిర్వహించారు. శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ ఆయన సతీమణి కోలా విశాలాక్షి, చైర్మన్ కొట్టె సాయిప్రసాద్ దంపతులు, ఇఓ డి.బాపిరెడ్డి హాజరు కాగా ఏర్పాట్లను ఆలయాధికారులు పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పూజలు నిర్వహించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలు పఠిస్తుండగా శాస్త్రోక్తంగా సారె ఊరేగింపు ప్రారంభించారు. శివయ్య గోపురం నుంచి రాజగోపురం ద్వారా తేరువీధిలోకి ప్రవేశించింది. సారె తీసుకెళుతున్న అతిధుల కాళ్ళకు ఇంటింటా భక్తులు పసుపు నీళ్ళను సమర్పించారు. ఓ వైపు భక్తులు మొక్కులు తీర్చుకుంటుండగా భక్తి శ్రద్ధలతో అతిధులు సారెను ఆయా గంగమ్మలను సమర్పించుకుంటూ ముత్యాలమ్మగుడి వీధిలోని ఏడు గంగమ్మలు నిల్చు స్థలంలో సారెను సమర్పించారు. అక్కడ అతిధితులకు కాసరం రమేష్ సారథ్యంలో స్వాగతం పలికారు. సారెకు ముందు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా డిఎస్పీ నరసింహామూర్తి, సిఐ ప్రకాష్ కుమార్, సిబ్బంది పర్యవేక్షించారు. బోర్డు సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, దండి రాఘవయ్య, పగడాల మురళి, కౌసల్య పాల్గొన్నారు. ఆలయాధికారులు ఇఓ డి.బాపిరెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదర్శనం, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

# డప్పుల మోతతో దద్దరిల్లిన శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మల జాతర దేవస్థానం పాలకమండలి, జారత కమిటి నిర్వాహకుల సమన్వయంతో వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్‌ల పిలుపుతో మంగళవారం మధ్యాహ్నం జాతర పిలుపు అన్నట్లు ఒక్కసారిగా వంద డప్పులు మోగుతుండగా కళాకారులు ఆడుతూ పాడుతూ సాగగా చూడటానికి వేయి కళ్లు చాలవన్నట్లు మారింది. ఊరేగింపును ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. పెండ్లి మండపం గంగమ్మ కమిటి నిర్వాహకులు కాసరం రమేష్, బేరివారి మండపం నిర్వాహకులు వజ్రం కిషోర్ సారథ్యంలో మండపాలను విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా తీర్చి దిద్దారు. కాగా పెండ్లి మండపం వద్ద కాషాయ రంగుల జెండాలతో రిబ్బన్లతో ముస్తాబు చేసారు. నాలుగుమాడ వీధుల్లో విద్యుత్ దీపాల కాంతితో దేదీప్యమానంగా మారింది. కాగా ఊరంతా దేవస్థానం అరటి చెట్లతో ముస్తాబు చేసారు. అలాగే గంగమ్మకు ఇష్టమైన వేపాకు తోరణాలతో ముస్తాబు చేసారు. ఇక జాతర కమిటిల నిర్వాహకులు ఎవరికి వారు ప్రత్యేకతను చాటుకొనుటకు పోటీలు పడ్డారు. దాంతో జాతరకు ప్రత్యేకత సంతరించుకుంది.

## నూతన కౌంటర్లను పరిశీలించిన ఇఓ

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నూతనంగా నిర్మిస్తున్న కౌంటర్లను మంగళవారం ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో అన్నిసేవలను ఆన్‌లైన్‌లో పొందు పరచటమే కాకుండా ఆలయం నాలుగు గోడల మధ్య ఎలాంటి కౌంటర్లు ఉండకూడదనే లక్ష్యంతో రూ.1.3కోట్లతో ఆలయ ప్రహారీ గోడల పక్కనే ఒకటవ గోపురం, రెండవ గోపురం మధ్య వివిధ సేవలతో పాటు రాహుకేతుదోష నివారణ టిక్కెట్లును అందించేందుకు 8 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇఓ బాపిరెడ్డి మాట్లాడుతూ భక్తులు నిరీక్షించకుండా సత్వర దర్శనం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త కౌంటర్లలో రాహుకేతుదోష నివారణ పూజల టిక్కెట్లుతో పాటు ప్రత్యేక ప్రవేశ దర్శనం, అంతరాలయ దర్శనం టిక్కెట్లు జారీ చేయబడుతుందని ఇఓ తెలిపారు.

## వందరోజుల ప్రణాళికను అమలు చేయాలి!

తొట్టంబేడు, డిసెంబరు 9 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో నూరు శాతం ఫలితాల సాధనకు వంద రోజుల ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని ఎంఎఓ డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు పిలుపు నిచ్చారు. సమగ్ర శిక్ష తిరుపతి జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సారథ్యంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వందరోజుల ప్రణాళిక కార్యక్రమం పాఠశాలలో అమలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ధేశించుకొని నూరు రోజుల ప్రణాళికను క్రమశిక్షణతో పాటిస్తే వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తారనటంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మండల విద్యాశాఖాధికారి బాలయ్య, సమగ్ర శిక్ష ఎపిఓ డాక్టర్ సుధాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



మంత్రి అనితకు దుర్గమ్మ ప్రసాదం అందిస్తున్న దృశ్యం

## భవానీ దీక్షల ఏర్పాట్లు పరిశీలించిన హోంమంత్రి

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 9 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 11 నుండి 15 వరకు జరగబోయే శ్రీ భవానీ దీక్షల విరమణలకోసం జరుగుతున్న ఏర్పాట్లను హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం పరిశీలించారు. లడ్డూ ప్రసాదం పోటును, అన్నదాన కేంద్రం, హోమగుండాలు, కేశఖండనశాల తదితర ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం కమాండ్ కంట్రోల్‌రూంలో అధికారులతో సమీక్ష, సమావేశం నిర్వహించి పలు ఆదేశాలిచ్చారు. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి, అన్ని శాఖల అధికారులతో సమావేశంలో హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పలు సూచనలందించి భవానీ దీక్షల విరమణలకు సమన్వయంతో అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసి దీక్షల విరమణలు విజయవంతం చేయాలన్నారు.

### ఆర్‌జెసి పరిశీలన

శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ భవానీ దీక్షల విరమణల కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆర్‌జెసి వెంద్ర త్రినాథ రావ్‌కు మంగళవారం పరిశీలించారు. లడ్డూ ప్రసాదం పోటును, అన్నదాన కేంద్రం, హోమగుండాలు, కేశఖండన శాల తదితర ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయనకు ఇఓ, చైర్మన్‌లు ఏర్పాట్ల వివరాలు తెలిపారు.

## వాడపల్లి వెంకన్న ఆలయ ట్రస్ట్‌బోర్డు నియామకం

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 9 ప్రభాతవార్త: కోనసీమ తిరుపతిగా పేరుగాంచిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిల్లా వాడపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి 17మంది పాలకమండలి సభ్యులను ప్రభుత్వం నియమించింది. ముదునూరి వెంకటరాజు, చలుమూరి రాంబాబు, గంగవరపు పద్మావతి, కాసా ఛాముండేశ్వరి, కొల్లుబోయిన శ్రీనివాసరావు, పెండెం కుమారి, పెండ్యాల భవాని, సలాది నాగేశ్వరావు, సారెల్ల సరిత, ఏపుగంటి విజయకుమారి, చింతపల్లి సత్యన్నారాయణ, తమ్మన సాయిప్రసాద్, ఎల్లమిల్లి చంద్రకుమారి, కొండపల్లి రామచంద్రరావు, శిష్టా సూర్యకుటుంబరావు, దాలిపర్తి శ్రీలక్ష్మీ, గోసాల అప్పలనరసలను సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వీరు రెండేళ్ళపాటు పదవిలో ఉంటారని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా పాలకమండలి సభ్యులు 17మందిలో తొమ్మిది మంది మహిళలకు చోటు కల్పించారు.






# ఆమె పెద్ద మనసు ఆదర్శం

అంజు మానే పారిశుద్ధ్య కార్మికురాలు. పుణెలోని సదాశివ్‌పేట్‌లో రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్నారీమె. రోజులానే ఉదయాన్నే విధులకు వెళ్లారు. స్వచ్ఛ పుణెలో భాగంగా ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించడం ఆమె పని. అలా ఆ రోజు పోగయిన చెత్తను తరలిస్తుండగా రోడున పక్కన ఓ బ్యాగు కనిపించింది. వైద్య సామగ్రికి సంబంధించినది అనుకుని జాగ్రత్తగా పక్కన ఉంచారు. తీరా తెరిచి చూస్తేఅందులో మందులతోపాటు భారీ నగదు ఉంది. అప్పుడా చుట్టుపక్కల ఇళ్లవాళ్లని బ్యాగ్ పోయిందా అని అడుగుతుండగా. ఓ వ్యక్తి ఆందోళనగా దేని గురించో వెతకడం గమనించి పలకరించారు తాజా. వివరాల్ని బట్టి బ్యాగు అతనిదే అని నిర్ధరించుకున్నారు. ముందుగా అతనికి తాగడానికి నీరు అందించి, ఆయన కుదుటపడ్డాక బ్యాగును అందించారు. ఈ ఘటన ఆమె నిజాయితీకే కాదు,పారిశుద్ధ్య కార్మికులు, పౌరుల మధ్య ఉన్న నమ్మకానికీ సామాజిక విలువలకీ కొలమానంగా నిలిచింది. ప్రతిగా కమ్యూనిటీ ప్రజలు ఆమెకు సన్మానం చేయగా, బ్యాగు హక్కుదారు ఆమెకో చీర పెట్టి, కొంత నగదునీ బహుమతిగా ఇచ్చారట. జీవనంకోసం ఎంతకష్ట పడుతున్నా నకు కానిది తీసుకోవడం వల్ల ఎలాంటి మంచీ జరగదు అన్న సూత్రాన్ని బలంగా నమ్మిన అంజుమానే కచ్చితంగా మరెందరికో ఆదర్శప్రాయామే కదూ !

# బాడీవాష్ వాడుతున్నారా?

స్నానం చేసేటప్పుడు సబ్బు ఉపయోగించడం చాలామందికి అలవాటే!అయితే కొంతమంది పబ్బుకు బదులుగా బాడీవాష్/షవర్ జెల్ వాడు తుంటారు. సబ్బు మాదిరిగానే దీన్ని ఎంచుకునే టప్పుడూ పలు విషయాలు దృష్టిలో ఉంచుకోవాలంటున్నారు సౌందర్య నిపుణులు. అప్పుడే చర్మ ఆరోగ్యాన్ని, అందాన్ని కాపాడుకోవచ్చని చెబుతున్నారు. అదెలాగో తెలుసుకుందాం..



**చర్మతత్వాన్ని బట్టి !**

... ఏ సౌందర్యోత్పత్తైనా చర్మ తత్వాన్ని బట్టి ఎంచుకుంటాం. అప్పుడే చర్మంపై ప్రతికూల ప్రభావం పడకుండా ఉంటుంది. వాష్‌కూ ఇది వర్తిస్తుందంటున్నారు నిపుణులు. జిడ్డు చర్మం పొడి ర్మతత్వం, సున్నితమైన చర్మం.. ఇలా ఆయా చర్మతత్వాలకు నప్పే షవర్ జెల్స్ ప్రస్తుతం మార్కెట్లో దొరుకుతున్నాయి.

✦ ఈ క్రమంలో పొడి చర్మం ఉన్నవారు, గ్లిజరిన్, షియా బటర్, కలబంద.. వంటి ఉత్పత్తులతో తయారైన బాడీవాష్‌లు ఎంచుకోవాలట.

✦ అదే సున్నితమైన చర్మమైతే.. సల్ఫేట్లు, పారబెన్స్ లేని, పరిమళాలు వాడని ఉత్పత్తిని ఎంచుకోవాల్సి ఉంటుందట. ✦ జిడ్డు చర్మంతో బాధపడేవారు. నూనెలు, మాయిశ్చరైజర్లు ఉన్న వాటిని పక్కన పెట్టేయడమే మంచిదంటున్నారు.

✦ సాధాం´ణ చర్మం కలిగిన వారు.. పైన పేర్కొన్న మూడింట్లో ఏదైనా ఉపయోగించ వచ్చని చెబుతున్నారు.

✦.గోరువెచ్చటి నీళ్లు... స్నానానికి ఉపయోగించే నీళ్లు మరీ చల్లగా, మరీ వేడిగా కాకుండా.. గోరువెచ్చగా ఉండేలా చూసుకోమంటారు నిపుణులు. బాడీ వాష్ ఉపయోగించే టప్పుడూ ఇది ముఖ్యమటున్నారు. ఎందుకంటే గోరువెచ్చటి నీళ్లు చర్మ రంధ్రాల్ని తెరచుకునేలా చేస్తాయి. ఫలితంగా వాటిలో పేరుకొన్న మురికకి తొలగిపోతుంది. తద్వారా చర్మం లోలోపలి నుంచి శుభ్రపడి చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు. సబ్బుతో పోల్చితే షవర్ జెల్ వాడడం వల్ల చర్మ రంధ్రాల్లో పేరుకున్న మురికి మరింత ప్రభావవంతంగా తొలగిపోతుందట! చర్మ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ◻

# ఎక్కుపెట్టిన విల్లుతో పతకాలు ఎన్నో..

ఆటను సరదాగా నేర్చుకుంది.. ఆపై దాన్ని ఇష్టంగా మార్చుకుని కఠోర సాధన చేసింది. ఆర్చరీ క్రీడాకిరిణిగా తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. అది మొదలు ఆమె ఎక్కుపెట్టిన విల్లుతో పతకాలను కొల్లగొడుతూనే ఉంది. తాజాగా ఆసియా కప్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించిన **కొండపావుటూరి యుక్తశ్రీ** గురించే ఇదంతా..



యుక్తశ్రీది కృష్ణాజిల్లా బాపుల పాడు మండలం మడిచర్ల. చిన్నప్పటి నుంచీ ఆటలంటే ఇష్టమున్న ఆమె.. 2018లో వేసవి సెలవుల్లో ఆర్చరీ నేర్చుకోవాలనుకుంది. దాంతో ఆమెను తల్లిదండ్రులు విజయవాడలోని ఓల్గా ఆర్చరీ ఆకాడమీలో చేర్చారట. రోజుల వ్యవధిలోనే ఈ క్రీడపై ఇష్టాన్ని పెంచుకుంది. దాన్నే కెరియర్‌గా మలుచుకుని ఒలింపిక్స్‌లో పతకాన్ని సాధించాలనే లక్ష్యాన్ని ఏర్పరచుకుంది. కుమార్తె ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు ఝాన్సీ లక్ష్మి, సాయి వెంకటగిరి ఆమెకు ప్రోత్సాహానననందిస్తూ విజయవాడకు మకాం మార్చేశారు. యుక్త.. ఓ పక్క చదువుకుంటూనే విలు విద్యలో నైపుణ్యాలను ఒంటబట్టించుకోవడం ఆరంభించింది.

**పతకాలెన్నో..**

14 ఏళ్ల వయసు లోనే సబ్ జూనియర్ విభాగంలో జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. దాదాపు 20సంవత్సరాల విరామం తర్వాత ఈ ఘనత సాధించిన తెలుగమ్మాయి యుక్తనే కావడం విశేషం దీంతో ఈమెలోని ప్రతిభను గర్తించిన జంషెడ్‌పూర్‌లోని 'టాటా' ఆర్చరీ అకాడమీ శిక్షణకు ఆహ్వానించింది. ఆ తర్వాత అనేక టోర్నీల్లో సత్తా చాటిన యుక్త వచ్చే నెల సౌదీ అరేబియాలో జరగనున్న ఆసియా కప్ (స్టేజ్-3)లో పాల్గొనేందుకు సిద్ధమైంది. వారియణాలోని సోనిపట్‌ల నిర్వహించిన ఎంపిక పోటీల్లో మొదటి స్థానంలో నిలిచింది. అలా తొలిసారిగా అంతర్జాతీయ వేదికపై ఒరిలోకి దిగే అవకాశం దక్కించుకుంది. అంతేకాదు, గత పదేళ్లలో రికర్వ్ విభాగంలో అమ్మాయిల తరుపున ఈ వేదికపై మనదేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న క్రీడాకారిణి కూడా ఈమే. ◻

# దైవం తోడుంటే..

ఒక ధనికుడు తనకొక మంచి గురువును చూపమని రోజూ ప్రార్థించేవాడు. అతడోరోజు ఆలయం నుంచి వస్తుంటే చినిగిన బట్టలతో ఉన్న వ్యక్తి కనపించాడు. అతని ముఖంలో తేజస్సు, ప్రశాంతత చూసి.. ఇంత పేదవాడు ఎలాంటి అలజడీ లేకుండా శాంతంగా ఎలా ఉన్నాడని ఆశ్చర్య పోయాడు. అతడిలో ఏదో ప్రత్యేకత ఉంది, కొంత ధనమిచ్చి పేదరికం నుంచి బయటపడేస్తే సంతోషిస్తాడు అనిపించింది. ఇది నీకు చాలా మంచిరోజు. అందుకే నా కంట పడేలా చేశాడు దేవుడు. భగవంతుడు నా ద్వారా నీకు అదృష్టాన్ని ప్రసాదించదల చాడు అన్నాడు ధనికుడు కాస్త గర్వంగా. నాకు చెడు రోజంటూ ఎన్నడూ లేదే! నేను దురదృష్ట వంతున్ని చెప్పానా? నాలో అలాంటి భావమే లేదు అని అతడంటే.. అది ప్రత్యేకంగా చెప్పాలా? నువ్వు బాధల్లో ఉన్నావని స్పష్టంగా తెలుస్తోంది. పోన్లే నీకిక భగవంతుడు నాద్వారా సంతోషాన్ని ప్రసాదిస్తాడు అన్నాడు ధనికుడు. దానికి పేదవ్యక్తి దైవాన్ని నమ్ముకున్నాను. నా జీవితంలో విషాదమనేది లేదు. అది నీ ఊహ మాత్రమే అన్నాడు. ధనికుడిలో సహనం నశించి, ఏం చూసుకుని నీకింత పొగరు? అన్నాడు. అతడు నవ్వి భగవంతుడు ఏం చేసినా.. అంతిమంగా అది మన మంచికే అని నమ్ముతాను. అందుకే నాకు కష్ట సమయంలోనూ సుఖమూ, అదృష్టమే అనిపిస్తుంది అన్నాడు. ధనికుడికి చిరాకేసి నీలాంటివాడు నరకానికే వెళ్తాడు అన్నాడు. అయితేనేం. వినయం, ప్రేమ అనే రెండు చేతులతో భగవంతుని ఆలింగనం చేసుకుంటాను. అప్పుడా యన కూడా నాతోపాటే ఉంటాడు. దైవం తోడుంటే నరకం కూడా స్వర్గమే. ఆయన లేకుంటే స్వర్గం కూడా నరకమే బదులి చ్చాడు పేద. దాంతో ధనికుడికి జ్ఞానోదయమైంది. భగవంతుడు నీ రూపంలో గురువును ప్రసాదించాడన్న మాట అన్నాడు.

# మరుపే ఆరోగ్యం

'ఎక్కడివక్కడ మర్చిపోతేనే మేలు' అనడం వింటుంటాం. దీన్ని పాటించడమే. మరచిపోతున్నారు. **అమ్మాయిలూ, మహిళలూ, అనవసరమైన విషయాలను గుర్తు పెట్టుకుని, అవి తెచ్చే ఒత్తిడితో సతమతం అవుతున్నారు. ఎందుకంత భారాన్ని మోయడం, మరుపే ప్రతిదానికీ మందు అంటున్నారు. నిపుణులు...**



★ ఊపిరి సలపని పనులు, బాధ్యతలు అన్నీ తెచ్చే తలనొప్పి మాటల్లో చెప్పలేం. ఇంత చేస్తున్నా ఏదొక లోపంతో నిందించేవారు ఉండనే ఉంటారు. రోజూ చేసే వంటే... ఒక్కోసారి సరిగా కుదరదు. ఇక దొరికిందే అవకాశంగా తిట్లు పడుతూనే ఉంటాయి. అవన్నీ రోజంతటినీ ప్రభావితం చేస్తుంది. ఒక్కసారి ఆలోచించండి. వంట అయిపోయింది. తినే వాళ్లు తిన్నారు. మాటలు అనే వాళ్లు అనేశారు. దాన్నే తలచుకుని బాధపడినంతమాత్రం జరిగిపోయిన దాన్ని మీరు మార్చగలరా? రేపు బాగా చేసి చూపిస్తా అని ఆ తర్వాత మరచిపోతే పోలా?

★.ఈ రోజు నీ పర్ఫార్మెన్స్ ఏమీ బాగోలేదు అమ్మాయి. నివేదికలూ అర్థం కాని విధంగానే ఉన్నాయి. ఇదే కొనసాగితే వెనకబడిపోతావ్ అంటూ కొన్ని సందర్భాల్లో యజమాని తిడుతూ ఉంటారు. అది మన మంచికే అయినా, ఆ పరిస్థితి సానుకూలంగా ఆలోచించే అవకాశం ఇవ్వదు. దాంతో ప్రతికూల ఆలోచనలు చుట్టుముడతాయి. ఆ ప్రభావం పనిమీద పడుతుంది. ఎంతగా అంటే దాన్నే తలచుకుని మిగిలిన వేటిమీద దృష్టి పెట్టలేనంతగా, అందుకే మరచిపోయి, తదుపరి పనుల మీదకు ధ్యాస మళ్లించుకుంటే ఎంత ఒత్తిడి తగ్గుతుందో ఒకసారి ఆలోచించండి. ★ కార్యాలయాల్లో... రాజకీయాలు ఉంటూనే ఉంటాయి. ఒకరికొకరు నచ్చరు. అలాగని ఎవరిని మనం మార్చలేం. తెల్లారితే మళ్లీ వాళ్ల ముఖాలు మనం, మన ముఖాలు వాళ్లూ చూడాల్సిందే. పోనీ మీరు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు... నేను ఫలానా అని ప్రతి ఒక్కరికీ చెప్పగలమా అనే వ్యక్తిత్వాలు తెలుసుకుని, వాళ్లు ఇంతే అని సర్దుకుపోవాలి. అంతేకా వాళ్లు కావాలనే మనల్ని టార్గెట్ అంటారు... వాళ్లేదో అన్నారనీ, దాన్ని తిరిగి అప్పజెప్పాలనే ఆలోచనలో మీరుండిపోతే... నష్టం మీకే. ప్రతికూల సంఘటనల్నీ, వ్యక్తి ఎక్కడికక్కడ వదిలేస్తేనే... మీకూ మనశ్శాంతి. ◻



# ముగ్గులకు ఆహ్వానం

ధనుర్మాసం అంటే ముగ్గుల మాసంకదా! ఈ నెలంతా ముగ్గులు వేస్తారు. ఈ సందర్భంగా 'చెలి' పేజీలో ముగ్గుల ప్రచురణ కోసం ఆహ్వానం పలుకుతున్నాం. ఆసక్తిగల మహిళలు ముగ్గులు వేసి పంపించగలరు.

**సూచనలు :**

★ గతంలో ప్రచురించిన ముగ్గులను పంపవద్దు. కొత్తముగ్గులు మాత్రమే పంపించగలరు. ★ ఇటీవల తీసుకున్న పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోను జతచేయగలరు. పాతఫొటోలను పంపవద్దు.

★ మీ పూర్తి చిరునామా, ముగ్గుల సంఖ్యను రాయాలి.

★ ఏ4 పేజీలో ఒకసైడు మాత్రమే ముగ్గుల్ని వేయాలి.

★ ముగ్గులు క్లియర్‌గా, రంగు లతో కనిపించాలి.

★ మీ ముగ్గులను మెయిల్ ద్వారా కూడా పంపవచ్చు.

**మా చిరునామా**

ఎడిటర్, 'చెలి' వార్త, నం.396, లోయర్‌ట్యాంక్ బండ్, డిబిర్ మిల్స్ పక్కన, హైదరాబాద్-80.Gmail: cheli@vaartha.com

కృత్రిమ మేధతో రూపందించిన ముగ్గులు పంపవద్దు

# తెర

## 'చాయ్ షాట్స్' పాపులర్ అవ్వాలి





చాయ్ బిస్కెట్ నుంచి మరో సంచలనం – 'చాయ్ షాట్స్ గ్రాండ్ గా లాంచ్ భారతదేశంలో తొలి రీజినల్ షార్ట్‌సిరీస్ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ ' 20 కోట్ల క్రియేటర్ ఫండ్,' 45 డేస్ పిచ్‌టులైవ్ ప్రామిస్‌తెలుగు డిజిటల్ ఎంటర్టైన్‌మెంట్‌కి పదేళ్లుగా కొత్త దారులు చూపిస్తున్నచాయ్ బిస్కెట్, దేశంలోని తొలి రీజినల్ షార్ట్ సిరీస్ ఓటీటీ ప్లాట్‌ఫారం "చాయ్ షాట్స్ ను గ్రాండ్‌గా లాంచ్ చేసింది. స్మార్ట్‌ఫోన్ ప్రేక్షకుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన థర్డ్ స్క్రీన్ ప్లాట్‌ఫార్మ్‌లో 2 నిమిషాలకులోపు ఉండే ప్రీమియం, వెర్టికల్, స్క్రిప్టెడ్ ఎపిసోడ్లు ఉంటాయి. మద్దతుతో రూపుదిద్దుకున్న చా షాట్స్ ఎండ్లెస్ స్క్రోలింగ్ నుంచి స్ట్రక్చర్డ్, హైక్వాలిటీ కథలు, ఎంటర్ టైన్మెంట్ వైపు ప్రేక్షకులను తీసుకువెళ్లడమే లక్ష్యం. క్రియేటర్ల కోసం రెండు బిగ్ అనౌన్స్మెంట్స్ క్రియేటర్ గేట్‌వేమధ్యవర్తులు లేకుండా నేరుగా కథలు పిచ్ చేసుకునే పోర్టల్.పిచ్ నుంచి లైవ్ వరకూ 45 రోజుల్లో!" అని చా షాట్స్ హామీ ఇస్తోంది.. అప్రూవల్, షూట్, రిలీజ్ మొత్తం త్వరితగతిన జరుగుతుంది. .20 కోట్ల క్రియేటర్ ఫండ్‌రాబోయే ఆరు నెలల్లో 200+ క్రియేటర్లతో కలిసి ఒరిజినల్ షోస్ రూపొందించేందుకు భారీ పెట్టుబడి.కొత్త రైటర్స్, డైరెక్టర్లు, నటులు ఎదగడానికి పెద్ద వేదిక.ప్రముఖ ఇన్వెస్టర్ల నుంచి భారీ మద్దతుచాయ్ షాట్స్ ఇటీవలే 5 మిలియన్ సీడ్ రౌండ్ ను Info Edge Ventures , General Catalyst నుంచి రైజ్ చేసింది.ఏంజెల్ ఇన్వెస్టర్లు:రానా దగ్గుబాటి (నటుడు, నిర్మాత)శ్రీ హర్ష మజేటినందన్ రెడ్డి (స్విగ్గీ వ్యవస్థాపకులు) ఫణీంద్ర సమా (రెడ్‌బస్ స్థాపకుడు)అలఖ్ పాండే ప్రత్యీక్ మహేశ్వరి (ఫిజిక్స్ వాలా వ్యవస్థాపకులు)అరవింద్ సాంకా, పవన్ గుంటుపల్లి, రిషికేశ్ SR (రాపిడో స్థాపకులు) రోహిత్ చెన్నమనేని (డార్విన్‌బాక్స్ సహ వ్యవస్థాపకుడు)అమర్ నగరం (విర్జియో వ్యవస్థాపకుడు)

## 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' రిలీజ్‌కు వంద రోజులు





యష్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' రిలీజ్‌కు కౌంట్‌డౌన్ రిలీజ్‌కు 100 రోజులు మాత్రమే..సరికొత్త పోస్టర్ రిలీజ్ చేసిన మేకర్స్ కొత్త టెక్నిషియన్స్‌ను అనౌన్స్ చేసిన టీమ్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' రిలీజ్‌కు కౌంట్ డౌన్ మొదలైంది. మార్చి 19, 2026న సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ కానుంది. అంటే సినిమా రిలీజ్‌కు మరో వంద రోజుల సమయం మాత్రమే ఉంది. వచ్చే ఏడాది అందరూ ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తోన్న సినిమాల్లో ఇదొకటి. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్‌డేట్స్ తో సినిమాపై అంచనాలు రోజు రోజుకీ పెరుగు తున్నాయి. సినిమాపై ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లేలా చిత్ర యూనిట్ 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్ అప్స్' నుంచి ఓ సరికొత్త, పవర్ఫుల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది. సెక్సీ, రగ్డ్ లుక్‌లో యష్ ఇందులో కనిపిస్తున్నాడు. మెలి తిరిగిన కండలతో తనొక రక్తంత నిండిన బాత్ టబ్‌లో కూర్చుని ఉన్నాడు.

## 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' సాంగ్ రిలీజ్



మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి'తో అలరించబోతున్నారు . SLV సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. జీ స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్, డింపుల్ హాయతి కథానాయిక లుగా నటిస్తు న్నారు. బ్లాక్ బస్టర్ ఫస్ట్ సింగిల్ బెల్లాబెల్లాతో మ్యూజిక్ ప్రమోషన్ లను స్టార్ చేసిన మేకర్స్ ఇప్పుడు సెకండ్ సింగిల్ అప్డేట్ ఇచారు. సెకండ్ సింగిల్ అద్దం ముందు డిసెంబర్ 10న రిలీజ్ కానుంది.రవితేజ, డింపుల్ హాయతిపై చిత్రీకరించిన ఈ సాంగ్ అదిరిపోయే మెలోడీ డ్యూయెట్. మేకర్స్ రిలీజ్ చేసిన ప్రేమోలో రవితేజ, డింపుల్ హాయతి కెమిస్ట్రీ చూడముచ్చటగా వుంది. ఫుల్ సాంగ్ పై అంచనాలు పెంచింది. ఈ సినిమాకి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మురెళ్ల, జాతీయ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్ ఏఎస్ ప్రకాష్. భర్త మహాశయులకు విజ్ఞప్తి 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

## 'ఓం శాంతి శాంతి శాంతిః' టీజర్ లాంచ్



తరుణ్ భాస్కర్, ఈషా రెబ్బా, ఏ ఆర్ సజీవ్, ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ ఓం శాంతి శాంతి శాంతిః హ్యూమరస్ టీజర్ లాంచ్, జనవరి 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో రిలీజ్ ట్యాలెంటెడ్ ఫిల్మ్ మేకర్స్ తరుణ్ భాస్కర్ తన అద్భుతమైన నటనతో కూడా తెరపై అలరిస్తున్నారు. ఓం శాంతి శాంతి శాంతిః అనే కొత్త ప్రాజెక్ట్‌లో మరోసారి లీడ్‌లో చేస్తున్నారు. ఈషా రెబ్బా హీరోయిన్ గా నటిస్తున్నారు. A R సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ చిత్రం, సహజమైన హాస్యం, ఆకట్టుకునే డ్రామాతో కూడిన వినోదభరితమైన విలేజ్ కామెడీ. ఎస్ ఒరిజినల్స్, మూవీ వెర్స్ స్టూడియోస్ సంయుక్తంగా మద్దతునిస్తున్నాయి, సినిమా టీజర్‌ను లాంచ్ చేయడం ద్వారా ప్రమోషన్లపై మొదలుపెట్టింది.దర్శకుడు ఎ ఆర్ సజీవ్ దీనిని భిన్నమైన, నవ్వించే మూమెంట్స్ నిండిన ఆరోగ్యకరమైన ఎంటర్‌టైనర్‌గా రూపొందించారు. రైటింగ్, కథనం అందరినీ ఆకట్టునేలా వుంది. టీజర్ లాంచ్ ఈవెంట్ లో తరుణ్ భాస్కర్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఇది నాకు చాలా పాషనేట్ ప్రాజెక్టు. సినిమా మనకి మరో జీవితం జీవించే అవకాశాన్ని ఇస్తుంది.

## 'త్రీ రోజెస్' సీజన్ 2 ఎంతో స్పెషల్,



ప్రతి ఎపిసోడ్ ఎంటర్ టైనింగ్‌గా ఉంటూ ఆకట్టుకుంటుంది హీరోయిన్ ఈషా రెబ్బా, యాక్టర్ హర్ష చెముడు.. ఈషా రెబ్బా, సత్య, హర్ష చెముడు, ప్రిన్స్ సిసిల్, హేమ, సత్యం రాజేశ్, కుషిత కల్లపు ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ "త్రీ రోజెస్". ఆహా ఓటీటీలో సూపర్ హిట్టయిన ఈ సిరీస్ సీజన్ 2 ఈ నెల 12వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కు రెడీ అవుతోంది. రాశీ సింగ్ మరో కీ రోల్ చేసింది. ఈ సిరీస్ ను మాస్ మూవీ మేకర్స్ బ్యానర్ పై ఎస్ కేఎన్ నిర్మిస్తున్నారు. డైరెక్టర్ మారుతి షో రన్నర్ గా వ్యవహరిస్తున్నారు. రవి నంబూరి, సందీప్ బొల్ల రచన చేయగా..కిరణ్ కె కరవల్ల దర్శకత్వం వహించారు. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో "త్రీ రోజెస్" సీజన్ 2 హైలైట్స్ తెలిపారు హీరోయిన్ ఈషా రెబ్బా, యాక్టర్ హర్ష చెముడు.హీరోయిన్ ఈషా రెబ్బా మాట్లాడుతూ.. 'త్రీ రోజెస్' సీజన్ 2లో నేను కంటిన్యూ కావడం హ్యాపీగా ఉంది. సీజన్ 1లో ఫీమేల్ క్యారెక్టర్స్ కు వేర్వేరు సీన్స్ ఉంటాయి. ఈ సీజన్ 2లో ఆ క్యారెక్టర్స్ అన్నింటికి కలిపి కాంబినేషన్ సీన్స్ ఉంటాయి. వెకేషన్ కు వెళ్లే సన్నివేశాలు సీన్స్ చేశాం. నేను రాశీ కుషిత మూడు కీ రోల్స్ చేశాం. యాక్టర్ హర్ష చెముడు మాట్లాడుతూ.. 'త్రీ రోజెస్' సీజన్ 1 కంటే సీజన్ 2 స్కేల్ పరంగా చాలా పెద్దది. మొదటి సీజన్ చేసినప్పుడు తక్కువ బడ్జెట్ లో చేశారు. ఆ సీజన్ హిట్ అయ్యింది కాబట్టి సీజన్ 2 ఇంకా హ్యూజ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో ఎక్కువమంది ఆర్టిస్టులను పెట్టుకుని రూపొందించారు. ఇందులో కొన్ని అతిథి పాత్రలు కూడా వస్తుంటాయి. 'త్రీ రోజెస్' సీజన్ 1 లోని రివేంజ్‌ను ఈ సీజన్ 2లో తీర్చుకునేందుకు నేను ప్రయత్నిస్తుంటాను. ఈషా, నా క్యారెక్టర్స్ డిఫరెంట్ ప్లేసెస్ నుంచి వస్తాయి. మన తెలుగు వెబ్ సిరీస్ లకు చూసుకుంటే ఇది పక్కా సీక్వెల్.

## 'గుర్రం పాపిరెడ్డి' ఎంటర్‌టైన్ చేస్తుంది

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా 'గుర్రం పాపిరెడ్డి'. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తున్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొందిస్తు న్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'గుర్రం పాపిరెడ్డి' సినిమా ఈ నెల 19న వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు 'గుర్రం పాపిరెడ్డి' సినిమా నుంచి 'పైసా డుమ్ డుమ్ఖి సాంగ్ ను హైదరాబాద్ లో రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రొడ్యూసర్ జయకాంత్ (బాబీ) మాట్లాడుతూ మా ఈవెంట్ కు మీడియా మిత్రులే గెస్ట్‌లు. కంటెంట్ బాగుంటే మన తెలుగు ఆడియెన్స్ తప్పకుండా ఆదరిస్తారని నమ్ముతున్నాం. ఈ సినిమాను నాతో పాటు సంధ్య, వేణు, అమర్ ప్రొడ్యూస్ చేశారు. వారు యూఎస్ లో ఉండటం వల్ల రాలేకపోయారు. 'గుర్రం పాపిరెడ్డి' సినిమాను అవతార్ సినిమాతో పాటే రిలీజ్ చేస్తున్నాం. అన్నారు. డైరెక్టర్ మురళీ మనోహర్ మాట్లాడుతూ డార్క్ కామెడీ జానర్ లోనే కొత్తగా ప్రయత్నించాం. మిమ్మల్ని ఎంటర్ టైన్ చేసేందుకు మా బెస్ట్ ఎఫర్ట్స్ పెట్టాం. 'గుర్రం పాపిరెడ్డి' సినిమా క్వాలిటీగా వచ్చేందుకు ప్రతి టీమ్ మెంబర్ వర్క్ చేశారు. సినిమా మిమ్మల్ని నిరాశపర్చదు. మా మూవీని ఈ నెల 19న రిలీజ్ చేయబోతున్నాం. నటీనటులు నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా, బ్రహ్మానందం, యోగి బాబు, ప్రభాస్ శ్రీను, రాజ్ కుమార్ కాసిరెడ్డి, జీవన్ కుమార్, వంశీధర్ కోసిగి, జాన్ విజయ్, మొట్ట రాజేంద్రన్, తదితరులు



## ఫిడే సర్క్యూట్‌లో..
# అగ్రస్థానంలో ప్రజ్ఞా



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన ప్రజ్ఞానంద రమేష్‌బాబు ఫిడే సర్క్యూట్ 2025లో విజేతగా ప్రకటించబడ్డాడు. తద్వారా వచ్చే ఏడాది జరిగే క్యాండిడేట్స్ టోర్న మెంట్‌లో పాల్గొనే ఏకైక భారతీయుడిగా అర్హత సాధించాడు. ఈ సంవత్సరం భారత్ నుండి అత్యంత విజయవంతమైన పురుష ఆటగాడిగా చెన్నైకి చెందిన యువ గ్రాండ్‌మాస్టర్ నిలిచాడు. టాటా స్టీల్ మాస్టర్స్, సూపర్‌బెట్ చెస్ క్లాసిక్ రొమేనియా, ఉజ్‌చెస్ కప్ మాస్టర్స్, లండన్ చెస్ క్లాసిక్ ఓపెన్‌లలో టైటిళ్లను గెలుచుకున్నాడని తెలియజేస్తూ, క్రీడల ప్రపంచ పాలక సంస్థ ఫిడే ప్రకటించింది. మరియు స్టెపాన్ అవగ్యాన్ మెమోరియల్ మరియు 12వ సింక్‌ఫీల్డ్ కప్‌లో రెండవ స్థానంలో నిలిచాడు. కాగా ఫిడే సర్క్యూట్ 2025లో, ప్రజ్ఞ 115.17 స్కోరుతో ముగించగా, నెదర్లాండ్స్‌కు చెందిన అనిష్ గిరి 81.18 స్కోరుతో రెండవ స్థానంలో, నోడిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్ 71.61 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచాడు. ఫాబియానో కరునా 65.55 స్కోరుతో, మాథియాస్ బ్లూబామ్ 83.94 స్కోరుతో ఐదవ స్థానంలో నిలిచారు. ఇదే సమయంలో ముగ్గురు భారతీయ మహిళలు దివ్య దేశ్‌ముఖ్, కోనేరు హంపి, ఆర్. వైశాలి వచ్చే ఏడాది మహిళా అభ్యర్థులకు అర్హత సాధించారు

# అర్జున్ చేతిలో కార్ల్‌సెన్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్ స్లామ్ ఫైనల్స్‌లో ఎరిగైసి అర్జున్ మాగ్నస్ కార్ల్‌సెన్‌ను ఓడించి, రౌండ్‌రాబిన్ దశలో మూడో స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికాలోని గ్రూట్‌బోస్ ప్రైవేట్ నేచర్ రిజర్వ్‌లో జరుగుతున్న ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్ రౌండ్‌రాబిన్ దశలో అర్జున్ మాగ్నస్ కార్ల్‌సెన్‌ను ఓడించాడు. ఫిడే ప్రపంచ కప్ విజేత జావోఖిర్ సిందరోవ్, లెవాన్ అరోనియన్ వరుసగా 5.5 మరియు 5 పాయింట్లతో మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. ఏడు రౌండ్ల తర్వాత అర్జున్ 4.5 పాయింట్లను సాధించాడు. గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన ముగ్గురు ఆటగాళ్ల క్వార్టర్ ఫైనల్స్‌లో తమ ప్రత్యర్థులను ఎంచుకునే అవకాశం లభిస్తుంది. మొదటి ఎంపిక సిందరోవ్‌కు ఉంటుంది. భారత గ్రాండ్‌మాస్టర్ నాకౌట్‌లలో విన్సెంట్ కీమర్‌తో తలపడనుండగా, కార్ల్‌సెన్ ఫాబియానో కరువానాతో తలపడనున్నాడు. ఏడాది పొడవునా సాగే ఈ పర్యటనలో ఇది ఐదవ ఈవెంట్. గతంలో జర్మనీ, ఫ్రాన్స్, యుఎస్‌లలో ఈ పోటీలు జరిగాయి. ఫైనల్స్‌లో విజేత 2025 ఫ్రీస్టైల్ చెస్ ఛాంపియన్‌గా నిలిచిపోతారు.

## ప్రపంచ కప్ ఫైనల్స్..
# రెండు స్వర్ణాలు సహా ఆరు పతకాలు
### ముగిసిన భారత్ ప్రచారం

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత జోరావర్ సింగ్ సంధు పురుషుల ట్రాప్ ఫైనల్‌లో మొదటి 10 లక్ష్యాలలో ఏడు హిట్‌లతో ఏడవ స్థానంలో నిలిచాడు. దీంతో భారత్ అంతర్జాతీయ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్, ప్రపంచ కప్-2025 ఫైనల్స్‌లో రెండు బంగారు పతకాలతో సహా మొత్తం ఆరు పతకాలతో తమ రెండవ అత్యుత్తమ ప్రచారాన్ని ముగించింది. దోహాలోని లుసైల్ షూటింగ్ కాంప్లెక్స్‌లో జరిగిన నాలుగు



వ్యక్తిగత షాట్‌గన్ ఫైనల్స్‌కు హాజరైన ముగింపు షాట్‌గన్ డేలో జోరావర్ 30షాట్‌ల ఫైనల్‌లో, అతను తన పేలవ ప్రదర్శనతో నిష్క్రమించాడు. ఈ పోటీలో మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో భారత్ సిమ్రాన్‌ప్రీత్ కౌర్ బ్రార్ అద్భుతమైన స్వర్ణం సాధించడం, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో సురుచి ఫోగట్ పోడియం చేరుకోవడం ఉన్నాయి. ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్ తొలిసారిగా డబుల్ పోడియం ఫినిషింగ్‌ను నమోదు చేసింది. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్, పురుషుల 25 మీటర్ల రాపిడ్‌ఫైర్ పిస్టల్‌లో అనిష్ భన్వాలా ఇతర రజత విజేతలు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ సామ్రాట్ రాణా ఏకైక కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. సీజన్ ముగింపు పోటీల ప్రారంభ పోటీ రోజున దోహాలోని లుసైల్ షూటింగ్ కాంప్లెక్స్‌లో జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళల ఈవెంట్‌లో వరుసగా స్వర్ణం, రజతం గెలుచుకున్న భారత అరంగేట్ర క్రీడాకారులు సురుచి ఫోగట్, సైన్యమ్ అతిపెద్ద సంచలనం సృష్టించారు.

## డబ్ల్యూటిటి ఫైనల్స్..
# చైనీస్ జంటతో మనుష్, దియా డ్రా

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి ఫైనల్స్ 2025, గ్రూప్ ఎలోని చైనీస్ జంటలతో జరిగిన కఠినమైన పోరులో భారత్ మ్యాచ్ డ్రా గా ముగిసింది. ఫైనల్స్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనుష్ షా-దియా చిటాలే ఇద్దరు చైనీస్, హాంకాంగ్ జోడీలతో తలపడ్డారు. ఈ ఈవెంట్‌కు అర్హత సాధించిన ఏకైక భారతీయులు వీరే. చైనాకు చెందిన అనుభవజ్ఞులు మాన్ కుయ్/లిన్ షిడాంగ్-వాంగ్ చుకిన్/సన్ యింగ్షా ఒకే గ్రూప్‌లో ఉన్నారు. 2025 టేబుల్ టెన్నిస్ సీజన్ ముగింపునకు సంబంధించి ఈ నెల 10 నుండి 14 వరకు హాంకాంగ్‌లో టైటిల్



కోసం పోటీ జరగనుంది. ఇందులో టాప్ 8 జతల మధ్య గట్టి పోటీ ఉంటుంది. డబ్ల్యూటిటి కంటెండర్ ట్యూనిస్‌లో రెండు ఫైనల్స్, ఒక టైటిల్‌తో మనుష్-దియా విజయం తర్వాత, భారత్ ఫైనల్స్‌లో ప్రాతినిధ్యం వహించడం ఇదే మొదటిసారి. ఇప్పుడు గ్రూప్ ఎ లో టాప్ సీడ్ కువాన్/లిన్‌తో సహా మూడు ఉన్నత ర్యాంక్ జంటలతో భారత్ ద్వయం పోటీ పడనుంది. సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాలంటే టాప్2లో స్థానం సంపాదించాల్సి ఉంది.



## భారత్, సౌతాఫ్రికా టి-20ల్లో..
# అత్యధిక సిక్సర్ల హీరోస్
### టాప్ 5లో సూర్య, సంజు, తిలక్

**న్యూఢిల్లీ:** భారతదేశం మరియు దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ప్రారంభమైంది. ఈ రెండు దేశాల మధ్య గత టీ20 మ్యాచ్‌ల్లో టీమిండియాదే ఆధిపత్యంగా ఉంది. ఈ రెండు దేశాలు ఇప్పటివరకు మొత్తం 31 మ్యాచ్‌లు జరిగాయి. అయితే భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన టీ20 మ్యాచ్‌లలో అత్యధిక సిక్సర్లు బాదిన ఐదుగురు ఆటగాళ్లు ఉన్నారు. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ డేవిడ్ మిల్లర్ 2011 నుండి 2024 మధ్య 25 టి20 మ్యాచ్‌లు ఆడి, 34.93 సగటుతో 524 పరుగులు చేశాడు. ఈ కాలంలో, ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ 35 సిక్సర్లు మరియు 29 ఫోర్లు కొట్టాడు. టీ20 ఫార్మాట్‌లో భారతదేశంపై మిల్లర్ ఒక సెంచరీ మరియు రెండు అర్ధ సెంచరీలు సాధించాడు. అలాగే 2018 నుండి 2024 మధ్య, దక్షిణాఫ్రికా ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ 14 టీ20 మ్యాచ్‌ల్లో 25 సిక్సర్లు కొట్టాడు, మూడు అర్ధ సెంచరీలతో సహా 26.30 సగటుతో 342 పరుగులు చేశాడు. ఇక టీమిండియా విధ్వంసక బ్యాట్స్‌మన్ సూర్యకుమార్ యాదవ్ 2022 మరియు 2024 మధ్య దక్షిణాఫ్రికాతో 11 టీ20 మ్యాచ్‌లు ఆడి, 41.33 సగటుతో 372 పరుగులు చేశాడు. ఈ కాలంలో సూర్య 24 సిక్సర్లు బాదాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ ఈ జట్టుపై ఒక సెంచరీ మరియు నాలుగు హాఫ్ సెంచరీలు చేశాడు. భారత ఆటగాడు తిలక్ వర్మ దక్షిణాఫ్రికాతో ఇప్పటివరకు ఆరు టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 21 సిక్సర్లు బాదాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ ఈ ఆరు మ్యాచ్‌ల్లో 77.25 సగటుతో 309 పరుగులు చేశాడు, అందులో 120 నాటౌట్‌గా నిలిచాడు. తిలక్ వర్మ ఈ జట్టుపై రెండు సెంచరీలు చేశాడు. కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ సంజు సామ్సన్ ఇప్పటివరకు దక్షిణాఫ్రికాతో నాలుగు టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 72 సగటుతో 216 పరుగులు చేశాడు. ఈ కాలంలో అతను 19 సిక్సర్లు మరియు 13 ఫోర్లు కొట్టాడు. దక్షిణాఫ్రికాపై సంజు రెండు సెంచరీలు చేశాడు.

# నష్టాలను వీడని సెన్సెక్స్, నిఫ్టీ




**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ర్యాలీ నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు పతనమయ్యాయి. దీనికితోడు, భారత బియ్యంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సుంకాలు విధించవచ్చనే వార్తలు సెంటిమెంట్‌ను మరింత బలహీనపరిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బిఎస్ఇ సెన్సెక్స్ 436.41 పాయింట్లు నష్టపోయి 84,666.28 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 120.90 పాయింట్లు క్షీణించి 25,839.65 వద్ద ముగిసింది. ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్, టాటా స్టీల్, మారుతీ సుజుకీ, టిసిఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి హెవీవెయిట్ షేర్లు 4.6 శాతం వరకు నష్టపోయాయి. అయితే, ఎటర్నల్, టైటాన్, అదానీ పోర్ట్స్, బిఇఎల్, ఎస్బీఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసి సూచీలకు కొంత మద్దతు ఇచ్చాయి. ప్రధాన సూచీలు నష్టపోయినప్పటికీ, బ్రాడర్ మార్కెట్లు మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ 0.32 శాతం, స్మాల్ క్యాప్ సూచీ 1.14 శాతం లాభపడ్డాయి. నిఫ్టీ ఐటీ, ఆటో, ఫార్మా సహా చాలా రంగాల సూచీలు దాదాపు 1 శాతం మేర నష్టపోయాయి. అంతర్జాతీయ వాణిజ్య ఆందోళనలు, లాభాల స్వీకరణ మార్కెట్లపై ఒత్తిడి పెంచుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. సమీప భవిష్యత్తులో సెంట్రల్ బ్యాంకుల నిర్ణయాలు, కరెన్సీ కదలికలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహాలు మార్కెట్ గమనాన్ని నిర్దేశిస్తాయని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, డాలర్‌తో పోలిస్తే రూపాయి 23 పైసలు బలపడి 89.88 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మారెనకట్‌లో బ్రెంట్‌ముడిచమురు బ్యారెల్ ఒక్కంటికి 62.71 డాలర్లవద్ద కొనసాగుతుంటే ఔన్స్ బంగారం ధరలు 4206 డాలర్లవద్ద కొనసాగుతోంది.

# నెట్‌ఫ్లిక్స్ డీల్‌లో ట్రంప్ లిటిగేషన్!




**వాషింగ్టన్, డిసెంబరు 9:** నెట్‌ఫ్లిక్స్ వార్నర్‌బ్రదర్స్ మధ్య జరిగిన భారీ డీల్‌పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నజర్ పడింది. ఆయన కుటుంబం ఆసక్తిచూపిస్తోంది. ట్రంప్ సర్కారుతో బంధం ఉన్న పారమౌంట్ స్కైడాన్స్ వార్నర్‌బ్రదర్స్‌కోసం 108.4 బిలియన్ డాలర్ల బిడ్ వేసింది. ఈ బిడ్‌వెనుక ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ ఉన్నట్లు తెలుస్తోంది. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ టివి, సినిమా స్టూడియోలు, స్ట్రీమింగ్ విభాగం కొనుగోలుచేసేందుకు నెట్‌ఫ్లిక్స్,కామ్‌కాస్ట్ కార్పొరేషన్, పారమౌంట్ సంస్థలు పోటీపడ్డాయి. ఈ బిడ్డింగ్ పోటీలో నెట్‌ఫ్లిక్స్‌వైపే డిస్కవరీ మొగ్గుచూపింది. 72 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6.48 లక్షలకోట్లతో వార్నర్‌సంస్థ కొనుగోలుకు డీల్ నడిచింది. అయితే ఈ డీల్ పరిశీలించాలని ట్రంప్‌చేస్తున్న ప్రకటనలు ఇపుడు సందిగ్ధంలో పడేశాయి. అలాగే పారామౌంట్‌కూడా ఈ డీల్‌పై ప్రశ్నలు సంధిస్తోంది. ఒక్కో షేరుకు 30 డాలర్లను చెల్లించేందుకు సిద్ధం అయింది. తాము ప్రతిపాదించిన బిడ్ నగదులో ఇస్తామని తెలిపింది. ఈ ఒప్పందంకింద వార్నర్‌బ్రదర్స్ ఇతర వ్యాపారాలుకూడా వస్తాయి. ఈ బిడ్ వెనుక కుష్నర్ నేతృత్వంలోని అఫినిటీ పార్టనర్స్ ఉందని రెగ్యులేటర్ ఫైలింగ్‌లో పారమౌంట్ వెల్లడించినట్లు అమెరికా ఆంగ్లపత్రికలు ఘోషిస్తున్నాయి. నెట్‌ఫ్లిక్స్ ఒప్పందం ప్రకారం ఒక్కోషేరుకు 28 డాలర్లు అందించాలన్నది డీల్‌లో ఉంది.



## అనిల్ తనయుడు అన్మోల్ అంబానీపై
# సిబిఐ కేసునమోదు

**ముంబయి,డిసెంబరు 9:** బ్యాంకులను మోసం చేసిన కేసులో ఇప్పటికే విచారణ ఎదుర్కొంటున్న ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి మరో షాక్ తగిలింది. ఆయన కుమారుడు జై అన్మోల్ అంబానీపై కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ తాజాగా క్రిమినల్ కేసునమోదు చేసింది. రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్)తో ముడిపడిఉన్న బ్యాంకింగ్ మోసం కేసులో ఈ మేరకు చర్యలు చేపట్టింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మోసం, నేరపూరిత కుట్ర కారణంగా బ్యాంకుకు రూ.228.06 కోట్ల నష్టం వాటిల్లినట్లు సిబిఐ ఆరోపించింది. ఈ కేసులో ఆర్‌హెచ్‌ఎఫ్ఎల్ మాజీ సిఇఒ, డైరెక్టర్ రవీంద్ర సుధాల్కర్ సహా పలువురి పేర్లు కూడా ఉన్నాయి. యెస్ బ్యాంక్ రిలయన్స్ గ్రూప్ కేసుకు సంబంధించిన చార్జిషీట్‌లో రిలయన్స్ క్యాపిటల్, రిలయన్స్ నిప్పాన్ సంస్థల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో జై అంబానీ పాత్రపై దర్యాప్తు చేస్తున్నట్లు సిబిఐపేర్కొంది. గతంలో బ్యాంకు మోసాల కేసుల్లో అనిల్ అంబానీపై సిబిఐ,ఇడిలు దర్యాప్తు చేసినప్పటికీ కుమారుడు జై అంబానీపై కేసు నమోదు కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇపుడు రిలయన్స్ హోంఫైనాన్స్ రూ.450 కోట్లు రుణం తీసుకుందని, తిరిగి చెల్లింపులో విఫలం అయిందని సిబిఐ వెల్లడించింది. ఈ గ్రాంట్ థోర్న్‌టన్ ఆడిట్‌సంస్థ నిర్వహించిన ఫోరెన్సిక్ పరిశీలనలో నిధులు మళ్లించారని తేలింది. 2016 ఏప్రిల్‌నుంచి 2019 జూన్ 30వరకూ మధ్యజరిగిన లావాదేవీలనుజల్లెడ పట్టడంతో రుణంగా తీసుకునన మొత్తాన్ని ఇతర అవసరాలకు వినియోగించినట్లు గుర్తించింది. ఈ వ్యవహారంపై యూనియన్ బ్యాంకు ఫిర్యాదుచేయడంతో సిబిఐ కేసునమోదుచేసింది.

# తనకు క్రెడిట్ ఇవ్వలేదనే భారత్‌పై ట్రంప్ అక్కసు!
### ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై భారీ మొత్తంలో సుంకాలు విధించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడమే కారణమని ట్రంప్ చెప్పినప్పటికీ అసలు కారణం మాత్రం ఇది కాదని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లు కేవలం ఒకసాకు మాత్రమేనని, వ్యక్తిగత వైరమే అసలు కారణమని ఆయన చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కోసం ఎంతగా పాకులాడారో అందరికీ తెలిసిందేనని ఆయన గుర్తుచేశారు. శాంతి బహుమతి పొందడానికి ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను తానే ఆపానంటూ ట్రంప్ ప్రచారం చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే భారత్, పాక్ మధ్య అణు యుద్ధాన్ని నిలువరించినట్లు ట్రంప్ చెప్పుకున్నారు. ఇరు దేశాలనూ టారిఫ్‌లతో బెదిరించి కాల్పుల విరమణకు అంగీకరించేలా చేశానని ప్రచారంచేసుకున్నారు. ఈప్రచారానికి పాక్ వంత పాడగా భారత్‌మాత్రం ఎప్పటికప్పుడు ఖండించింది. పాకిస్థాన్ సైన్యం ప్రాధేయ పడడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ప్రధాని మోడీ పలు సందర్భాల్లో స్పష్టంచేశారు. ఈవిషయంలో అమెరికాసహా మరే ఇతర దేశ ప్రమేయం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో తనకు క్రెడిట్ ఇవ్వలేదనే ఆగ్రహంతో భారత్‌పై ట్రంప్ కక్ష పెంచుకున్నారని, ఆ కోపంతోనే భారీగా టారిఫ్ లు విధించారని రఘురామ్ రాజన్ ఆరోపించారు. ఈ విషయంలో ట్రంప్ ప్రచారానికి వంత పాడడం ద్వారా పాక్ ప్రయోజనం పొందిందనిచెప్పారు. పాకిస్థాన్‌పై 19శాతం టారిఫ్‌లు విధించిన ట్రంప్.. భారత్‌పై మాత్రం 50 శాతం సుంకాలు వడ్డించడానికి ఇదే కారణమని చెప్పారు. రష్యా చమురు కొనుగోళ్లు అమెరికాకు ఎప్పుడూ ప్రధాన సమస్య కాదని రఘురామ్ రాజన్ చెప్పారు.



## భారతీయ కుటుంబాల్లో
# 35వేల టన్నుల పసిడి నిల్వలు!
### మోర్గాన్ స్టాన్లీ నివేదిక

**ముంబయి, డిసెంబరు 9:** ధరలు ఆకాశాన్నంటుతున్నా భారతీయులకు బంగారంపై మోజు ఏమాత్రం తగ్గడం లేదు. దేశంలోని కుటుంబాల వద్ద ఉన్న పసిడి నిల్వలపై ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ నివేదిక విడుదల చేసింది. ఈ ఏడాది జూన్ నాటికి భారతీయ కుటుంబాల దగ్గర ఏకంగా 34,600 టన్నుల బంగారంఉన్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. నగలు, కడ్డీలు, నాణేల రూపంలో ఉన్న ఈ పసిడి ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ.342 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. ఇది మన దేశ జిడిపిలో 88.8 శాతానికి సమానం కావడం గమనార్హం. గతంతో పోలిస్తే బంగారం కొనుగోళ్లలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు కేవలం ఆభరణాల రూపంలోనే పసిడిని కొనుగోలు చేసేవారు. కానీ, గడిచిన యేడాది కాలంలో బంగారం 60 శాతానికి పైగా లాభాలు అందించడంతో చాలామంది దీనిని ఒక పెట్టుబడి సాధనంగా చూస్తున్నారు. ఈ ట్రెండ్‌ను గమనించిన మ్యూచువల్ ఫండ్ సంస్థలు కూడా గోల్డ్ ఇటిఎఫ్‌లు, మల్టీ అసెట్ ఫండ్స్ వంటి పథకాలతో ముందుకొస్తున్నాయి. అయితే, పెట్టుబడి ఉద్దేశంతో బంగారం కొనాలనుకునే వారు ఆభరణాలకు దూరంగా ఉండడమే మంచిదని కోటక్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ ఒక నివేదికలో సూచించింది.

# అభివృద్ధికోసం బయటి శక్తులను ప్రతిఘటించాల్సిందే
### - గౌతమ్ అదానీ



**ధన్‌బాద్, డిసెంబరు 9:** భారత్ తన అభివృద్ధి మార్గాన్ని తానే నిర్దేశించుకోవాలని, బయటి శక్తుల నుంచి వచ్చే ఒత్తిళ్లను గట్టిగా ప్రతిఘటించాలని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. ఆర్థిక, వనరుల సార్వభౌమత్వం కోసం చేసే పోరాటాన్ని ఆయన రెండో స్వాతంత్ర్య సంగ్రామంగా అభివర్ణించారు. మంగళవారం ఐఐఎం(మైన్స్) ధన్‌బాద్ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 21వ శతా బ్దంలో ఒక దేశ సార్వభౌమత్వం దాని సహజ వనరులు, ఇంధన వ్యవస్థలపై ఆధారపడి ఉంటుందని అదానీ స్పష్టం చేశారు. మన కాళ్ల కింద ఉన్న వనరులను, మన ఎదుగుదలకు ఇంధనమైన శక్తిని మనం నియంత్రించాలని ఆయన పిలుపునిచ్చారు. చారిత్రకంగా కర్బన ఉద్గారాలకు కారణమైన దేశాలే ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాధాన్యతలను నిర్దేశించే ప్రయత్నం చేస్తున్నాయని, దీన్నే కథన వలసవాదం అని ఆయన విమర్శించారు.

మన అభివృద్ధి ప్రయాణాన్ని మనం నియంత్రించక పోతే, మన ఆకాంక్షలను అణచివేస్తారని హెచ్చరించారు. ప్రపంచ గణాంకాలను ఉటంకిస్తూ, భారత్ నిర్దేశిత గడువు కంటే ముందే 50 శాతం శిలాజయేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించిందని, అయినా తలసరి ఉద్గారాల్లో ప్రపంచంలోనే అత్యంత తక్కువ స్థాయిలో ఉందని గుర్తుచేశారు. తలసరి కొలమానాలు, చారిత్రక బాధ్యతలను పరిగణనలోకి తీసుకోకుండా భారత్ పనితీరును తక్కువ చేసే ప్రయత్నాలు పక్షపాతంతో కూడిన అంతర్జాతీయ ఇఎస్‌జి ఫ్రేమ్‌వర్క్‌లను ప్రతిబింబిస్తాయని అన్నారు. మైనింగ్‌ను పాత ఆర్థిక వ్యవస్థ అని కొందరు అనొచ్చుని, కానీ అది లేకుండా కొత్త ఆర్థిక వ్యవస్థ లేదని అదానీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐఐటీ ధన్‌బాద్ విద్యార్థుల కోసం రెండు కీలక కార్యక్రమాలను ప్రకటించారు. ఏటా 50 మందికి ప్రీప్లేస్‌మెంట్ అవకాశాలతో కూడిన పెయిడ్ ఇంటర్న్‌షిప్‌లు, టెక్స్‌మిన్‌తో కలిసి మెటావర్స్ ల్యాబ్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి అత్యాధునిక సౌకర్యాలతో అదానీ 3ఎస్ మైనింగ్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భయపడకుండా కలలు కనాలని, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.